కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 295 పేజీలు : 10+4 వెల : 6.50



కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



# రక్త చరిత్ర

మరువలేని మారణహోమం

## [redacted] పాలనలో దేశాన్ని కుదిపివేసిన అల్లర్లు

పబ్లిక్ పాలసీ రీసెర్చ్ సెంటర్, ఢిల్లీ

| సం. | పట్టణం | మృతుల సంఖ్య |
|---|---|---|
| 1969 | అహ్మదాబాద్ | 512 |
| 1970 | జల్గావ్ | 100 |
| 1980 | మొరాదాబాద్ | 1500 |
| 1984 | భివాండి | 146 |
| 1984 | ఢిల్లీ | 2733 |
| 1985 | అహ్మదాబాద్ | 300 |
| 1989 | భాగల్పూర్ | 1161 |
| 1990 | హైదరాబాద్ | 365 |
| 1992 | సూరత్ | 152 |
| 1993 | ముంబాయి | 872 |

## 400 మంది తెలంగాణ ఉద్యమకారులపై పోలీసు కాల్పులు

మార్చి 4, 1969 | ది ఇండియన్ ఎక్స్ ప్రెస్

తెలంగాణా కోసం జరుగుతున్న ఆందోళన హింసాత్మకంగా మారింది. దాదాపు 400మంది తెలంగాణా ఉద్యమకారులను చెదరగొట్టేందుకు పోలీసులు నాలుగుసార్లు కాల్పులు జరిపారు. బాష్పవాయువును ప్రయోగించారు. లాఠీచార్జీ చేశారు.

## తెలంగాణలో ఆత్మబలిదానాలకు సారీ చెప్పిన [redacted]..

నవంబర్ 17, 2023 | టీవీ 9

## ఆదిలాబాద్ మత ఘర్షణల్లో ఆరుగురు సజీవ దహనం

అక్టోబర్ 12, 2008 | ఇండియా టుడే

ఆంధ్రప్రదేశ్ లోని ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున చెలరేగిన మత కలహాల్లో ముగ్గురు పిల్లలు సహా ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సజీవదహనమయ్యారు.
గుర్తు తెలియని దుండగులు ఒక ఇంటికి నిప్పు

## 'చలో అసెంబ్లీ' ర్యాలీ హింసాత్మకంగా మారడంతో వేలాది మంది అరెస్టు

జూన్ 14, 2013 | ఈటీవీ న్యూస్

## సీఎం కుర్చీ కోసం [redacted] నెత్తుటి వేట.. 1990లో హైదరాబాద్‌లో జరిగిన నరమేధం మరువగలమా!

నవంబర్ 1, 2023 | లోకల్ న్యూస్ వైబ్

దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై [redacted] దాడితో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ... తొంగిచూసింది. అధికారం కోసం, ఓట్ల కోసం, ఎన్నికల కోసం.. శాంతిభద్రతల సమస్యలు సృష్టించడం [redacted]కు అలవాటైన విద్యే. కుర్చీల వేటలో అది నెత్తుటి ... 1990లో జరిగిన సంఘటనలే ఇందుకు నిదర్శనం.

## ముదిగొండ మారణ హోమానికి 15 ఏళ్ళు.. గాల్లో కలసిన అమాయకుల ప్రాణాలు.

జులై 28, 2022 | దిశా వెబ్ డెస్క్






## ఆ రావణకాష్టం మరువాలా?

## ఈ రాక్షసులని మన్నించాలా?

## ఆలోచించండి ఆగం కాకండి

## తెలంగాణా ఉద్యమకారులపై కాల్పులు: 17 మందికి గాయాలు

జనవరి 25, 1969 | ది ఇండియన్ ఎక్స్ ప్రెస్



## ఓయూ విద్యార్థుల పై పోలీసుల దాడి

జూన్ 14, 2013 | టీవీ 5

ఛలో అసెంబ్లీ నేపద్యంలో రాజధాని హైదరాబాద్ లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది, NCC గేట్ దగ్గర పోలీసులు అడ్డుకున్నారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం
# తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

**కేసీఆర్ భరోసా**

- సౌభాగ్య లక్ష్మి — పేద మహిళలకు నెలకు రూ. 3,000
- ఆసరా పింఛను — నెలకు రూ. 5,016కు పెంచబడుతుంది
- గ్యాస్ సిలిండర్ — అర్హులైన పేద కుటుంబాలకు రూ. 400కే
- అన్నపూర్ణ పథకం — తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం
- రైతుబంధు — ఎకరాకు ఏటా రూ. 16,000కు పెంచబడుతుంది
- కేసీఆర్ ఆరోగ్య రక్ష — ఆరోగ్య భీమా కవరేజీ రూ. 15 లక్షలకు పెంచబడుతుంది



శుక్రవారం పాలకుర్తిలో ట్రాక్టర్‌పై వెళుతున్న మహిళలతో చేయికలుపుతున్న ప్రియాంక గాంధీ

# బిఆర్ఎస్‌కు కాలం చెల్లింది..

≫ గాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ప్రధానంగా దేశానికి వెన్నెముక అయిన రైతాంగ శ్రేయస్సుకోసం రెండు లక్షల పంట రుణాలమాఫీతో పాటు మహిళలకోసం గ్యాస్‌ను కేవలం ఐదువందల రూపాయలకు అందిస్తామని హామీ ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బస్‌లో ఉచితరవాణా సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. యువత భవిష్యత్తు కోసం నిర్వహించే పరీక్షల పత్రాలను లీక్ చేసి యువత భవిష్యత్తుతో ఆడుకుందని తీవ్రంగా మండిపడ్డారు. అటు యువత భవితను నాశనం చేయడమే కాకుండా మరోవైపు మహిళలకు రక్షణ నివ్వకుండా అత్యాచారాలు లాంటి వాటికి పాల్పడుతున్న వారిపై కూడా ఎలాంటి చర్యలు లేకుండా కొమ్ముకాసారని మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో భూకుంభకోణాలతో పాటు కుటుంబ పాలనతో ప్రజలకు చిరాకు పట్టిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో దొరలపాలనకు చరమగీతం పాడాలని ప్రియాంకగాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని ఓడిం చేందుకు మూడు పార్టీలు ఒక్కటి అయ్యాయని మండిపడుతూ తెలంగాణలోని ఎంఐఎం పార్టీ మిగతా రాష్ట్రాల్లో పోటీ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఎనిమది సీట్లకు పరిమతం ఎందుకయిందని ప్రశ్నించారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ విషయానికి వస్తే దేశ సంపదను ఆదానికి కట్టబెడుతూ తోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆదాని రోజుకు పదహారు వందల కోట్ల రూపాయలను దేశ సంపదను దోచుకుంటున్నా రన్నారు. దేశాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో దేశంలో జోడోయాత్ర నిర్వహించి అంతా ఒక్కటిగా చేయాలని రాహుల్‌గాంధీ తపిస్తుంటే బిజెపి మతోన్మాదంలో కూరుకుపోయి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఎందరి త్యాగాలకో సోనియాగాంధీ చలించి తెలంగాణను ఇచ్చిందని కానీ తెలంగాణ ప్రజలు ఓటు వేసే సమయంలో సోనియాను ఒక అమ్మలా గుర్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మాగాంధీ హయాంనుండి కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ప్రజలకోసం మాత్రమూ ఆలోచించి పోరాడిందని ప్రియాంకగాంధీ గుర్తుచేసుకున్నారు. చత్తీస్‌ఘడ్‌లోనూ రైతాంగానికి విజయం సాధించిన ఇరవైనాలుగు గంటల్లోనే పంట రుణాలను మాఫీ చేసామని ప్రకటించారు.

అలాగే కర్ణాటక రాష్ట్రం లోనూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 24గంటల్లోనే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి అమలు చేశామని ప్రియాంకగాంధీ చెప్పారు. తెలంగాణలో సైతం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకో వడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే హుస్నాబాద్‌లో మెడికల్ కళాశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

## కేంద్ర కేబినెట్ కార్యదర్శికి ప్రధాని మోడీ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** ఎస్సీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా, ఇతర అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) నిర్వహించిన సభలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు సంబంధించి త్వరలో ఓ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రిజర్వేషన్ల ఫలాలు తమకు అందడం లేదంటూ ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల నుంచి చేస్తున్న ప్రతి పోరాటంలో బిజెపి వారికి అండగా నిలిచిందని మోడీచెప్పారు. ఈ అన్యాయానికి వీలైనంత త్వరగా ముగింపు పలికేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఎస్సీలకు సాధికారత కల్పించడానికి సాధ్యమైన అన్ని మార్గాలను అనుసరించే కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు

# గ్రీన్ సిగ్నల్

≫రైతుబంధు నిధుల విడుదలకు ఇసి అనుమతి కోరగా, శుక్రవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ఈనెల 28వ తేదీ వరకు రైతుబంధు డబ్బును పంపిణీ చేయవచ్చని ఎన్నికల సంఘం అనుమతిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. నవంబరు 28 సాయంత్రం రైతు బంధు పంపిణీని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించిన నిధులు జమ చేసినప్పటికీ... యాసంగిసీజన్ కోసం రెండో విడత నిధులు నవంబర్‌లోనే రైతులకు అందించాల్సి ఉంది. అయితే, ఎన్నికల కోడ్‌తో ఈ నిధుల విడుదల ఆగిపోయింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలకు ఇసి ఆమోదం తెలుపడంతో... నిధుల విడుదలకు అడ్డంకులు తొలిగిపోయాయి. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో 70లక్షల మంది రైతులకు రైతుబంధు సాయం అందించింది. కొత్తగా 1.5లక్షల మంది పోడు రైతులకు రైతుబంధు వర్తింప జేసింది. దాదాపు 1.54 కోట్ల ఎకరాలకు రూ.7,700 కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో విడుదల వారీగా జమ చేసింది.



నోట్ల కట్టలు కాలిపోయిన కారు ఇంజిన్



పరిశీలిస్తున్న పోలీసులు

# కారులో కాలిన నోట్ల కట్టలు

## అక్రమంగా తరలిస్తున్న డబ్బు వెనక ఎవరున్నారు?

## విచారణ చేపట్టిన మామునూర్ పోలీసులు

**ఖిలావరంగల్, నవంబరు 24. ప్రభాతవార్త:** అక్రమంగా కారులో తరలిస్తున్న నోట్ల కట్టలు కాలిపోయిన సంఘటన ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి కళాశాల వద్ద చోటు చేసుకుంది. టిఆర్ నెంబర్ కల్గిన కారులో ముందు భాగం ఇంజన్‌లో గోనె సంచులతో దొంగచాటున తీసుకు పోవలిసిన అవసరం ఎవరికి ఉన్నదనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పక్కా ప్లాన్ ప్రకారం చేసిన, వారి అజాగ్రత్త వలన గోనె సంచిలో డబ్బు పెట్టి ఇంజన్ భాగంలో దాచి పెట్టడంతో ఇంజన్ వేడెక్కి ఒక్కసారిగా వాగ్దేవి కాలేజి వద్ద కారులో నుండి పొగలు రావడంతో అక్కడ ఉన్న స్థానికులు భయాందోళనకు గురైనారు. కాని కారులో ఉన్న వారు ఆ కారును వెంబడిస్తున్న ఇంకొక కారులోని వారు మంటలు వస్తున్న కారు ఇంజన్ డోర్ తీసి మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన వీలు కాకపో వడంతో సంచిలో నుండి కాలుతున్న నోట్ల కట్టల తీసి టీఎస్26జీ9930 నెంబర్ గల ఇంకో కారులో వేసుకోవడం చూసిన, అక్కడే ఉండి తతంగం అంతా చూస్తున్న స్థానికులు మాత్రం ఒక్కసారిగా మీదపడి దొరికిన కాడికి నోట్లకట్టలు దోసుకోవడంతో విషయం పెద్దగా అయ్యే పరిస్థితులు ఉన్నాయని అక్రమ దారులు వెంటనే కారు ఒదిలేసి పారిపోయారని సంఘటన చూసిన వారు తెలిపారు.

విషయం తెలుసుకున్న మామునూరు సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ సంఘటన చూసిన వారి నుండి సమాచారం సేకరించి పై అధికారులకు విషయం తెలియపర్చి వాహనాన్ని ఆధీనంలోకి తీసుకుని అక్రమ డబ్బు తరలింపు వెనుక ఎవరున్నారనేది విచారణ చేపడుతామని తెలిపారు.

# భద్రత కల్పించండి

≫ ర్వులు జారి చేసింది. గుర్తింపు పొందిన పార్టీలకు చెందిన అభ్యర్థులకే గాక స్వతంత్రులుగా పోటి చేస్తున్న అభ్యర్థులకు కూడా భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టంచే సింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేస్తున్న తనకు చంపేస్తామని బెదరింపులు వస్తున్నందున భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ శిరీష దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. నియోజకవర్గంలో తన ప్రచారానికి అడ్డంకులు వస్తున్నాయని, ఇటీవల తన తమ్ముడు భరత్‌కుమార్‌పై మారణాయుధాలతో దాడి జరిగిందని ఈ సందర్భంగా శిరిష తరపు న్యాయ వాది కోర్టుకు నివేదించారు. ప్రచారాన్ని ఆపడమే గాక నామినేషన్‌ను ఉపసంహారించుకోవాలని హెచ్చరించారని విన్నవించారు. అంతేగాక లేపేస్తామని బెదరించారని తెలిపారు. శిరీషకు 2 ప్లస్ టూ పోలీస్ భద్రత కల్పించాలని అభ్యర్థిం చారు. వాదనలు విన్న న్యాయస్థానం ఎన్నికలు పూర్తయ్యేవరకు ఒక్క గన్‌మెన్‌ను కేటాయించాలని హోంశాఖ, డీజీపీని ఆదేశించారు. ఎన్నికల కమిషన్‌కు కూడా సమాచారం ఇవ్వాలని కోర్టు సూచించింది. ఇదిలా ఉండగా, పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానిని చెందిన శిరీష బిఎ డిఈడి వరకు చదివారు. పోటీ పరీక్షలకు సిద్ధ పడ్డారు. కానీ ప్రశ్న పత్రాల లీకేజీతో నిరాశకు గురయ్యారు. ఉద్యోగం రాక నిరాశ చెందకుండా తల్లి కొనిచ్చిన నాలుగు బర్రెలు కాయడం మొదలుబెట్టారు.

అంతేగాక, తాను బర్రెలు కాస్తున్న విషయాన్ని యూట్యూబ్ ద్వారా చూపించి ఫేమస్ అయ్యారు. ఫేస్‌బుక్‌లో దాదాపు 4 లక్షలకు పైగా ఫాలోయర్స్ ఉన్నారు. కొల్లాపూర్‌నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎన్నికల కమిషన్ ఆమెకు విజిల్ గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

# ప్రధాని రాక

≫టారు. తిరిగి ఆదివారం ఉదయం పది గంటల 35 నిమిషాలకు రాజ్‌భవన్ నుంచి బయలుదేరి వచ్చిన మార్గంలోనే 11 గంటల ఐదు నిమిషాలకు మోదీ బేగంపేట్ విమానాశ్రయానికి చేరు కుంటారు.

కాగా ప్రధాని మోదీ రాకపోకల సమయంలో బేగంపేట్ విమానా శ్రయం నుంచి రాజ్‌భవన్ మార్గాలలో కొంతసేపు ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు. ఈ స మయంలో ఈ మార్గాలలో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు కోరారు.



శుక్రవారం ములుగు ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనసందోహం

# దళారుల రాజ్యం మనకొద్దు

≫ ఉండి మీ సమస్యలు ఇంకేమైన ఉంటే పరిష్కరిస్తానని తెలిపారు. ఎన్నికలనగానే అన్ని పార్టీల నాయకులు వస్తారు, పోటీలో ఉంటారు కాని ఏ పార్టీ అభివృద్ధి చేసిందో, ఇంకా చేస్తుందో ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. 58 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు ఆరిగోస పడ్డారని, నిత్యం ఎన్ కౌంటర్‌లతో దద్దరిల్లిన రాష్ట్రంలో నాగజ్యోతి తల్లిదండ్రులు ప్రజల కోసం పోరుబాట పట్టి ఎన్‌కౌంటర్‌లో తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఏనాడు తనను కలువలేదని, ములుగు అభివృద్ధిని పట్టించుకోలేదని, ఈ ప్రాంతానికి చెందిన తమ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు చెప్పిన పనులను తాను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేశానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని ఓడించినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ములుగు ను జిల్లా ప్రకటించానని, మీ ఇంటి ముందుకే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వచ్చాయని అన్నారు. ములుగు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లా కేంద్రంలో 300 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, మెడికల్ కాలేజీని మంజూరు చేశానని, కాలేజీ వెంట 400 పడకల ఆసుపత్రి వస్తుందని, నర్సింగ్ కాలేజి వస్తుందని కేసిఆర్ తెలిపారు. ములుగు జిల్లా ఇంతగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని ఈ సారి గెలిపించుకోకుంటే మీపై అలుగుతానని, మీతో పంచాయతీ పెట్టుకుంటానని కెసిఆర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి కంటి వెలుగులో ప్రోగ్రాంలో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేశామని వివరించారు. ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్న ములుగు ప్రాంతంలో సుమారు 45 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకున్నామని, త్వరలో నాన్ ట్రైబల్స్‌కు సైతం పట్టాలిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పాలన ఎట్లా ఉంది, 58 ఏళ్ల కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే బేరీజు వేసుకొని బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులకు సాగునీరు, 24 గంటల ఉచిత కరంటు, రైతు బందు, రైతు బీమా, నీటి తీరువా మాఫీ చేసి, ధరణిని ప్రవేశపెట్టి అవినీతి, అక్రమాలకు తావులేకుండా చేశానని అన్నారు. రైతులకు ఎంతో మేలుగా ఉన్న ధరణిని కాంగ్రేసోళ్లు బంగాళాఖాతంలో కలుపుతారంటా, అదే జరిగితే రైతుల కష్టాలు మళ్లీ మొదటికి వస్తాయని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరంటు గతని, 10 హెచ్‌పి మోటర్లు పెట్టుకొని పారించుకోవాలని కాంగ్రేస్ నాయకులు అంటున్నారని, ఒక వేళ అలా చేస్తే అందరు ఒక్కసారే మోటర్లు ఆన్ చేస్తే సబ్ స్టేషన్‌లు పేలిపోతున్నాయని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో ములుగులోని గుర్తూరు తండాలోనే పురుడు పోసుకుందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేస్తున్న క్రమంలో ములుగు కు వచ్చినప్పుడు ఇళ్లు కాలి కూతురు పెళ్లి కోసం ఇంట్లో పెట్టుకున్న నగదు కాలిపోయింది. ఆ సందర్భంలో వారి ఇంటికి వెళ్లి వారిని ఓదార్చి కూతురు పెళ్లికి డబ్బులు ఇచ్చి పెళ్లి చేస్తానని అన్నానని, అన్నట్లుగానే పెళ్లి చేసి ఆదుకున్నానని, ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ప్రవేశపెట్టి రూ. 1 లక్ష రూపాయలు ఇచ్చి ఆదుకున్నానని అన్నారు. గత పాలకులు ఆసరా పెన్షన్‌లు రూ. 40, రూ. 70, రూ. 200 లు ఇస్తే తాను ముఖ్యమంత్రి అయినాక పెన్షన్ రూ. 1 వెయ్యి, రూ. 2 వేలు, మళ్లీ గెలిస్తే రూ. 5016 లు, దివ్యాంగులకు రూ. 6016 లు ఇస్తామని తెలిపారు. గత కాంగ్రేస్ పాలనలో త్రాగడానికి నీరు లేదని, తాను మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లా ఏరా ్పటు చేసి, రక్షిత నీటిని అందిస్తున్నామని అన్నారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్రంలో గెలిచేది లేదని, రాష్ట్రంలో అంతా తుస్సుమన్నదని, బిఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్ధతు ఉందని, తిరిగి తానే ముఖ్యమంత్రి అవుతానని పేర్కొన్నారు. అభివృద్ధిని చేసే పార్టీ బిఆర్ఎస్ అని ములుగులో బడే నాగజ్యోతిని గెలిపించాలని, కారు గుర్తుకే ఓటు వేయాలని సిఎం కేసిఆర్ కోరారు. ఈ సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డ్డి, మధుసూదనా చారి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమళ్ల ప్రకాశ్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, రైతు బందు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎన్నికల ఇంచార్జీలు సాంబారి సమ్మారావు, మెట్టు శ్రీనివాస్, ఎంపీపీలు గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:24/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 783158
2nd Prize Rs.7000/- 42021
3rd Prize Rs.3500/-
00468 23463 29144 36227 48405
61165 61560 72941 78950 93590
4th Prize Rs.200/-
0535 1867 3935 5532 5672 6593 6748
7770 7898 9397
5th Prize Rs.100/-
0070 1857 3908 4739 6058 6819 7643
8618 8632 9017
6th Prize Rs.50/-
0034 1025 2448 4410 5461 6952 8873
0098 1178 2614 4455 5480 7070 9113
0116 1224 2785 4469 5625 7380 9605
0206 1286 2810 4512 5662 7381 9621
0216 1320 2825 4577 5848 7591 9632
0345 1380 3002 4599 5851 7680 9715
0359 1598 3062 4623 5854 7707 9798
0481 1672 3126 4633 5886 7715 9828
0492 1896 3170 4648 6018 7762 9848
0516 2007 3399 4679 6185 7878 9945
0517 2126 3455 4786 6193 7982
0566 2129 3469 4897 6286 8199
0666 2150 3588 5186 6334 8432
0748 2305 3704 5217 6530 8612
0837 2315 4170 5257 6844 8872

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 588589
2nd Prize Rs.7000/- 47427
3rd Prize Rs.3500/-
06329 16676 26039 34616 47035
50397 58606 72226 85869 91814
4th Prize Rs.200/-
1379 2752 2910 2935 3099 4315 6408
8041 9143 9797
5th Prize Rs.100/-
1056 1237 2056 4340 4846 5687 6787
8128 8342 9304
6th Prize Rs.50/-
0022 1768 3163 4968 6172 7369 8817
0101 1786 3386 5012 6189 7479 8901
0184 1791 3412 5056 6302 7573 8965
0300 1918 3451 5162 6320 7725 8971
0434 1955 3762 5202 6341 7802 8978
0552 1996 3834 5224 6373 7855 9376
0560 2112 3911 5295 6531 7970 9463
0896 2343 3998 5501 6653 8022 9555
0914 2618 4345 5727 6822 8088 9602
1101 2620 4482 5818 7115 8213 9710
1180 2627 4555 5886 7178 8456
1187 2661 4580 5920 7197 8497
1479 2727 4782 5931 7232 8543
1679 2815 4812 6010 7316 8714
1710 2994 4920 6045 7335 8718

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:24/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 772943
2nd Prize Rs.7000/- 73599
3rd Prize Rs.3500/-
07838 18878 42747 57176 61830
65717 66618 93076 93631 95525
4th Prize Rs.200/-
0863 1271 3072 5449 6433 7856 8001
8558 8786 8864
5th Prize Rs.100/-
0338 0721 1798 3619 5691 5951 6502
6717 7528 9757
6th Prize Rs.50/-
0114 1892 3181 4720 6296 7754 9192
0517 1971 3199 4908 6297 7910 9254
0615 2073 3209 4940 6319 7969 9268
0796 2174 3238 4971 6432 8019 9421
0888 2198 3289 5235 6504 8515 9431
0935 2405 3445 5244 6655 8575 9474
0987 2434 3503 5299 6724 8664 9617
1293 2437 3695 5341 7105 8714 9840
1307 2445 3702 5355 7218 8715 9855
1383 2680 4032 5651 7219 8808 9919
1566 2799 4122 5671 7225 8879
1587 2895 4156 5685 7399 8961
1682 2904 4203 5715 7540 9036
1868 2948 4243 5738 7591 9081
1881 3109 4470 5908 7631 9124

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 133187
2nd Prize Rs.7000/- 60041
3rd Prize Rs.3500/-
10235 26286 27232 38599 58459
60386 64264 67174 69930 72932
4th Prize Rs.200/-
1491 2176 3253 3504 3745 5418 6432
7026 7667 9655
5th Prize Rs.100/-
1813 3016 3742 4198 5749 6911 8164
9020 9062 9547
6th Prize Rs.50/-
0004 1769 2961 4603 5895 7557 8897
0316 1810 3009 4639 5990 7634 9088
0343 2047 3239 4668 6083 7647 9307
0368 2083 3370 4845 6223 7864 9395
0540 2100 3376 4923 6393 7892 9464
0665 2219 3379 4974 6480 7898 9544
0688 2232 3390 4986 6633 7941 9574
0816 2349 3438 5379 6877 7989 9613
0867 2417 3757 5405 6967 8194 9637
1119 2424 3803 5417 7007 8219 9714
1283 2573 4019 5420 7201 8352
1445 2661 4233 5428 7203 8408
1451 2744 4373 5455 7336 8585
1618 2810 4435 5753 7353 8742
1726 2868 4474 5772 7476 8761

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:24/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 762136
2nd Prize Rs.7000/- 79525
3rd Prize Rs.3500/-
20483 22320 25620 27689 58150
70861 89042 94064 97095 97755
4th Prize Rs.200/-
0399 3257 3706 4304 6663 6968 9079
9286 9657 9751
5th Prize Rs.100/-
0651 2399 2738 3047 3406 4508 5768
5868 7796 7952
6th Prize Rs.50/-
0093 2188 3297 5089 6395 7996 9350
0133 2226 3315 5129 6416 8062 9473
0183 2285 3502 5293 6818 8130 9579
0341 2298 3506 5310 6836 8135 9589
0401 2303 4050 5402 7037 8282 9644
0458 2330 4062 5417 7116 8604 9753
0500 2367 4365 5426 7152 8605 9801
0605 2459 4373 5448 7170 8725 9898
0797 2519 4398 5460 7173 8791 9988
1154 2573 4567 5576 7212 9041 9996
1155 3014 4706 5881 7548 9137
1363 3055 4811 5963 7616 9190
1610 3151 4812 6055 7721 9199
1867 3181 5074 6130 7802 9268
1888 3209 5084 6168 7819 9302

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 583682
2nd Prize Rs.7000/- 08180
3rd Prize Rs.3500/-
04329 07409 32767 58407 59627
60103 61094 76359 87906 92248
4th Prize Rs.200/-
1569 1701 1868 2652 3092 4076 6569
7359 7923 9205
5th Prize Rs.100/-
1188 2406 2910 3477 4342 5475 6620
7104 7961 8748
6th Prize Rs.50/-
0197 1681 2489 4293 5544 7264 9178
0327 1682 2574 4557 5676 7547 9192
0826 1695 2616 4567 5688 7550 9232
0870 1742 2718 4711 5962 7600 9271
0989 1847 2949 4712 6142 7664 9486
1005 2022 3058 4821 6160 7867 9502
1073 2036 3163 4940 6422 7933 9669
1202 2045 3378 5014 6428 7964 9764
1207 2101 3665 5064 6437 8049 9883
1239 2116 3795 5067 6469 8188 9918
1276 2140 3847 5104 6500 8196
1281 2159 3956 5117 7050 8334
1421 2285 3960 5200 7087 8454
1568 2290 4181 5400 7143 8493
1677 2302 4194 5424 7185 8997

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:24/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 829311
2nd Prize Rs.7000/- 83668
3rd Prize Rs.3500/-
17719 43227 55221 57412 57732
63556 71764 71998 79876 98779
4th Prize Rs.200/-
0506 0890 3601 4737 5310 5759 5951
7015 7043 7070
5th Prize Rs.100/-
0088 1889 2260 2643 4015 4920 6699
7121 7434 9391
6th Prize Rs.50/-
0126 1863 3476 5011 6552 7904 9209
0144 1913 3560 5062 6553 7928 9222
0188 2206 3615 5068 6632 7969 9284
0203 2262 3647 5399 6712 8028 9416
0219 2263 3817 5626 7125 8187 9514
0235 2309 3880 5647 7163 8317 9675
0390 2362 4011 5669 7310 8331 9686
0421 2373 4110 5690 7374 8514 9698
0483 2515 4114 5745 7386 8605 9788
0646 2572 4343 5773 7392 8771 9912
1033 2868 4377 5979 7499 9030
1235 2872 4454 6054 7504 9057
1723 3110 4502 6233 7705 9068
1762 3355 4511 6297 7826 9096
1858 3358 4543 6433 7873 9195

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 948188
2nd Prize Rs.7000/- 28381
3rd Prize Rs.3500/-
27804 33676 37052 37077 37830
67119 79462 83470 91967 92063
4th Prize Rs.200/-
0249 1684 2425 2990 3365 5214 5733
6208 7332 8509
5th Prize Rs.100/-
0056 3411 3526 5212 5587 8212 8376
8724 9760 9849
6th Prize Rs.50/-
0145 1671 2881 4430 6349 7582 9153
0236 1743 2887 4518 6433 7683 9245
0272 1810 2962 4700 6580 7904 9246
0287 1917 3161 5018 6596 8195 9288
0424 2081 3327 5022 6630 8306 9317
0453 2100 3392 5027 6768 8429 9333
0631 2145 3396 5092 6773 8545 9469
0685 2148 3456 5137 7006 8582 9498
0765 2186 3553 5285 7073 8597 9657
0811 2195 3588 5480 7096 8712 9775
0913 2407 3640 5551 7211 8837
1226 2438 3771 5755 7300 8920
1289 2572 4053 5966 7323 8940
1565 2714 4324 6186 7326 8966
1656 2804 4427 6339 7547 8998

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:24/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 156300
2nd Prize Rs.7000/- 34459
3rd Prize Rs.3500/-
03623 12336 12758 26285 39692
46022 62818 80528 83622 98971
4th Prize Rs.200/-
1021 1809 3493 4267 5458 6473 6764
7255 7824 9278
5th Prize Rs.100/-
0889 2824 3137 3154 6072 6235 6392
6436 9930 9946
6th Prize Rs.50/-
0051 2105 3595 4866 6717 8235 9496
0565 2135 3643 4877 6794 8384 9515
0630 2387 3745 5317 7145 8603 9576
0723 2437 3826 5705 7297 8611 9656
0853 2463 3845 5766 7366 8701 9674
1072 2469 3976 6044 7487 8843 9780
1074 2501 4079 6045 7516 8853 9786
1300 2516 4209 6116 7555 8867 9799
1331 2752 4404 6119 7820 8871 9809
1516 2807 4449 6360 7848 9131 9829
1557 2828 4651 6427 7890 9155
1580 3034 4708 6441 7998 9257
1707 3148 4714 6590 8004 9309
1714 3383 4798 6620 8061 9430
2019 3398 4848 6703 8166 9438

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 768633
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
05157 11875 40059 50035 55143
72568 81544 86051 86562 97053
4th Prize Rs.200/-
0764 3974 4942 5838 6407 6770 6987
7057 9015 9476
5th Prize Rs.100/-
0821 2792 3346 3639 6046 7440 7599
7784 7794 7902
6th Prize Rs.50/-
0025 1315 2850 4483 5634 6872 8580
0051 1397 2914 4564 5663 7154 8711
0123 1446 2964 4638 5690 7200 8765
0244 1493 2975 4647 5707 7808 8774
0402 1710 3156 4780 5731 7919 8814
0484 1842 3266 4801 5919 8051 8912
0552 1949 3281 4813 5966 8163 9226
0819 1977 3422 4842 6044 8237 9442
0825 1980 3658 5070 6169 8242 9743
0863 2075 3973 5224 6344 8269 9861
0984 2267 4042 5343 6408 8329
1067 2372 4063 5361 6561 8338
1101 2378 4292 5419 6757 8346
1139 2531 4322 5521 6795 8413
1143 2662 4435 5537 6805 8574

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:24/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 638818
2nd Prize Rs.7000/- 51317
3rd Prize Rs.3500/-
16337 27573 49352 51767 62581
73168 73798 84241 95424 95881
4th Prize Rs.200/-
0149 2566 2639 2677 7291 8516 8728
8807 8808 8966
5th Prize Rs.100/-
0390 1383 1995 2925 6748 6831 7207
7383 8171 9222
6th Prize Rs.50/-
0123 1569 2817 4792 6497 7508 8864
0182 1589 2934 4831 6558 7591 8968
0300 1759 3057 4925 6587 7687 8998
0461 1812 3139 4927 6588 8157 9369
0496 1858 3285 4973 6604 8197 9590
0612 1966 3364 5109 6723 8214 9659
0657 2178 3388 5628 6768 8251 9798
0971 2301 3422 5656 6799 8377 9829
1019 2311 3455 5823 6951 8378 9832
1088 2413 3740 5870 6985 8441 9834
1229 2636 3821 6028 7066 8487
1249 2658 4281 6077 7125 8560
1424 2768 4400 6363 7146 8646
1433 2773 4611 6421 7180 8661
1443 2799 4740 6489 7365 8707

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 672796
2nd Prize Rs.7000/- 37312
3rd Prize Rs.3500/-
15970 26466 37592 48825 59793
61467 72290 83381 83670 94545
4th Prize Rs.200/-
0801 2020 2372 3147 3435 6826 6922
7652 7677 8901
5th Prize Rs.100/-
0463 0931 1592 2140 4643 5305 5461
6333 7038 7845
6th Prize Rs.50/-
0023 1738 3267 4112 5296 7407 9163
0036 1909 3344 4114 5326 7437 9169
0110 2227 3352 4191 5487 7450 9318
0149 2304 3404 4209 5595 7653 9426
0223 2377 3465 4226 5602 7816 9440
0290 2414 3469 4350 5814 7955 9445
0514 2441 3570 4359 5829 8084 9585
0633 2565 3571 4479 5899 8111 9671
0760 2759 3675 4494 5997 8127 9814
0829 2789 3683 4847 6308 8158 9958
1241 2791 3826 4864 6703 8300
1348 2797 3948 4875 6894 8365
1562 2875 4072 5171 7277 8435
1563 3089 4085 5244 7336 8559
1620 3199 4102 5267 7357 8781

## వారం - వర్జ్యం

తేది : 25-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
త్రయోదశి సా.5.22, అశ్విని మ.2.55,
వ.ఉ.11.06-12.38,
2) రా.12.11-1.44, దు.సా.6.17-7.02
శుభసమయం ఉ.5.10-5.40 అనురాధ కార్తె
రాహుకాలం మ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మాట తీరులో కొద్దిపాటి మార్పులను చేయడం వలన అధికంగా లాభపడతారు.

**వృషభం :** సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను స్వీకరిస్తారు.

**మిథునం :** స్వయం ఉపాధి పథకాలకు గాను ప్రభుత్వ సహాయం లభిస్తుంది.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు విస్తృత పరచుకోగలుగుతారు. పెండింగ్ బిల్స్ ఓ దరికి వస్తాయి.

**సింహం :** అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు మెదులుతాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**కన్య :** నిష్ణాతుల నుండి తీసుకునే సూచనల వలన లాభపడతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** మొదట కొంత నింపాదిగా పనులు సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం :** సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. సిఫార్సు పత్రాలు చేతికందివస్తాయి.

**ధనుస్సు :** బంధువర్గంతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. విద్యార్థులకు అనుకూలం.

**మకరం :** క్రయవిక్రయాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. అధికంగా శ్రమిస్తారు.

**కుంభం :** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పే వారు అధికమవుతారు. వాహన యోగం.

**మీనం :** ఆత్మస్థైర్యం, వ్యక్తిగత విషయాలకన్నా, వృత్తిఉద్యోగాలకు ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-11-2023 శనివారం సంపుటి : 29
సంచిక : 295 పేజీలు : 10+4 వెల : 6.50



ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ: ప్రధాని 2లో

ఇజ్రాయెల్-గాజా మధ్య కాల్పుల విరమణ మొదలు 5లో


## 'రైతుబంధు'కు గ్రీన్ సిగ్నల్

తెలంగాణ రైతుబంధు

పంపిణీకి అనుమతించిన ఇసి

28 సాయంత్రందాకా కొనసాగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 24:** రైతులకు గుడ్‌న్యూస్... త్వరలోనే రైతుల ఖాతాల్లో రైతుబంధు పెట్టుబడి సాయం చేరబోతున్నది. ప్రతి ఏటా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.10వేలు అందిస్తున్న విషయం తెలిసిందే. రెండు విడతల్లో ఆర్థిక సాయాన్ని అందిస్తుండగా... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రబీ సీజన్‌కు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో సాయాన్ని జమ చేయలేకపోయింది. అయితే, ప్రభుత్వం ≫2


శుక్రవారం రాజేంద్రనగర్ రోడ్‌షోలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా


శుక్రవారం ములుగు ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

## అవినీతిలో కెసిఆర్ నం.1

### బిఆర్ఎస్‌ను ఇంటికి పంపండి

### తెలంగాణలో సుస్థిర ప్రభుత్వం బిజెపికే సాధ్యం

### బిసి సిఎం కావాలంటే బిజెపియే రావాలి

### -హైదరాబాద్‌లో అమిత్‌షా

**నార్సింగి, నవంబరు 24 ప్రభాతవార్త :** దేశంలోనే తెలంగాణ సిఎం కెసిఆర్ నెంబర్ వన్ కరప్షన్ సిఎంం అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమిత్‌షా శుక్రవారం హైదరాబాద్ మహా నగరంలో సుడిగాలి ప్రచారంనిర్వహించారు. రాజేంద్రనగర్, శేరిలింగం పల్లి, అంబర్‌పేట్, బేగంబజార్ ప్రాంతాలలో భారీ రోడ్‌షోలు నిర్వహించి, తన ప్రసంగాలతో బిజెపి శ్రేణులలో నూతనోత్తేజాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అమిత్‌షామాట్లాడుతూ తెలంగాణలో సుస్థిరమైన, సమర్థ ≫7

## దళారుల రాజ్యం మనకొద్దు

### ధరణి ఉంటేనే రైతుబంధు వస్తుంది

### 24 గంటల కరెంటు కావాలా, వద్దా?

### కల్యాణలక్ష్మి ములుగులోనే పురుడుపోసుకుంది

### ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**ములుగు,నవంబరు 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లాను మరింత అభివృద్ధి చేసి ఉజ్వల భవిష్యత్తుకు అభివృద్ధి జ్యోతి వెలిగిస్తానని సిఎం కెసిఆర్ అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ములుగులో ప్రజాశీర్వద సభలో పాల్గొని ప్రసంగించారు. ములుగు నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతిని గెలిపించుకో వాలని, ఆతరువాత నేను ములుగు వచ్చి రెండు రోజులు ≫2



## నేడు ప్రధాని రాక రాజ్‌భవన్‌లో బస

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు రానున్నారు. తిరిగి ఆదివారం నాడు ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధాని మోడీ రాజ్‌భవన్‌లో బస చేస్తారు. ప్రధాని మోడీ రాక పురస్కరించుకుని శనివారం సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాల నుంచి ఐదు గంటల 50 నిమిషాల మధ్యన బేగంపేట్ విమానాశ్రయం నుంచి సోమాడిగూడ లోని రాజీవ్‌గాంధీ సర్కిల్, యశోదా ఆసుపత్రి మీదుగా రాజ్‌భవన్‌కు చేరుకుం ≫2

## బిఆర్ఎస్‌కు కాలం చెల్లింది..

### ఎక్స్పైరీడేట్ అయిపోయిన మందులా ఆ పార్టీని విసిరి కొట్టండి

### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హుస్నాబాద్‌లో మెడికల్ కాలేజి

### -'విజయభేరి' సభలో ప్రియాంక గాంధీ


శుక్రవారం హుస్నాబాద్ బహిరంగసభలో మాట్లాడుతున్న ప్రియాంక గాంధీ

**హుస్నాబాద్,నవంబరు24,ప్రభాతవార్త :** సమాజంలో కాలంచెల్లిన మందులను వినియోగించకుండా విసిరి బయటపడవేస్తామని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి వచ్చి పదేళ్లయిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా కాలం చెల్లిందని గ్రహించి ప్రజలు ఆ పార్టీని విసిరికొట్టాలని జాతీయకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విజయభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రియాంకగాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, యువత అకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను ఇస్తే దీన్ని తమకు అనుకూలంగా చేసుకుని కెసిఆర్ ప్రభుత్వం ఇక్కడి ప్రజలను దోచుకోవడమే కాకుండా యువత భవితతో పాటు మహిళలకు రక్షణ లేకుండా చేస్తోందని మండిపడ్డారు.దేశంలో కాంగ్రెస్ పార్టీని ఒడించేందుకు మూడు పార్టీలు ఏకమై తీరునుప్రజలకు వివరించారు.మార్పుకావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చిందని ఇక్కడి తెలం ≫2

## బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎకె గోయల్ ఇంటిలో ఎన్నికల సంఘం సోదాలు

### భారీగా డబ్బు దాచి ఉంచినట్లు ఆరోపణలు

### ఇంటివద్ద ఉద్రిక్తత, లాఠీ చార్జీ



**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో గల విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో శుక్రవారం రాత్రి ఎన్నికల సంఘం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు. గోయల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచి వుంచారని అందిన సమాచారం మేరకు పోలీసుల సహాయంతో ఎన్నికల సంఘం అధికారులు ఈ సోదాలు చేబట్టారు. ఈసందర్భంగా గోయల్ ఇంటి బయట ≫7

## 'బర్రెలక్క'కు భద్రత కల్పించండి

### గుర్తింపు ఉన్న పార్టీలకే కాదు.. ఇండిపెండెంట్లకూ భద్రత ఇవ్వాలి: హైకోర్టు


బర్రెలక్క

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నె శిరీష అలియాస్ బర్రెలక్కకు భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్త ≫2




వార్త


ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# కాటేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో, ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారిన పడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది.ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది.మొన్న దీపావళి పండుగ సందర్భంగా విధించిన నిబంధనలను కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఫలితంగా పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నదని వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాది బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తుంది.ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరుమెట్రో నగరాలు ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, ఢిల్లీలలో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, నీటి,గాలి,నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం, ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నా మరోకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడే పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకాలేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును 20 నుండి30 శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో 30 నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను ఏమీపట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కారుమోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది.అడవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ఆక్సైడ్, దుమ్ముధూళి పెరుగుతున్నది. పెట్రోలు, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడయింది. భారత్‌లో ధూళి కణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావితరం బాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ, పక్షవాతానికి, ఊపిరితిత్తులకు, కేన్సర్‌కు మూలమవుతుందనే విషయాన్ని ఆ పరిశోధనలో బయటపడింది.ప్రజల ఆరోగ్యంపైతీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు

### రేషన్ బియ్యం ఇబ్బందులు

ఆహార భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహారభద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకు దుకాణాల్లో వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. కొన్ని సాంకేతికసమస్యలవల్ల సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి.అలాగే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లోపేరు ఉండదని,తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదునుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంతమంది నిర్ణీత రుసుము కంటే ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

### ఆకలి కేకలు

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి. 125 దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం 96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆ తర్వాతి యేడాది 107కి,తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది.వంద పాయింట్లు స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తేవారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకు అనుకూలంగా వచ్చేలాచేసుకోవడం, ప్రభుత్వాధినేతల అండదండలతో కేసుల నుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి.

-జి.రమేష్, హైదరాబాద్

### డబ్బులున్న వారిదే గెలుపు

డబ్బులున్న ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడం లేదు. ఎంతో మంది ఏకమయినా ఎన్నిపార్టీలు పోటీచేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### యువతను మార్చాలి

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకుపుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటియువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈఅత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

తెలుగురాష్ట్రాల్లో పండుగలసందర్భంగా పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఏపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులుఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల రవాణాశాఖ కట్టడి చేయాలి. వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి.

-ఎన్.రాము, యాదాద్రిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్న మేనిఫెస్టోలు!

**మేనిఫెస్టో ప్రకటించడమంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందు,వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, ఆవేశంతోనో ప్రకటించడం ఆ తర్వాత మాట తప్పడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్ననేతలు అన్ని కోణాల్లో ఆలోచించి, సాధ్యాసాధ్యాలు పరిగణనలోకి తీసుకొని పెదవి విప్పాలి. ప్రధానంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతున్నదో అర్థమవుతున్నది.ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్లకోసం, అధికారం కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయాని కంటే ముందే దండాలు పెడుతూ ప్రచారం ప్రారంభించి సూర్యుడు అస్తమించిన రెండు,మూడు గంటల తర్వాత కానీ ఇంటికి చేరుకోవడం లేదు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే చలికాలంలో కూడా చెమటలు పట్టే శ్రమే చేస్తున్నారు. గతంలో ప్రచారం చేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము , తమపార్టీ ఆగ్రామానికి, ఆ నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లో, వ్యవహార శైలిలో ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు, ప్రతివిమర్శలు అన్నీ నిర్మాణాత్మకంగా, సిద్ధాంతపరంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు డప్పులు, బాజా బజంత్రీలు రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్లపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు.మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. చెప్పులు కుడుతున్నారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేస్తున్నట్లు గడ్డం చేయడం లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పత్రికల్లో రాయలేని, వినలేని భాషను కూడా ప్రయోగిస్తున్నారు. అలాంటి భాష వాడినప్పుడు సభలో చప్పట్లు మోగవచ్చు. ఎందుకు కొడుతున్నారో, ఎవరికి ప్రోద్బలంతో కొడుతున్నారో ఆ సమావేశాలు పరిశీలించి చూస్తే వేదికమీద ఉన్నవారి సంకేతాలకు అనుగుణంగా ఈ చప్పట్లు మోగుతున్నాయనేది తెలియనివారు ఉండరు. ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకావు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోని గతఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏమేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎన్ని అమలు చేశారు? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? అనే ప్రశ్నలకు సమాధానం సంగతి దేవుడెరుగు. కనీస ప్రస్తావన కూడా చేయరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది.తాజాగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలో ప్రధాన పార్టీలు మూడు ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను పరిశీలిస్తే విస్మయం కలుగుతుంది. అవి పూర్తిచేయడానికి ఎన్నేళ్లు పడుతుంది? ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి? నిపుణుల అంచనాలకే అందడంలేదు. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు.ఎన్నికల వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతు

**ఒక్క మాట**

న్నాయి. ఇవి అయ్యేవా? పోయేవా? ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుకూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతెందుకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల్లో విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన హామీలు దాదాపు దశాబ్దం కాలం గడుస్తున్నా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు. అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగిన వాటిలో కొన్నింటిని మాత్రమే కొంత వరకే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంచనాలు పూర్తిచేయాలంటే డబ్బు ఎంత అవుతుంది?ఎలా ఎక్కడి నుంచి సేకరిస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడంలేదు. పోనిమిగులు బడ్జెట్ అంటే అదీ లేదు.ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు అప్పు చేశారు. వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా'న్నట్లుగా ఉంది ఆర్థిక పరిస్థితి. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలను నిత్యం అన్వేషణ చేస్తుంటారు. ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. అప్పులు పుట్టని పరిస్థితివస్తే మిగిలింది పన్నులే. ఇప్పటికే అటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వేసిన పన్నులతో పెరిగిన ధరలు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఈ హామీలన్నింటిని పూర్తి చేయాలంటే పన్నులు పెంచక తప్పదు. అప్పులు చేసినా, పన్నులు పెంచినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి పోక తప్పదు అన్నట్టు ఈ భారం అంతా ప్రజలపై పడకతప్పదు. ఏ వస్తువు ధర ఎంత పెరిగినా డబ్బు ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఏమీలేదు కానీ రెక్కాడితే డొక్కాడని బడుగు జీవులు, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి.పన్నులు వేయక, అప్పులు దొరకని పరిస్థితులు ఏర్పడితే ఈవాగ్దానాలను అమలు చేయలేరనేది వాస్తవం. ఎన్నో పథకాలు నిధుల కొరత కారణంగా ఏళ్లతరబడి నత్తనడక నడుస్తున్న విషయం ప్రత్యక్షంగానే చూస్తున్నాం. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లక్షలాది బడుగు,బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే.వారికి అన్నిరకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఆదాయాన్నిదృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగానే అడుగులువేయాలి.ఈ ఆర్థిక సూత్రాన్ని విస్మరించి అధోగతిపాలైన రాజులగూర్చి విన్నాం, సంస్థలను చూశాం, చూస్తున్నాం. ఇటీవల పొరుగునున్న శ్రీలంక పరిస్థితిని తిలకించాం. రెండు దశాబ్దాల క్రితంవరకు వారికి ఆర్థిక సమస్యలు లేవు. దశాబ్దాల తరబడి నడిచిన ఎల్‌టిటిఇ సమస్య ఆ దేశపు ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపలేకపోయింది. ఎగుమతులు, పర్యాటకం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేవారు.కానీ రాజపక్స కుటుంబం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయాన్ని పట్టించుకోకుండా ఆలోచనారహితంగా నిర్ణయాలు, ప్రకృతి వ్యవసాయంపేరుతో ఒక్కసారి కూడా ముందువెనుక ఆలోచించకుండా రసాయనిక ఎరువులు,క్రిమిసంహారక మందులను నిషేధించడంతో దిగుబడులు తగ్గి ఎగుమతులు పడిపోయి రాబడి దిగజారిపోవడం లాంటి కారణాలతో ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. ఆ దేశ ప్రజలు ఎంతటి ఇబ్బందులపాలైనారో తెలియందికాదు. ఇక ఆ సంగతి అలా ఉంచితే మేనిఫెస్టోలకు ఎలాంటి చట్టభద్రత, జవా బుదారీతనం లేకపోవడం కూడా ఇష్టానుసారంగా హామీలు పొందుపరుస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చి తీరాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటుచట్టంలో కానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. మేనిఫెస్టో ప్రకటించడమంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధా నంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్న మైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజ కీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం


ఎస్.కిష్టయ్య

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. కానీ ఈ మధ్యకాలంలో ఎక్కడపడితే అక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవిస్తుంది.పాదచారులు,గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు,వరదలు, భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కనపెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్ద పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారముంది.ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడుకంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాల చుట్టూ, ముందుభాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్‌కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంటగ్యాస్ కనెక్షన్లు,వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన్ దీపాలను దూరంగా ఉంచాలి.కాగితం వంటి మండే పదార్థం, వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. అగ్నిప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారుపడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి. ●

# చట్టాల అమలు ద్వారానే మహిళలకు భద్రత!

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలుఅనగా 403 కోట్లు పైబడి (మొత్తం ప్రపంచ జనాభాలో 49.5శాతం) ఉన్న నేటి తరుణంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా ఖండాల్లో బాలికలు మహిళలు తీవ్రమైన శారీరక, మానసిక, గృహహింసలకు లోనవుతూ జీవితాలు జీవచ్ఛవంలా గడుపుతూ ఉండటంపట్ల అందరం దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. మహిళలను దైవసమానంగా చూసే మనదేశంలో కూడా ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతున్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. భారత దేశంలో రోజుకు సగటున 77మానభంగాలు (రేప్స్) జరుగుతున్నాయి. 2022లో మొత్తం మహిళలకు సంబంధించి నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (యన్.సి.డబ్ల్యూ)కు అందిన ఫిర్యాదులు 31వేలు. వీటిలో ప్రత్యేకించి గృహహింసకు సంబంధించిన కేసులు 6,100.వీటిలో 55శాతం బాధితులు ఉత్తరప్రదేశ్ మహిళలవి. పది శాతం ఢిల్లీ, ఐదు శాతం మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు సమాచారం. ప్రపంచంలో ఎక్కువగా గృహహింసకు గురవుతున్న మహిళలు అమెరికా దేశంలోని 'ఒక్లహోమా' రాష్ట్రానికి చెందిన వారు. 2023తాజా సమాచారం ప్రకారం 40.7శాతం గృహహింస బారినపడినట్లు నివేదికలు చెబుతున్నాయి.ఇక మనదేశంలో 2022లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 6,900 గృహహింస కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మహిళా భద్రతలో డెన్మార్క్ మొదటిస్థానంలో ఉండగా,భారతదేశం మహిళా రక్షణ సూచిలో 22స్థానంలో ఉండుట గమనార్హం. జెండర్ ఈక్వాలిటీలో భారత్ 126వ స్థానంలో ఉండుట శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా మహిళల పరిస్థితిని 'యూరో స్టాట్' సర్వే కొన్ని విషయాలు బహిర్గతం చేశారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక ఫిజికల్ సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారు అని. ప్రతి 20 మందిలో ఒకరు మానభంగానికి గురవుతున్నట్లు, ప్రతి ఐదుగురిలో తన భాగస్వామితో వేధింపులకు గురవుతున్నారు అని, ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు శారీరక హింసకు గురవుతున్నారు అని దాదాపు 55 శాతం మహిళలు సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఐదుగురిలో ఒకరిని 'వెంబడించడం (స్టాకింగ్) చేయడం జరుగుతుంది అని తెలిపారు. అంగవైకల్యం కలవారు,లెస్బియన్లు, ట్రాన్స్‌జెండర్ మహిళలు మరింత ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారు అనిపేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు అంటే చులకన భావం.తక్కువగా చూస్తూ అనేకరకాలుగా అవమానాలు, దోపిడీ చేస్తూ పురుషాధిక్యత ప్రదర్శిస్తూ, నేటికీ అనేక దేశాల్లో పిల్లలు కనేయంత్రంగా, మగవాడికి సేవలు అందించే బానిసగా చూడడం మన కళ్లముందే కదలాడుతూ ఉండే సజీవ సాక్ష్యం. ఉద్యోగాలు చేసే మహిళలు, చదువుకున్న మహిళలు, రాజకీయ పదవుల్లో ఉన్న మహిళలు కూడా పురుషుల ఆధిపత్యం నీడనే



ఉంటున్న విషయం తెలిసిందే.ఈ పరిస్థితిని నుంచి బయటపడినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు. ప్రతి స్త్రీవిద్య నేరవేరాలి. ధైర్యంగాఉండాలి. ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి. చట్టాలపై అవగాహన ఉండాలి. అప్పుడు మాత్రమే వారికి జరిగే దోపిడీలు,అవమానాలు నుంచి బయటపడి ప్రపంచ పటంలో ప్రముఖపాత్ర పోషించగలరు.మనదేశంలో మహిళా క్రీడాకారిణిలపై జరుగుతున్న వేధింపులు ఇటీవల రెజ్లింగ్ క్రీడాకారిణులు న్యూఢిల్లీలో చేసిన పోరాటం ద్వారా బహిర్గతం అయింది. అయినా పాలకులు తగు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. 52 శాతం మహిళలు మాత్రమే నేటికీ వారికి నచ్చినరీతిలో వివాహాలు జరుగుతున్నాయి. అక్రమ రవాణా కేసుల్లో 71 శాతం మహిళలు, బాలికలే. వీరిలో ప్రతి నలుగురిలో ముగ్గురు అఘాయిత్యాలకు గురవుతున్నారు. గర్భంలో ఉన్నప్పుడే భ్రూణహత్యలు 20 శాతం జరుగుతున్నాయి. అంటే ఎంత దారుణ పరిస్థితులు విస్తరించి ఉన్నాయో అర్థం అవుతుంది. ముఖ్యంగా మూడు రకాలుగా సెక్సువల్, ఫిజికల్, సైకలాజికల్ హింసలకు గురవుతున్నట్లు గుర్తించారు.ఈ రోజుకి 49దేశాల్లో మహిళలు గృహహింస నుంచి రక్షించేందుకు చట్టాలే లేవు అంటే ఎంత పురుషాధిక్యత కొనసాగుతుందో మిలిగిన ప్రపంచం ప్రజానీకం అవగాహన చేసుకొనుట సముచితం. ప్రస్తుత పాలస్తీనా, అఫ్ఘానిస్థాన్, ఇరాన్, మహిళల పరిస్థితులు, సిరియాలో శరణార్థుల ఆక్రందనలు తాజా ఉదాహరణలు. 20 ఏళ్లలోపు 120 మిలియన్ల మహిళల్లో పదిలో ఒకటో వంతు సెక్స్, ఇతర లైంగిక చర్యల్లో బలవంతంగా పాల్గొనేటట్లు చేశారు. 30దేశాల్లో 200 మిలియన్ల 5-15 వయస్సు కలిగిన బాలికల జ్ఞానేంద్రియాలు కత్తిరించబడ్డాయి అని యునిసెఫ్ వంటి సంస్థలు చెబుతున్నాయి. ఎంత ఘోరం. ప్రపంచవ్యాప్తంగా చిన్నతనంలోనే వివాహాలు చేయడం వల్ల ప్రతి యేటా 22వేల మంది జీవితాలు ఛిద్రం అవుతున్నాయి. దక్షిణ ఆసియాలో రెండువేల మంది మరణిస్తున్నారు. పశ్చిమ, మధ్యఆఫ్రికాలో 9600 మంది బాలికలు బలైపోయారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస నిరోధించే విధంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1979,1999, 2008 వివిధ తీర్మానాలు చేసి, మహిళలకు కనీస రక్షణ, హక్కులు కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే 1981 నుంచి నవంబర్ 25వ తేదీన మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం జరుపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.ఈ ఆధునీకరణ ప్రపంచంలో అందరూ సమానమే అనే భావన అందరిలోనూ కలగాలి.సాటి మనిషిగా మహిళలను గౌరవించాలి. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని గ్రహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ తీసుకోవాలి.వారుచూసే పలు ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లు, చేసే స్నేహాలు పరిశీలన చేయాలి. నైతిక విలువలు, కుటుంబ సంబంధాలు తెలపాలి. ప్రభుత్వాలు కూడా మహిళలకు పలుచట్టాలు నిర్భయ, దిశ,దిశయాప్, షీటీం వంటివి ఏర్పాటుచేసి రక్షణ అందిస్తున్నాయి. బాలికల పాఠశాలలుఏర్పాటు చేస్తున్నాయి.మహిళలు కూడా ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. చదువు,ఉద్యోగం,ఉపాధి పొందుట ద్వారానే మహిళలు ఈ నవీన కాలంలో సమాజంలో సగౌరవంగా బతుకగలరు అనే భావన వచ్చినప్పుడే మహిళల సాధికారత కలసాకారం అవుతుంది. ●

# రాజస్థాన్‌లో పోలింగ్ నేడే

## మొత్తం 199 నియోజకవర్గాలకు ఒకే విడతలో ఎన్నికలు



**జైపూర్, నవంబర్ 24:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో గురువారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. గత నెలన్నర రోజులుగా హోరెత్తిన మైకులు మూతపడ్డాయి. రాజస్థాన్‌లో 200 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కరన్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ ఇటీవల మరణించారు. దీంతో మిగిలిన 199 నియోజవర్గాలకు ఒకే విడతగా శనివారం పోలింగ్ జరగనున్నది. దాదాపు 5.25 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీ లుగా ఉన్న అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి ప్రచారంతో హోరె త్తించాయి. ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృతంగా ప్రచారం చేపట్టా రు. తమ ప్రభుత్వ పని తీరు, పథకాలతో కాంగ్రెస్ ప్రచారం చేపట్టింది. ఇక రా ష్ట్రం లో మహిళలపై పెరిగిన నేరాలు, అవినీతి, పేపర్ లీకులను లక్ష్యంగా చేసుకుని కమలంపార్టీ పెద్దఎత్తున ప్రచారం చేసింది. రాజ స్థాన్‌లో 2018లో అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ వ్యవహారం మొదటి నుంచి కలహాల కాపురంగానే సాగింది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నది. సిఎం అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలట్ మధ్య విభేదాలు హస్తంపార్టీకి తలనొప్పిగా మారాయి. వీరిద్దరి వైరం పార్టీని దెబ్బకొట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు. ఇండియా కూటమిలోని ఆప్ వంటి పార్టీలు విడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇది కాంగ్రెస్ గెలుపోటములపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ తూట్లు పొడించింది. అయిదేండ్లు అధికారంలో ఉన్నా హామీల అమలులో హస్తం పార్టీ ఘోరంగా విఫలమైందని, ఏ ఒక్కదాన్ని సంపూర్ణంగా నెరవేర్చలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, యువతులకు ఉచిత విద్య, రూ.3,500 నిరోద్యగభృతి, రూపాయికే కిలో గోధుమలు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, ప్రతి పంచాయతీకి ఇంటర్నెట్ సదుపాయం తదితర హామీలిచ్చిన ఆ పార్టీ అమలులో చేతులెత్తేసింది. ఉచిత విద్యుత్ విషయం అటుంచితే గృహ వినియోగ విద్యుత్ బిల్లులను పెంచేసింది. రాష్ట్ర బిజెపి పూర్తిగా ప్రధాని మోదీ చరిష్మానే నమ్ముకొన్నది. ఇందుకు అనుగుణంగా ఆయన రాజస్థాన్‌లో పెద్దఎత్తున ప్రచార సభల్లో పాల్గొన్నారు. రోడ్‌షోలు చేపట్టారు. మరోవైపు పార్టీలో నెలకొన్న అసంతృప్తి బిజెపిని కలవరపరుస్తున్నది. మాజీ సిఎం వసుంధరరాజే వర్గీయులకు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆమె వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉన్నది. టికెట్ రాని పలువురు నేతలు, వారి అనుచరులు ఏకంగా పార్టీ కార్యాలయాలపైనే దాడులు చేశారు. కొన్ని చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ ఇవ్వడంపై నిరసనలు వ్యక్తం చేశారు.



## ఏడేళ్ల తర్వాత తండ్రిని కలుసుకున్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికన్ బిజినెస్ టైకూన్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కరలేదు. ప్రముఖ మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ (ఎక్స్)ను కొనుగోలు చేసినప్పటి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఏం చేసినా సంచలనంగానే మారుతోంది. ఈ క్రమంలో మస్క్‌కు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అదేంటంటే మస్క్ చాలా ఏళ్ల తర్వాత తన తండ్రిని కలుసుకున్నాడట. ఎలన్ మస్క్‌కు తన తండ్రి ఎరోల్ మస్క్‌తో విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. తండ్రంటే మస్క్‌కు ఇష్టం ఉండదు. 'మా నాన్న దుర్మార్గానికి ప్రతిరూపం. ఒక మనిషి ఎంత దారుణానికి ఒడిగట్టగలడో, అంతా తను చేయగలడు' అని ఓ సందర్భంలో మస్క్ భారంగా వెల్లడించాడు. అయితే, చాలా యేళ్ల తర్వాత తాజాగా మస్క్ తన తండ్రిని కలుసుకోవడం విశేషం. టెక్సాస్‌లోని బోకా చికాలో మస్క్ తన తండ్రిని కలుసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మస్క్ తన తండ్రి ఎరోల్ మస్క్‌ను కలుసుకోవడం ఇదే మొదటిసారని తెలిపింది. చివరిసారిగా మస్క్ తన తండ్రిని 2016లో కలుసుకున్నట్లు తెలిపింది. మరోవైపు తండ్రీకొడుకులు చాలా యేళ్ల తర్వాత కలుసుకోవడంతో కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈసమావేశంలో ఇద్దరూ తమ సమయాన్ని సరదాగా గడిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇద్దరు పక్కపక్కనే కూర్చొని మధ్యాహ్న భోజనం చేసినట్లు వివరించింది.

## ఎనిమిది మంది భారతీయులకు మరణశిక్ష కేసు..

# భారత్ అప్పీల్‌ను స్వీకరించిన ఖతార్ కోర్టు



**దోహా, నవంబరు 24:** గూఢచర్యం ఆరోపణలపై కొన్ని నెలలుగా ఖతార్ నిర్బంధంలో ఉన్న భారత్‌కు చెందిన ఎనిమిది నౌకాదళ మాజీ అధికారులకు అక్కడి కోర్టు ఇటీవల మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాల్ చేస్తూ భారత ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను విచారించేందుకు తాజాగా ఖతార్ కోర్టు అంగీకరించింది. అప్పీల్‌ను పరిశీలిస్తున్నామని, త్వరలో దీనిపై విచారణ ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న అభియోగాలపై ప్రైవేటు భద్రతా సంస్థ అల్ దహ్రాలో పనిచేస్తున్న 8 మంది భారత నౌకాదళ మాజీ అధికారులను గతేడాది ఆగస్టులో అక్కడి నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నారంటూ వారిపై అభియోగాలు మోపినట్లు అక్కడి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అల్-జజీరా పత్రిక వెల్లడించింది. ఈ క్రమంలోనే ఎనిమిది మంది భారతీయులకు అక్కడి న్యాయస్థానం అక్టోబరు చివరి వారంలో మరణశిక్ష విధించింది. దీనిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం.. అత్యంత ప్రాముఖ్యత గల ఈ కేసుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. దానిలో భాగంగానే కొద్దిరోజుల క్రితం ఖతార్‌లో అప్పీల్ దాఖలు చేసింది. వారి విడుదలకు అవసరమైన చట్టపరమైన మార్గాలపై మన విదేశాంగ శాఖ దృష్టి సారించినట్లు చెప్పింది. వాస్తవానికి మన నౌకాదళ మాజీ అధికారులను రక్షించుకోవడానికి పరిమిత మార్గాలున్నాయి. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకోవడం వీటిల్లో ఒకటి. ప్రస్తుతం విదేశాంగ శాఖ, న్యాయనిపుణులు దీనిపైనే పనిచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ న్యాయస్థానంలో పోరాటం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే ఇది చివరి మార్గంగా ఎంచుకోవచ్చనే వాదనలున్నాయి. పాక్‌లో చిక్కుకుపోయిన కుల్‌భూషణ్ జాదవ్ కేసులో భారత్ ఈ మార్గంలోనే పోరాడింది. ఇక దౌత్యమార్గం అన్నిటికంటే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన దేశ ఉన్నత నాయకత్వం ఖతార్ పాలకుడి వద్ద ఈ కేసును ప్రస్తావించి క్షమాభిక్ష ఇప్పించడం ప్రధానమైంది. రంజాన్, ఖతార్ నేషనల్ డే (డిసెంబరు 18) వంటి ప్రత్యేక రోజుల్లో ఆ దేశ పాలకుడు వివిధ కేసుల్లో నిందితులకు శిక్ష తగ్గింపు, క్షమాభిక్ష వంటివి చేస్తుంటారు. ఖతార్‌లో విదేశీయులకు అధికంగా మృత్యుదండన విధిస్తున్నట్లు గత యేడాది ఓ సర్వేవెల్లడించింది కూడా. 2016-21 మధ్యలో 21మందికి ఈ శిక్ష విధించగా వారిలో హత్యలు, మాదకద్రవ్యాల కేసుల్లో అరెస్టయిన 18 మంది విదేశీయులున్నారు.

# టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతాసిద్ధం

### సొరంగం నుండి కార్మికులను బయటకు రప్పించే పైప్ ఏర్పాటు

### రోలింగ్ స్ట్రెచర్లను రెడీగా ఉంచిన అధికారులు



**డెహ్రాడూన్, నవంబర్24:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో సిల్క్యారా సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసే పనులు నేటితో చివరి రోజుకు చేరుకున్నాయి. ఈ కూలీలందరినీ తరలించేందుకు ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెస్క్యూ పైపు కార్మికుల వద్దకు చేరిన వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తుంది. ఇందుకోసం రోలింగ్ స్ట్రెచర్లను కూడా సిద్ధంగా ఉంచామని, వాటిపై కార్మికులను సురక్షితంగా తరలిస్తామన్నారు. కార్మికులంతా ఆరోగ్యంగా ఉన్నారని నోడల్ అధికారి నీరజ్‌ఖైర్వాల్ తెలిపారు. మానసిక ఆరోగ్య నిపుణులు అతనితో నిరంతరం టచ్‌లో ఉన్నారు. 41 అంబులెన్స్‌లను బయట సిద్ధంగా ఉంచారు. కార్మికులను తరలించిన వెంటనే గ్రీన్ కారిడార్ ద్వారా నేరుగా ఆసుపత్రికి తరలిస్తారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు 80 సెంటీమీటర్ల వ్యాసార్థంలో రెస్క్యూ పైపును అందించారు. చివరి పైపును అమర్చే పనులు చివరి దశలో ఉన్నాయని ఖైర్వాల్ తెలిపారు. దీని తరువాత పైప్ ద్వారా కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తారు. 21 మంది సభ్యులతో కూడిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం బయట మోహరించబడుతుంది. బయటకు వచ్చిన కార్మికులకు ఆక్సిజన్ ప్యాక్ మాస్క్, రోలింగ్ స్ట్రెచర్ ఉంది. ముందుగా రెస్క్యూ పైపును ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందం శుభ్రపరుస్తుంది. అందులో మట్టి, రాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులను బయటకు తీయడానికి రెస్క్యూ పైపు సరిపోతుందని ఎన్‌డిఆర్ఎఫ్ డిజి అతుల్ కర్వాల్ తెలిపారు. టీమ్ కూడా రిహార్సల్ చేసిందన్నారు. యంత్రంతో మొత్తం 60 మీటర్ల సొరంగం వేయాల్సి ఉంది. ఇది మరింత స్థలాన్ని పొందడానికి సహాయపడుతుంది. చాలా వరకు పనులు జరిగాయి. కేవలం ఆరు మీటర్ల పొడవునా స్టీల్ పైప్ వేయాల్సి ఉంది. కార్మికులను రోలింగ్ స్ట్రెచర్‌పై పడుకోబెట్టి బయటి నుంచి తాడుతో లాగాల్సి వస్తుందని పిఎంవో మాజీ సలహాదారు భాస్కర్ ఖుల్బే అన్నారు.

కార్మికులను ఒక్కక్కరుగా బయటకు వస్తారు. కార్మికులందరినీ తరలించడానికి ఈ ప్రక్రియ కనీసం మూడు గంటల సమయం పడు తుంది. కార్మికులు 41 అంబులెన్స్‌లలో బయటకు రాగానే చిన్నాలీసౌర్‌లోని కమ్యూనిటీ సెంటర్‌లో 41 పడకలతో కూడిన ప్రత్యేక వార్డులో ఉంచుతారు. ఆరోగ్యం మరింత క్షీణించిన కార్మికులను రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలిస్తారు. సొరంగంలోని కార్మికులకు పైపును పంపిణీ చేయడానికి 46.8మీటర్ల తవ్వకం పని పూర్తయింది. తవ్వకాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసేందుకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు. సహాయక చర్యలు చివరి దశలో ఉన్నాయని ఎన్డీఆర్ఎఫ్ తెలిపింది. త్వరలోనే పనులు పూర్తి కాగలవు.

## అసోంలో 7.25 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

**దిస్పూర్, నవంబర్ 24:** అస్సాంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



గువాహటిలోని కటాహ్‌బారీ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు మత్తుమందు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని 7.25 కోట్ల విలువైన 29వేల యాబా ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని ముజక్కిర్ హుస్సెయిన్, సైఫుల్ ఇస్లాంగా గుర్తించారు. ఈ నెల 18న కరీంగంజ్‌లో రూ.50 లక్షల విలువైన మాదకద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. సర్గోల ప్రాంతంలో ఆటోలో తరలిస్తున్న 1060 కిలోల బరువున్న 96 వేల యాబా ట్యాబ్లెట్లను పోలీసులు గుర్తించారు. దీంతో వాటిని సీజ్ చేశారు.

## చైనాలో భారీగా న్యుమోనియా కేసులు..

### కొత్త వైరస్‌తో మనకు ముప్పు తక్కువే: కేంద్ర ఆరోగ్య శాఖ



**న్యూఢిల్లీ, నవంబరు 24:** చైనాలో వెలుగు చూస్తున్న శ్వాసకోశ సమస్యల కేసులపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. వాటి వల్ల మనకు ముప్పు తక్కువేనని వెల్లడిచింది. చైనాలో పాఠశాలలకు వెళ్తోన్న చిన్నారులు అంతుచిక్కని న్యుమోనియా లక్షణాల బారిన పడుతున్నారంటూ వచ్చిన కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. శ్వాసకోశ వ్యాధులు, ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాల నుంచి నుంచి మనకు ముప్పు తక్కువే ఉందని తెలిపింది. 'పిల్లల్లో శ్వాసకోశ అనారోగ్యానికి సంబంధించి సాధారణమైన కారణాలో కనిపించాయి. అంతుచిక్కని వ్యాధికారకాలు, అసాధారణ లక్షణాలు వెలుగులోకి రాలేదు. అలాగే ఎలాంటి అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని కేంద్ర ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అలాగే వైద్య సదుపాయాల పరంగా గణనీయమైన మార్పు ఉందని పేర్కొంది. కాగా, చైనాలో చిన్నారులు అంతుచిక్కని న్యుమోనియా లక్షణాల బారిన పడుతున్న తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా వ్యాధుల వ్యాప్తిని పరిశీలించే ప్రోమెడ్ సంస్థ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'దగ్గు లేకపోయినా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, శ్వాస సంబంధ ఇబ్బందులు, జ్వరం వంటి లక్షణాలతో చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. దీంతో అంతుచిక్కని న్యుమోనియా రకం వ్యాప్తి చెంద కుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కా లికంగా మూసివేశాయి' అని పేర్కొంది. చైనా వైద్య వర్గాలు వెల్లడించిన వివరాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) వెల్లడించింది.

అయితే, ఈ లక్షణాల వెనక అంతుచిక్కని, కొత్త వ్యాధికారకాలు ఏవీ లేవని, ఇప్పటికే వెలుగులో ఉన్న వ్యాధికారకాల వల్లే శ్వాసకోశ కేసుల్లో సాధారణ పెరుగుదల ఉందని చైనా నుంచి స్పందన వచ్చినట్లు తెలిపింది. అయితే చైనా ఈ న్యుమోనియా కేసులపై బహిరంగంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అలాగే ఆ దేశానికి వెళ్లే ప్రయాణికుల విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి ప్రత్యేక హెచ్చరికలు చేయలేదు.

# అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ

### విడుదల కానున్న 13 మంది బందీలు

**జెరూసలేం, నవంబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ మొదలైంది. శుక్రవారం ఉదయం నుంచి రెండు వర్గాల మధ్య కుదిరిన సంధి అమల్లోకి వచ్చింది. సాయంత్రానికి బందీల మార్పిడి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ఖతార్ ప్రభుత్వంవివరాలు వెల్లడించింది. బందీల విడుదల, కాల్పుల విరమణ కోసం కొంతకాలంగా అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించడంతో నాలుగురోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఆ ఒప్పందం శుక్రవారం ఉదయం నుంచి అమలులోకి వచ్చింది. ఇందుకు ప్రతిగా తన చెరలో ఉన్న 240 మంది బందీల్లో 50 మందిని హమాస్ విడిచిపెట్టనున్నది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదల చేస్తుందని గతంలో ఖతార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంతో గాజాకు మరింత మానవతా సాయం అందించేందుకు వీలు కలుగ నున్నది. ఇదిలా ఉంటే శుక్రవారం హమాస్ 13 మందిని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ బందీల పేర్ల జాబితా ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రభుత్వం వద్దఉంది. ఈ క్రమంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం సమాచా రం ఇచ్చింది. అదే సమయంలో ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలు కూడావిడుదల కానున్నారని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడిం చారు. అయితే ఎంతమంది విడుదల చేస్తున్నారనన్న దానిపై స్పష్టత లేదు.

**ఒప్పందం ప్రారంభమైన నిమిషా ల్లోనే వైమానిక దాడి సైరన్లు:** శుక్రవారం ఉదయం గాజాకు సమీ పం లోని రెండు గ్రామాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడి సైరన్లు మోగాయి. హమాస్ ఉగ్ర వాదులు రాకెట్ దాడి చేయొచ్చని హెచ్చరించింది. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన నిమిషాల వ్యవధి లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే, ఇజ్రాయెల్ హెచ్చరించినట్లుగా రాకెట్ దాడి జరిగిందా?లేదా? అనేది తెలియాల్సి ఉంది.


**BEFORE THE COURT OF HONORABLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT HYDERABAD**

O.A NO: 416 of 2023

**INDIAN OVERSEAS BANK** a Banking Company Incorporated under the Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act-Act V of 1970 Having its Corporate Office at 763, Anna Salai Chennai 600002 and a Branch among other places at Off address: Secunderabad Branch: 1-7-79/A&B 1-7-95 to 111, Legend Crystal, Mandalay Lane, P.G. Road, Secunderabad-500003 ........APPLICANT

And

**1.M/S AKHIL TOOLS PRIVATE LIMITED** H.No: 4-230, **GEETA** Nagar, Balanagar, Hyderabad Telangana 500011 rep by its Directors: **2. Smt. SIVALANKA DURGA VARDHANI W/o Sivalanka Uma Maheshar Rao** D.No: 1-1-417/1, Plot No:26, RBI Colony, Saroor Nagar Ranga Reddy 3. Smt. VISLAWATH SUGUNA W/o Vishanath Raju Naik D.No: 8-2-684/102/49, Road No:12, NBT Nagar Khairatabad Hyderabad ..... **DEFENDENTS**

Please take notice that the applicant has filed the above O.A for recovery of money. The above said case is posted to 29-12-2023 at 10.30 A.M. in the above Court. The Defendants may approach this Honorable Court with valid documents either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT//

**MRS GOPAL Advocate OFF : H.No.8-3-167/A/29, Vikaspuri colony, near A.G's colony , Hyderabad-500038**
**Mobile; 7396970010, 8790145150,**
**E-mail: satyagopal.1972@gmail.com**



JM FINANCIAL HOME LOANS

**JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534
కార్పొరేట్ కార్యాలయం: 3వ అంతస్తు, బిల్డింగ్ B, A-వింగ్, సృష్టిష్ IT పార్క్, ప్లాట్ నం. 68-E OFF దత్తాపాద రోడ్ బోరివలి ఈస్ట్, ముంబై-400 066

**డిమాండ్ ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద.

రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు చట్టం క్రింద **JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్** (JMFHLL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఆయా నోటీసు తేదీల నుండి 60 రోజులలోగా ఆయా డిమాండు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు దిగువ లిస్టెడ్ (ఆబ్లిగేటర్స్ ఒకరు లేదా కలిపి రిఫరు చేయబడును)/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/ హామీదారులకు పిలుపునిస్తూ దిగువ పేర్కొన్న తేదీలలో ఇప్పటికే వివరమైన డిమాండు నోటీసును జారీ చేసినారు. రిజిస్టర్ పోస్ట్ A.D ద్వారా సదరు నోటీసుల కాపీలు సర్వ్ చేయబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉండును మరియు సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, సాధారణ పనివేళల్లో ఏదైనా పని రోజున దిగువ సంతకందారు నుండి ఆయా కాపీలను అవసరమైనచో సేకరించు కొనవచ్చును.

పై విషయమై మరొకసారి సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులకు ఇందుమూలముగా సూచించునది ఏమనగా సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా నిర్వహించబడిన ఇతర డాక్యుమెంట్లు/రైటింగ్స్ మరియు రుణ అగ్రిమెంటుతో చదువబడే రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు దిగువ పేర్కొన్న ఆయా తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు ఆయా వారి పేర్ల ఎదురుగా దిగువ సూచించిన మొత్తం, ఆయా నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా JMFHLL కి చెల్లించవలెను. రుణ చెల్లింపు బకాయి కొరకు సెక్యూరిటీగా, సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా JMFHLL కి దిగువ సెక్యూర్డ్ ఆస్తులు తనఖా పెట్టబడినవి.

| రుణఅకౌంట్ నంబరు | రుణగ్రహీత/సహరుణగ్రహీత /హామీదారుల పేరు | రావలసిన బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేది |
|---|---|---|---|
| HHYD 21000018522 | 1. శ్రీమతి. పి.పద్మ<br>2. శ్రీ పి.వేద వికాస్ | మొత్తం రావలసిన బకాయి: రూ. 27,75,017/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల డెబ్బైఅయిదు వేల, మరియు పదిహేడు మాత్రమే) 17-అక్టోబర్-23 నాటికి | 13(2) నోటీసు తేదీ: 17-అక్టోబరు-23, NPA యొక్క తేది : 04-అక్టోబరు-23 |

సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టిన ఆస్తుల వివరణ :
సికింద్రాబాద్, పార్సిగుట్ట, న్యూఅశోక్‌నగర్ వద్ద వున్న సర్వే నం.45లో ఫ్లాట్ నెం.224పై RCC పై కప్పు ఒక్కొక్క అంతస్తు మొత్తం 900 చ.అడుగులు యొక్క 450 చ.అడుగులు బిల్ట్ అప్ ఏరియాతో 50 చ.గజాలు లేదా 41.80 చ.మీటర్లు విస్తీర్ణం, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగివున్న, మునిసిపల్ నం.11-3-493/ఏ1),(పాత నం.11-3-493/ఎ),(PTIN నం.1291111195) కలిగివున్న ఆ ఇల్లు మొత్తం అంతా. సరిహద్దులు: తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం: సందు పొరుగువారి ఇల్లు, పొరుగువారి ఇల్లు, పొరుగువారి ఇల్లు.

★ రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన్న తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా JMFHLL కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై JMFHLL ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.

JMFHLL యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/స్థిరాస్తులను బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా పెనాల్టీ లేదా/మరియు ఇంప్రిజన్‌మెంట్ విధించు అవకాశంకలదు.

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 25-11-2023

సం/- అధీకృత అధికారి
JM ఫైనాన్షియల్ హోమ్‌లోన్స్ లిమిటెడ్ తరఫున





## ముంబయి ఎయిర్‌పోర్ట్‌కు బెదరింపు మెయిల్, మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్!

**ముంబయి, నవంబర్ 24:** మహారాష్ట్రలోని ముంబయి విమానాశ్రయానికి బెదిరింపు మెయిల్ రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. వచ్చే 48 గంటల్లో ఒక మిలియన్ డాలర్లు బిట్‌కాయిన్ల రూపంలో చెల్లించకపోతే విమానాశ్రయంలోని టర్మినల్ నెం.2 పేల్చేస్తామని ఆగంతకులు బెదిరించారు. ఈ మేరకు ఎయిర్‌పోర్టు ఫీడ్‌బ్యాక్‌కు గురువారం మెయిల్ పంపించారు. 24 గంటల తరు వాత మరో మెయిల్ పంపిస్తామని కూడా నిందితులు తెలిపారు. దీంతో విమానాశ్రయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్‌అంబానీకి కూడా ఇటీవల బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. రూ.20కోట్లు ఇవ్వకపోతే అంబానీని హత్య చేస్తానంటూ ఓవ్యక్తి మెయిల్‌పంపించాడు. ఆతరువాత రూ.200 కోట్లు, రూ.400 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తెలంగాణకు చెందిన ఓ యువకుడిని అరెస్టు చేశారు.




# 3న కెసిఆర్ మళ్లీ సిఎం ఖాయం

## రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసి తీరుతాం

## కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంటు వస్తుంది

## నంగునూర్ బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు



నంగునూర్ భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో తనతోపాటు పక్కనే ఉన్న హుస్నాబాద్, జనగామ, మానకొండూరు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే కెసిఆర్ సిఎంగా ఉంటారు..కెసిఆర్ గెలిస్తేనే మనంతా సల్లంగా ఉంటామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన భారీ రోడ్ షోలో ఆయన పాల్గొని అనంతరం నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు. పక్కనే ఉన్న అయా నియోజకవర్గాలలో సైతం బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులో నంగునూర్ మండల ప్రజల పాత్ర ఉండాలన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంటు వస్తుంది ఉన్న పథకాలు ఊడిపోతాయన్నారు.

రిస్కు వద్దును కుంటే కారుకే ఓటు వేయాలన్నారు. కెసిఆర్ వస్తేనే మళ్లి అభివృద్ధి జరుగుతుంది..సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సిద్ధిపేటలో వెయ్యి పడకల అసుపత్రి నిర్మించుకున్నాం..అన్ని రకాల మంచి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సిద్దిపేట చదువులకు నిలయంగా మారిందన్నారు. సిద్దిపేటకు అనేక రకాల చదువులను తెచ్చుకున్నాం. నర్మెటలో మూడు వందల కోట్లతో అయిల్‌ఫామ్ కార్మగారం తెచ్చుకున్నామన్నారు. మీరు అంతా నా కుటుంబ సభ్యులుగా భావించి పని చేస్తున్నానని తెలిపారు. నంగునూర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. మూడో తేదీ తర్వాత సిఎం కెసిఆర్ అవుతుండు ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేసి తీరుతమన్నారు. ఇండ్ల స్థలాలు, ఇల్లు కట్టుకోవాల్సి న అవసరం ఉందని పేదలందరికీ ఇండ్లు కట్టి ఇస్తానని తెలిపారు. సిద్దిపేట అంటే గౌరవం ప్రత్యేక ఉందన్నారు. నేను ఏమి చేశానో మీకు తెలుసునని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో మొత్తం కరువే ఉండేదని నేడు సిఎం కెసిఆర్ పాలనలో కరువు పూర్తిగా పోయిందన్నారు. కాంగ్రెస్ వస్తే అన్ని సమస్యలే వస్తాయి. ప్రజలే నా దేవుళ్లు, ప్రజలే నాకుటుంబ సభ్యులుగా భావించి సేవ చేశానని తెలిపారు. రోడ్లను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు.
బిఆర్ఎస్ కొత్త మ్యానిఫెస్టో ఎంతో గొప్పగా ఉంది ప్రజలకు వివరించా లన్నారు. సభలో ప్రజాప్రతినిధులు అరుణదేవి, ఉమా, జాప శ్రీకాంత్‌రెడ్డి, మల్లయ్య, సారయ్య, లింగంగౌడ్, రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీకి చెందిన పలువురు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

# రాష్ట్రంలో మరో రెండురోజులు వర్షాలు

## అత్యధికంగా దామరచర్లలో 27.5 మి.మీ. నమోదు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరు ములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపింది. తూర్పు, ఆగ్నేయ దిశల నుండి తెలంగాణ వైపునకు గాలు లు వీస్తున్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ప్రజలకు అధికారులు సూచిం చారు. వర్షాల దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో చెట్లు కింద ఉండకూడదని, ఇళ్ల నుండి బయటకు రాకూడదని హెచ్చరిం చారు. కాగా గత 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 0.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్య ధికంగా నల్లగొండ జిల్లా దామరచర్లలో 27.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డ యింది. అలాగే తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో 15.9 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 10.2 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 5 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 2.3 మిల్లీ మీటర్లు, సిద్ధిపేట్‌లో 3.6 మిల్లీ మీటర్లు, జనగామలో 7.1 మిల్లీమీటర్లు, భువనగిరిలో 12.9 మిల్లీమీటర్లు, హైదరా బాద్‌లో 14 మిల్లీమీటర్లు, రంగారెడ్డిలో 7.6 మిల్లీమీటర్లు, నల్లగొండలో 4 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 11.6 మిల్లీమీటర్లు, ఖమ్మం జిల్లాలో 8.7 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# రూ.2,182 కోట్ల డివిడెండ్ చెల్లించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2,182 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెండ్‌ను చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మర్ పవర్ ప్లాంట్ (ఎన్టీపీసీ) ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం తెలి పిన వివరాల ప్రకారం.. 2023-24 సంవత్సరానికి సంబంధించి మొదటి మధ్యంతర డివిడెండ్‌ను ఈ నెల 23న విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 22.50 శాతం అని పేర్కొంది. తన పెట్టుబడి దారులకు స్థిరమైన రాబడిని అందించడంలో దాని అంకితభావాన్ని నొక్కి చెబుతూ డివిడెండ్‌లను చెల్లించడం ఇది వరు సగా 31వ సంవత్సరమని తెలియచేసింది. భారతీయ ఇంధన రంగంలో కీలకమైన విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉండటమే కాకుండా వ్యూహాత్మక కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా బలమైన ఆర్థిక, స్థిరమైన వృద్ధిరేటును సాధిస్తున్నట్లు పేర్కొంది.




సమావేశంలో మాట్లాడుతున్న యోగేంద్రయాదవ్, ఎన్.సుకుమార్, జాహిద్ ఖాద్రీ, కిరణ్‌కుమార్ తదితరులు

# రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారు

## బిఆర్ఎస్‌పై సామాన్యుల్లో తీవ్ర అసంతృప్తి

## భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ ప్రొ.యోగేంద్రయాదవ్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుం టున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని భారత్ జోడో అభియాన్ (పౌర సమాజ వేదిక) జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అ న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై సామాన్యులు అసం తృప్తితో ఉన్నారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం భారత్‌జోడో అభియాన్ సంస్థ ఆధ్వ ర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ ఎన్నికలు మార్పు కోసం పౌర సమా జం పిలుపు' అనే అంశంపై తెలంగాణ పీపుల్స్ జేఏసీ నేత విస్సా కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజల సమస్యలపై పనిచేస్తున్న ప్రజా సంఘాలు, ఉద్యమ నాయ కులు బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేయొద్దని టిపిజేసీ, జాగో తెలంగాణ, ముస్లిం జేఏసీ వంటి వేదిక ద్వారా ప్రజలను కోరుతున్నామన్నారు. 12 నియోజకవర్గాల్లో పర్యటించి విస్త్రతంగా ఓటర్లతో కలిసి మాట్లాడినట్లు తెలిపారు. తెలంగాణ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలకు కూడా టోన్‌సెట్ చేస్తాయని అత్యంత శక్తివంతంగా కనిపించే నాయకులు, ప్రభుత్వాలను కూడా సామాన్య ప్రజలు దించగలరని ఈ ఎన్నిక చూపిస్తుం దన్నారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి, బిజెపికి వేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్లే అన్న సందేశాన్ని తెలంగాణ ఓటర్లందరికీ ఇస్తున్నామన్నారు. దేశంలో సమావేశంలో భారత్‌జోడో అభియాన్ జాతీయ ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ ఎన్.సుకుమార్, పంకజ్ పుష్కర్, జాగో తెలంగాణ నేత జాహిద్ ఖాద్రీ, అడ్వకేట్ జెఎసి నేత బివి శేషగిరి, ఆలిండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిది

- తెలంగాణ వచ్చాక అభివృద్ధిని చూడండి
- మంచిర్యాల జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్



శుక్రవారం ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శుక్రవారం మంచిర్యాల జిల్లాలో జరిగిన ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చాక అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అనేక పార్టీలు, వ్యక్తులు వస్తూ ఉంటారని, పార్టీల పరిస్థితిని,వ్యక్తుల గురించి పూర్తిగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిందని, తమ తల రాతలను మార్చేది ఓటేనని అది ఏదో సరదా కోసం వేసేది కాదని అన్ని ఆలోచించి, అభివృద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, ఏ పార్టీని గెలుపించాలో లాభనష్టాలు చర్చించి ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని అన్నారు. పార్టీలు ప్రజల గురించి ఆలోచించి నప్పుడు మాత్రమే తమకు న్యాయం జరుగు తుందని అన్నారు. 50సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించాందని ఈ కాలంలో ప్రజా సంక్షేమమం ఎలా ఉండేదో ప్రజలకు తెలుసనని అన్నారు. కరెంటు సిరగా ఉండేదికాదని రైతుల పంటలకు సరిగా నీరులేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. రైతు భీమా లేదని, కానీ నేడు రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే మంచిర్యాల జిల్లా ఏర్పాటు అయి ఉండేదా అని అన్నారు. మంచి ర్యాల జిల్లా ఏర్పడ దానికి ముఖ్య కారణ మని మీ ఎమ్మెల్యే జిల్లా నాయ కుల కృషేనని అన్నారు. ఆదిలాబాద్ దట్టమైన అడవి ప్రాంతం కావున అది ఎలాగో జిల్లాగానే ఉంది కాబట్టి మంచిర్యాల, నిర్మల్, ఆసిపాబాద్ నాలుగు జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉమ్మడి ఆదిలాబాద్‌లో నాలుగు జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆడపడుచులు ప్రసవం కోసం ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగే వృధా ప్రయాస తప్పిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వస్తువులు కల్పించామని ఆడపల్లి పుడితే 13000, మగపిల్లాడు పుడితే 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి ఎలాంటి కష్టం కలగకుండా అంబులెన్స్‌లో ఇంటి వద్దకు సుఖంగా చేరేలా చూస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు 3గంటలు మాత్రమే కరెంటు ఇస్తాననడం వారి విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. రైతుల కష్టాలు తీర్చడం కోసమే ధరణి పోర్టలన ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి ఆక్రమాలు జరుగకుండా, రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రతిధి, నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. పది సంవత్సరాల పానలో కరువులేదు, మత కల్లోలాలు లేవు, శాంతియుతంగా పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎలాంటి పాలనను అందించారో ప్రజలు గమినిస్తారని అన్నారు. సమాజంలో దళితులు ఆణచివేతకు గురవుతూనే వచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలకులుదళితుల గురించి పట్టించుకుని ఉంటే ఈ దమనీయ పరిస్థితి ఉండేది కాదని, బిఆర్ఎస్ దళితులను అన్ని వధాల ఆదుకునేందుకు ముందుకు వస్తున్నామనానరు. సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ హాయంలో పెన్షన్ 200 ఉంటే ఇప్పుడు 2000 అయిందన్నారు. ప్రతి వారి గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు 24గంటల పాటు కరెంటు పోకుండా సాగుకు నీరందించే విధంగా చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్‌తోనే సింగరేణికి మనుగడ

## గోదావరిఖని సభలో సిఎం కెసిఆర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి సిరిలొలికించే సింగరేణి బొగ్గు గనులు కొంగు బంగారంలా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. శుక్రవారం నాడు గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరేణి కాలరీస్ సంస్థ వేలాది మంది కార్మికులతో విజయవంతంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు వెనుకంజ వేయలేదని ఆయన అన్నారు.
సింగరేణి కార్మికులకు ఈ మధ్యనే లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ ఒక వెయ్యి కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు సిఎం కేసిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో సింగరేణి బొగ్గు గనులు నష్టాల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన ఈ పదేళ్ల కాలంలో సింగరేణి కార్మికులకు తిరిగి రావనుకున్న వారసత్వ ఉద్యోగాలు మరో రూపంలో సాధించామని ఆయన తెలిపారు. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధర చేసి దాదాపుగా 15వేల మంది యువకులకు కొత్త ఉద్యోగావకాశాలు బిఆర్ఎస్ పార్టీ, టిబిజికెఎస్ సంఘం సాధించిందని సిఎం వివరించారు. సింగరేణి కార్మికులు ఇతర అలవెన్సులపై వస్తున్న ఆదాయం పన్ను మినహాయింపు చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు సిఎం మందమర్రి సభలో జరిగిన సభలో కూడా ఈ విషయం ప్రకటించారు. సింగరేణి కార్మికుల పక్షాన తాను ఉన్నానని తెలిపారు. అంతకు ముందు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు.

# రేవంత్ సమక్షంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కాంగ్రెస్‌లో చేరిక



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం

**హైదరాబాద్/ఇటిక్యాల, నవంబరు 24, ప్రభాత వార్త:** బిఆర్ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు.
సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ టిక్కెట్ల జాబితాలో ఆయన పేరు మొదట ఖరారు అయినప్పటికీ, చివరిక్షణంలో ఆయనకు బిఆర్ఎస్ అధిష్ఠానం బి ఫామ్ ఇవ్వలేదు. దీంతో ఆయన బిఆర్ఎస్‌కు దూరమయ్యారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచిన ఆయన బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

### ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం: మల్లు రవి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లో అమలు చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నయంగా కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధమైనారు. దేశానికి కాంగ్రెస్ స్వతంత్ర్యం తీసుకొచ్చింది. తెలంగాణ స్వప్నంసాకరంచేసింది సోనియా గాంధీ మాత్రమే అని ప్రజలు భావిస్తున్నారు.
రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు మధ్య పోరు జరుగుతోందని ఆయన భాష్యం చెప్పారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

### కెసిఆర్ పెద్దదొంగ, కెటిఆర్ చిన్నదొంగ : ఎఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్

తండ్రీకొడుకులలో కెసిఆర్ పెద్ద దొంగ, కెటిఆర్ చిన్నదొంగ అని వీరిని ఎవ్వరు కాపాడలేరని ఏఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ను ప్రశాంత్ కిషోర్ కాదు దేవుడు వచ్చి కూడా కాపాడలేరు. తెలంగాణలో రానున్న ఎన్నికలల్లో బిఆర్ఎస్ కు ఓటమి తప్పదని ప్రశాంత్ కిషోర్ తెలిపాడని ఆయన చెప్పారు. తెలంగాణ మేధావులు సచివాలయంకు రానిముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పిస్తాం దళిత బంధు పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన అన్నారు.

## హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను అభ్యర్థులకు తెలపండి

### ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తుల చేసుకున్న వారి వివరాలు నియోజకవర్గంలో పోటీలో వుండే అభ్యర్థులకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ని రంజన్ కోరారు. హోమ్ ఓటింగ్‌లో ఓటు వేసేప్పుడు వీడియో చిత్రీకరణ చేయాలని కోరారు. ఓటు వేయకపోతే మీ పెన్షన్ ఆగి పోతుందని అధికార పార్టీ నేతలు వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 80సంవత్సరాలకు పైబడిన వృద్దులు,వికలాంగులు ఓటు వేయడం కోసం మీ దగ్గరకు వస్తున్నామని ముందుగా సమాచారం ఇవ్వాలని కోరారు. హోమ్ ఓటుపై కాంగ్రెస్ నేతలకు సమాచారం ఇవ్వడంలేదు. నాలుగు రోజుల్లో ప్రచారం ముగుస్తుంది ఓటర్ స్లిప్‌లు ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదు. బిఎల్‌వోలు 26 సాయంత్రం కూడా పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ స్లిప్‌లు అందుబాటులో వుంచాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన ఎన్నికల సంఘానికి శుక్రవారం విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఆడిట్ వారోత్సవాలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ విభాగం ఆధ్వర్యంలో ఆడిట్ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆడిట్ అండ్ అకౌంట్(ఎజి) కార్యాలయంలో వారోత్సవాల చివరి రోజు శుక్రవారం నాడు ముగిశాయి. అద్భుతమైన సంగీత ప్రదర్శనతో ముగింపు వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కమర్షియల్ ఆడిట్ విభాగం డైరక్టర్ జనరల్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ జెఎస్ కరాపే, (ఖాతాలు, హక్కులు), ప్రిన్సిపల్ డైరక్టర్ ఆఫ్ ఆడిట్ (సెంట్రల్) అనింద్యదాస్ గుప్తా, ప్రిన్సిపల్ డైరక్టర్ ఆఫ్ ఆడిట్ (దక్షిణ మధ్య రైల్వే) సుహాసిని గోత్మారేతో పాటు ఎం నాగేశ్వర్‌రెడ్డి, ప్రియాంక ఎల్ నాయక్




తదితర అధికారులు పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ప్రియాంక ఎల్ నాయక్ అతిథిలు, ఇతర అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత విభాగం హెచ్‌ఓడీలు పలువురు ప్రసంగించారు. ఆడిటింగ్, అకౌంటింగ్ గురించి సాధారణ ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించేందుకు ఈ వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆడిట్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అవార్డులు, బహుమతులు ప్రదానం చేశారు.

# కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్ నేతల బహిష్కరణ: చిన్నారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న సంజీవరెడ్డిని, ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్, జిల్లా పార్టీ నేతలు భార్గవ్ దేశ్‌పాండే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాతలను కాంగ్రెస్ నుంచి బహిష్కరించారు. ఈమేరకు శుక్రవారం పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ప్రకటన చేశారు. బహిష్కరించిన అభ్యర్థి, జిల్లా కాంగ్రెస్ నేతలకు పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహకరించకూడదని సూచిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు వద్ద 170 కిలోల గంజాయి స్వాధీనం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగ రెండు కార్లలో 170 కిలోల గంజాయిని తరలిస్తుండగ పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డులో గంజాయిని వాహనాల్లో కొందరు తరలిస్తున్నట్లు సమాచారం అందటంతో శామీర్‌పేట ఓఆర్ఆర్ టోల్‌గేట్ వద్ద రెండు కార్లను తనిఖీలు చేయగ గంజాయి పట్టుపబడినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఓఆర్ఆర్ రూట్‌లో రెండు కార్లలో గంజాయిని తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి పట్టుకోవటం జరిగిందన్నారు. బెలోనా కారులో, మారుతి స్విఫ్ట్‌కారులో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. ఓఆర్ఆర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగ ఉదయం 6గంటల సమయంలో ఒక బ్లూకలర్ మారుతి సుజికి , బెలోనా కారులో రెడ్‌కలర్ మారుత సుజికిలో వాటిలో తనిఖీలు చేయగ మొదటి కారులో ముగ్గురు ఎండి అయూబ్ షేక్ ముస్సా, సద్దాం హనీఫ్‌ఖాన్, సోహెల్ ఆహ్మద్ ఇస్తియాక్ మహారాష్ట్రకుచెందిన వారు అని, మరో కారులో సయ్యద్ రహీమ్ హైదరాబాద్ కార్లను తనిఖీ చేయగ ఓ కారులో 70ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు, సుమారు 140కిలోలు ఉంటుందని, మరో కారులో తనిఖీ చేయగ 15ప్యాకెట్లు ఉన్నట్లు సుమారు 30కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ రెండు కార్లలో సుమారు 170కిలోల గంజాయిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమానితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకున్న ఎస్ఐ, హోంగార్డు పట్టివేత

## మహిళ మిస్సింగ్ కేసు

### ఆసిఫాబాద్ జిల్లాలో ఎసిబి దాడులు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** మహిళ మిస్సింగ్ కేసులో అనుమానితుడుగా వున్న వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో నిందితుడుగా చేర్చకుండా వుండేందుకు 20 వేల రూపాయల లంచం తీసుకున్న ఎస్ఐతో పాటు అతని సహాయకుడుగా వున్న హోంగార్డును ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి పోలీసు స్టేషన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. ఎసిబి డిజి రవి గుప్తా దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వె ల్లడించారు. చింతలమానెపల్లిలోని దిమ్డా గ్రామంలో కొన్ని రోజుల క్రితం ఓ మహిళ కనిపించకుండా పోయింది. దీనిపై చింతలమానెపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు న మోదు కాగా ఈ కేసును ఎస్ఐ వెంకటేషం విచారిస్తున్నారు. ఈ కేసులో దిమ్డా గ్రామానికి చెందిన డోకె ప్రకాష్ అనుమానితుడుగా వున్నాడు. ఈ క్రమంలో ఎస్ఐ వెం కటేషం, ప్రకాష్‌ను పలుమార్లు విచారించి అతని సెల్‌ఫోన్‌ను కూడా జప్తు చేశారు. అయితే మహిళ కనిపించకుండా పోయిన ఉదంతంలో తన ప్రమేయం లేదని ప్రకాష్, ఎస్ఐ వెంకటేషంకు చెప్పినా అతను వినిపించుకోలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో నీపేరు లేకుండా వుండాలంటే 20 వేల రూపాయల లంచం ఇవ్వాలని, లేకుంటే జైలుకు వెళ్లాల్సి వుంటుందని ఎస్ఐ వెంకటేషం హెచ్చరించాడు. దీంతో ఈ విషయాన్నిబాధితుడు ప్రకాష్ నేరుగా జిల్లా ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. వారి సూచనల మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ప్రకాష్ 20 వేల రూపాయల లంచం సొమ్మును తీసుకుని పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ వెంకటేషంను కలువగా బయట తన సహాయకుడు హోంగార్డు అయిన జనార్ధన్ వున్నాడని, అతనికి ఇవ్వాలని చెప్పాడు. ఎస్ఐ వెంకటేషం సూచనల మేరకు బాధితుడు ప్రకాష్ 20 వేల రూపాయల లంచం సొమ్మును స్టేషన్ బయట వున్న హోంగార్డు జనార్ధన్‌కు ఇవ్వగా అతను ఈ నగదును జేబులో వేసుకున్నాడు. దీనిని కొంతదూరం నుంచి గమని స్తున్న ఎసిబి అధికారుల బృందం రెప్పపాటులో హోంగార్డు జనార్ధన్‌ను పట్టుకుని లంచం సొమ్ము 20 వేల రూపాయలను జప్తు చేసుకుని, అతన్ని విచా రించగా ఎస్ఐ వెంకటేషం ఆదేశాల మేరకే తాను డబ్బులు తీసుకున్నానని చెప్పాడు. దీని తరువాత వెంటనే స్టేషన్‌లో వున్న ఎస్ఐ వెంకటేషంను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. దీని తరువాత ఎస్ఐ వెంకటేషం, హోంగార్డు జనార్ధన్‌పై కేసు నమోదు చేసి కరీంనగర్ జిల్లా ఎసిబి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. కాగా సర్కారు కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే 1064 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి రవిగుప్తా కోరారు.

# హైదరాబాద్‌లో ఒలింపిక్ జరిగేలా ఏర్పాట్లు చేస్తాం

## రానున్న పదేళ్లలో 415 కిలోమీటర్లకు మెట్రో విస్తరణ

## ధరణిలో ఇబ్బందుల పరిష్కారం కోసం కమిటీ వేస్తాం

## రియల్ ఎస్టేట్ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి కెటిఆర్



శుక్రవారం హెచ్ఐసిసిలో క్రెడాయ్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, వ్యాపార వర్గాల సమ్మిట్‌లో మాట్లాడుతున్నమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** తెలంగాణపై అహంకారం కాదు... చచ్చేంత మమకారం ఉందని మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు అన్నారు. ప్రజలకు సంబంధం లేని అంశాలపై విపక్షాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం హెచ్ఐసిసిలో క్రెడాయ్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రతినిధులు,వ్యాపార వర్గాల సమ్మిట్‌లో కెటిఆర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 2030 వరకు హైదరాబాద్‌ను ఒలింపిక్ క్రీడలు జరిగేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ధరణిలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామన్నారు. 2014లోనే తెలంగాణలో మార్పు వచ్చిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదిన్నరేళ్లు అయిందని, అన్ని సంవత్సరాలలో కోవిడ్,ఎన్నికలు మినహా ఆరున్నరేళ్ల పాలన ప్రజల ముందుందన్నారు. 65 ఏళ్ల పాటు గత సిఎంలు పాలించిన పనితీరుతో కెసిఆర్ పనితీరును గమనించి రానున్న ఎన్నికల్లో ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రో రూరల్, ప్రో అర్బన్, ప్రో అగ్రికల్చర్,ప్రో బిజినెస్ అనే పంథాపై కెసిఆర్ పనిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అనుమానాలు వీడి ఐటీ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని, ఐటీ ఎగుమతులు పెరిగాయన్నారు. 2021-22 సంవత్సరానికిగాను ఐటీ ఎగుమతుల వల్ల రాష్ట్రానికి రూ.57వేల కోట్లు సమకూరాయని, వ్యవసాయ ఉత్పత్తులు పుంజుకున్నా యన్నారు. రాష్ట్ర సంపద పెరిగిందని, 2014లో వరి ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం 14వ స్థానంలో ఉండేదని, కానీ 2022లో 3.5 కోట్ల టన్నుల వరి పండించి మొదటి స్థానంలో ఉందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నామని కెటిఆర్ తెలిపారు. టిఎస్ఐపాస్ ద్వారా 27 వేల పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఏటా రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుతోందని వివరించారు. గతంలో క్రెడాయ్‌కు సంబంధించి కెసిఆర్ ఒకేరోజు ఏకంగా దాదాపు 6 జీవోలు విడుదల చేశారని, స్పష్టమైన ప్రభుత్వం ఏర్పాటు కాకపోతే అలాంటి అవకాశం ఉండదన్నారు. తిరిగి అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం ఏ పనులు చేస్తుందో కెటిఆర్ వివరించారు. 100 శాతం అక్షరాస్యత, అందరికీ ఇళ్లు అనే లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నామని, గతంలో హైదరాబాద్‌కు గుర్తుగా చార్మినార్ చూపించేవారని, కానీ ప్రస్తుతం ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌ను ఉపయోగిస్తున్నారని అందుకు క్రెడాయ్ ఎంతో సహకారం చేసిందన్నారు. 2047 వరకు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతుందని, అప్పటి వరకు రాష్ట్రంలో పూర్తి సుస్థిరాభివృద్ధి సాధించాలనే లక్ష్యం ఉందన్నారు. 2040 వరకు పూర్తి గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని, వేస్ట్ ఎనర్జి,వేస్ట్ వాటర్ ప్లాంట్లు పెంచాలని, వాహన,శబ్ద కాలుష్యం తగ్గించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌నున మరింత సురక్షితంగా ఉంచేందుకు కెమెరాల సంఖ్యను పెంచాలని, 24 గంటల నీటి వసతి కల్పించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రానున్న పదేళ్లలో 415 కిలోమీటర్లకు మెట్రో విస్తరించాలని, రాష్ట్రంలో ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ తీసుకురానున్నామన్నారు. అర్బన్ ఫ్లడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయనున్నామని, హైదరాబాద్ చుట్టూ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు.

# వరి కనీస మద్దతు ధర రూ.3,100 చేస్తాం

## ఐటి టవర్‌లో తొండలు గుడ్లు పెడుతున్నాయి

## బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులది భూకబ్జాల చరిత్ర

## కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌కుమార్



శుక్రవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, ప్రభాతవార్త:** పేదరికం తగ్గితే, తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా ఎందుకు మారిందో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ చేశారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రైతులకు యూరియా రెండు పంటలకు కలిపి ఏటా రూ.12వేల సబ్సిడీతో పాటు డీఏపీ, ఇతర ఎరువుల సబ్సిడీతో ఎకరానికి రూ.18వేల చెల్లిస్తుందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరాకు రూ.6వేలు బ్యాంకులో జమ చేస్తోందని తెలిపారు. మొత్తంగా రైతులకు మోడీ ప్రభుత్వం రూ.24వేలు సాయం చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం అన్ని సబ్సిడీలు కట్ చేసి, రైతు బంధు పేరుతో రూ.10వేలు మాత్రమే సాయం చేస్తోందన్నారు. మరి ఎవరు గొప్ప? అని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే వరికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.3100లు చెల్లిస్తామని ప్రకటించారు. మహిళలకు కట్టెల పొయ్యి బాధలు తప్పించేందుకు ఉచితంగా ఉజ్వల సిలిండర్లు ఇచ్చామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఏటా ఉచితంగా 4 సిలిండర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పి, ప్రజలకు వివరించి ఓట్లడగాలన్నారు. మంత్రి గంగుల కమలాకర్ అధికారంలోకి ఉండి ఏమి చేయలేక, నన్ను తిట్టడం, నాపై అవినీతి ఆరోపణలు చేయడమే పనిగా పట్టుకున్నారని ఆరోపించారు. నేను ఎంపిగా ఉండి కేంద్రం నుండి కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెస్తే కొబ్బరికాయలు కొట్టి తానే తెచ్చినట్లు గంగుల తన ఫోటోలు పెట్టుకుని ఫోజులు ఇచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ కరీంనగర్‌లో ఐటీ టవర్‌ను ప్రారంభించి పెద్దగా ప్రచారం చేసుకున్నాడని, తీరా చూస్తే ఒక్కరికి ఉద్యోగం రాలేదన్నారు. ఒక్క కొత్త ఐటీ కంపెనీ కరీంనగర్‌కు రాలేదను, అక్కడికి పోయి చూస్తే ఐటీ టవర్‌లో తొండలు గుడ్లు పెడుతున్నాయని ఎద్దేవా చేశారు. యాదవులకు గొర్లు ఇస్తామని ఒక్కొక్కరి దగ్గర రూ.46వేలు డిపాజిట్ చేయించుకుని గొర్లు ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ నేతలదని ఆయన ఆరోపించారు. చేనేత బంధు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చిన మోసం చేసిన దుర్మార్గుడు గంగుల అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల చరిత్రను ఒక్కసారి బేరీజు వేయండన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులది భూకబ్జాల చరిత్ర అని, వాళ్లపై ఉన్న కేసులన్నీ కబ్జాలు, ఫోర్జరీలు, అక్ర మ సంపాదన, ఐటీ కేసులే అని ఆరోపించారు. ఎన్నికలైపోగానే వాళ్ళిద్దరూ ఒక్కటై రాజీ చేసుకుంటారని చెప్పారు.నేను ప్రజల కోసం పోరాడితే నాపై 74 కేసులు పెట్టారని తెలిపారు. నేను ప్రజల తరపున ప్రశ్నిస్తుంటే నాపై అవినీతి ఆరోపణలుచేస్తున్నారని, అధికారంలో లేకుండా అవినీతి ఎట్లా సాధ్యమో ప్రజలు ఆలోచించాలన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే నిరుద్యోగం

## ఆటో యూనియన్ కార్మికులతో మంత్రి కెటిఆర్ ఆత్మీయ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** రాష్ట్రంలో నిరుద్యోగం అనేది కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉందని, పదవులు లేక నిరుద్యోగం ఎక్కువైందని ఆ పార్టీ వాళ్లు బాధపడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వస్తే ఆర్నెల్లకో ముఖ్యమంత్రి మారడం ఖాయమని, రాష్ట్రానికి పెట్టుబడులు రావడం అసాధ్యమని మంత్రి కెటిఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ కార్మికులతో కెటిఆర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కెటిఆర్... బిఆర్ఎస్ ప్రగతిని వివరిస్తూనే... కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆటో కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రగతి ఫలాలను వివరిస్తూనే... మళ్లీ అధికారంలోకి వస్తే మరింత ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆటో యూనియన్‌కు సంబంధించి భవనాన్ని హైదరాబాద్‌లో కట్టిస్తామని ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు రెండు పడక గదులు ఇళ్లు కట్టిస్తామని... అదే విధంగా ఆటోడ్రైవర్లకు గృహలక్ష్మీ పథకం వర్తింప చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

అభివృద్ధి పథంలో కొత్తపుంతలు తొక్కుతూ... తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలిచిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. మార్పు రావాలని కొంత మంది నాయకులు ఇక్కడ మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. 1.6 లక్షల ఉద్యోగాలు దేశంలో ఎక్కడైనా ఇచ్చి ఉంటే... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చూపించాలని సవాల్ చేశారు. రాష్ట్రమంతటా మార్పు కనిపిస్తోంది కానీ ప్రతిపక్ష నాయకులకు కనిపించడం లేదన్నారు.

### మనకూ డీప్‌ఫేక్ దెబ్బతగలొచ్చు అప్రమత్తంగా ఉండండి..

డీప్ ఫేక్ దెబ్బకు ప్రధాని నుంచి సెలబ్రిటీల వరకు అందరూ భయపడుతున్నారు. ఏదీ అసలో... ఏదీ నకిలో తెలియక జనం అయోమయానికి గురువుతున్నారు.

సెలబ్రిటీలు ఈ వీడియోలో ఉన్నది మేము కాదు మొర్రో అంటున్నారు. తాజాగా క్రికెట్ దేవుడు సచిన్ కుమార్తె సారా కూడా డీప్ ఫేక్ బాధితురాలైంది. ఆమె సైతం ఆ వీడియో,ఫోటోలు నావి కావంటూ పబ్లిక్ గా స్టేట్మెంట్ ఇచ్చేసింది. ఒకవైపు ఓటర్లతో నేరుగా ఇంటెరాక్షన్‌తో పాటు మరోవైపు సోషల్ మీడియాలోనూ నేతల 'ఆరోపణ-ప్రత్యారోపణల' జోరు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే డీప్ ఫేక్‌పై బిఆర్ఎస్ శ్రేణులు,సోషల్ మీడియా వారియర్స్‌ను మంత్రి కెటిఆర్ అప్రమత్తం చేశారు.

### ప్రగతి ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు,కార్యక్రమాల సమాహారంగా రూపొందించిన ప్రగతి ప్రస్థానం... ఎట్లుండే తెలంగాణ ఎట్లైంది' పుస్తకాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు,విధానాల ఫలితాలు తెలంగాణలోని గడప గడపకూ చేరాయని కెటిఆర్ అన్నారు.

# న్యాయాధికారులకు శుభవార్త

## వయో పరిమితి 61 వరకు పెంచేందుకు హైకోర్టుకు సుప్రీంకోర్టు అనుమతి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయాధికారులకు శుభవార్త...రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే న్యాయాధికారుల వయో పరిమితిని 61 సంవత్సరాలకు పెంచుకునేందుకు హైకోర్టుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులతో మున్సిఫ్ మెజిస్ట్రేట్‌లు,సబ్ జడ్జిలు, జిల్లా జడ్జిలు ఇతర న్యాయాధికారుల వేతనాలు పెరుగుతాయి. ఆదే విధంగా రెండో జ్యుడిషియల్ పే కమిషన్ (ఎస్ఎన్‌జేపిసి) సిఫార్సులకు అనుగుణంగా కింది స్థాయి న్యాయమూర్తులకు వేతనాలు ఇతర బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలితప్రాంతాల గవర్నర్‌లను ఆదేశించింది.

# బావమరిది ఫోన్‌పే ద్వారా లంచం వసూలు

## ఎసిబికి చిక్కిన సూర్యాపేట ఎసిటిఒ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** సర్కారీ విభాగాల అధికారులు లంచాల వసూళ్లలో కొత్త పంథాను ఎంచుకున్నారు. ఇప్పటి వరకు నేరుగా తీసుకోవడం, త మ సహాయకుల ద్వారా వసూలు చేయడం వంటివి చేయగా తాజాగా కొత్తగా తమ కుటుంబీకుల ఫోన్‌ల ద్వారా నగదు బదలాయించుకోసాగారు. ఇలాంటి నేరానికి పాల్పడ్డ సూర్యాపేట్ జిల్లా వాణిజ్య పన్నుల విభాగంలో సహాయ వాణిజ్య పన్నుల అధికారి (ఎసిటిఒ)గా వున్న మహమ్మద్ ఫసీయుద్దీన్‌పై ఎసిబి అధికారులు కేసు నమో దు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఎసిబి డిజి రవి గుప్తా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన దుబ్బాక కరుణాకర్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన లారీని సూర్యాపేట్‌లో ఎసిటిఒగా వున్న మహమ్మద్ ఫసీయుద్దీన్ ఏవేవో కారణాలు చెప్పి నిలిపి వేశాడు. ఈ లారీని వదిలేందుకు లారీ యజమాని కరుణాకర్ రెడ్డి ఎసిటిఒ ఫసీయుద్దీన్‌తో మాట్లాడగా తనకు 20 వేల రూపా యలు కావాలని డిమాండ్ చేశాడు. ఈ నగదును నీ డ్రైవర్ విష్ణు ఫోన్ (9010069611)నుంచి నా బావమరిది యూసుఫ్ ఫోన్ (నంబర్ 9949225351)కు ఫోన్ పే ద్వారా పంపాలని కోరాడు. దీంతో కరుణాకర్ రెడ్డి ఈ విషయాన్ని ఎసిబి అధికారులకు ఫిర్యాదు చే శాడు. ఇదే సమయంలో ఎసిబి అధికారుల సూచనల మేరకు ఫసీయుద్దీన్ చెప్పినట్లుగా తన డ్రైవర్ విష్ణు ఫోన్ ద్వారా అతని బావమరిది యూసుఫ్ ఫోన్‌కు ఫోన్ పే ద్వారా 20 వేల రూపాయల నగదు బదిలీ చేశాడు. ఈ వివరాల ఆధారంగా ఎసబి అధికారులు ఎసిటిఒ ఫసీయుద్దీన్ లంచం తీసుకున్నట్లు నిర్ధారించి అతనిపై శుక్రవా రం నాడు నల్లగొండ జిల్లా ఎసిబి విభాగంలో కేసు నమోదు చేశారు. ఈ కేసులో లంచం డబ్బును జప్తు చేసేందుకు ఎసిబి అధికారులు రంగంలో దిగారు.

# అవినీతిలో కెసిఆర్ నం.1

≫ వంతమై, అవినీతి లేని పాలన కావాలంటే బిజెపికి అధికారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. బిజెపిని గెలిపించుకుంటే బిసిని సిఎంను చేసి చూపిస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు ఎక్కువ సీట్లు కావాలని, రాజ్యాధికారంలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేసే బిసి సంఘాల నాయకులంతా ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి అండగా నిలబడి, బిజెపి అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించుకు రావాలని సూచించారు. తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కంటే రెట్టింపు సంఖ్యలో బిసి అభ్యర్థులకు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించామమని, వీరికి బిసి సంఘాల నాయకులు అండగా ఉండి గెలిపించుకోవాలన్నారు. బిజెపి కల్పించిన ఈ అవకాశంను తెలంగాణలోని బిసిలంతా పార్టీలకు అతీతంగా ఏకమై సీఎం పీఠంను కైవసం చేసుకోవాలన్నారు. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును పాస్ చేశామని, ఇప్పుడు మాదిగల రిజర్వేషన్ బిల్లును కూడా అమలు చేసి, వారి దశాబ్దాల కలను సాకారం చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఎంఐఎం నేత ఓవైసికి భయపడిపోతున్నారని, ముస్లీంల ఓట్లకు ఆశపడి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపలేకపోతున్నారని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే విమోచన దినంను ఘనంగా చేసి చేపిస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఓబిసిలందరికి రాజ్యాధికారంను కల్పించేందుకు బిజెపి సిద్దంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మీ దేవాలయం సురక్షితంగా ఉండాలంటే బిజెపికి అధికారం ఇచ్చి తీరాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా కమలం గుర్తుపై ఓట్లేసి బిజెపి అభ్యర్థులను భారీ మోజారిటీతో అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ ప్రధాని మోడీ నాయకత్వంకు అండగా నిలువాలని కోరారు. భారతదేశంను అన్ని రంగాలలో అగ్రదేశాల సరసన నిలబెడుతున్న మోడీ నాయకత్వంకు పట్టం కట్టాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని అమిత్‌షా పేర్కొన్నారు.

# ఎన్నికల సంఘం సోదాలు

≫జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిల నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళనకు దిగడంతో పాటు ఇం ట్లోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో గోయల్ ఇంటి వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ అక్రమ నగదు తరలింపు విషయంలో, డబ్బులు దాచివుంచిన అంశంలో పోలీసులతో పాటు ఎన్నికల సంఘం అధికారులు తీవ్రంగా వ్యవహరించసాగారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల దాడులు, సోదాలు చేసిన పోలీసులు 600 కోట్ల రూపాయల నగదు, నగలు, ఇతర విలువైన వస్తువులను జప్తు చేశారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో వుంటున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గో యల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచివుంచారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇదే సమయంలో ఇందులో నిజం వుందని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఎన్నికల సంఘం అధికారులు టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులతో కలిసి సర్చ్ వారంట్‌తో ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు. తనిఖీలు జరిగిన సమయంలో గోయల్ ఇంట్లోనే వుండగా ఆయన సమక్షంలోనే ఇంట్లోని అన్ని గదులను పోలీసులు సోదాచేశారు. ఓవైపు సోదాలు జరుగుతుండగానే మరోవైపు గోయల్ ఇంటి వద్ద వున్న ఓ కానిస్టేబుల్ ఇంట్లోకి వెళ్లి ఆకస్మికంగా బయటకు వచ్చి వాహనంపై వెళ్లిపోగా సదరు కానిస్టేబుల్‌ను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో పాటు కాంగ్రెస్ నాయకులు గోయల్ ఇంట్లోకి చొచ్చుకు పోయేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఇదే సమయంలో అక్కడికి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిలు అక్కడికి రావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారిగా నినాదాలు చేస్తూ పోలీసులపై తిరగబడ్డారు. దీంతో కాంగ్రెస్ నాయకులపై పోలీసులు లాఠీ ఛార్జి చేసి వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంగా అజారుద్దీన్, మల్లు రవిలు పోలీసుల లాఠీఛార్జిని ఖండించారు. పోలీసులు ఏక పక్షంగా బిఆర్ఎస్ పార్టీకి సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. ఎకె గోయల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు దాచివుంచిన మాట నిజమేనని, దీనిపై తమకు పక్కా సమాచారం వుండడంతోనే తాము ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. ఎన్నికల సంఘం అధికారుల తనిఖీ సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీ సుల ప్రవర్తన అనుమానాస్పదంగా వుందని వారు ఆరోపించారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు సివిల్ పోలీసులు కూడా ఎకె గోయల్ ఇంట్లోకి వెళ్లి వెంటనే వాహనాల్లో బయటకు వెళ్లడం వెనుక మతలబు ఏమిటనీ అజారుద్దీన్, మల్లు రవి ప్రశ్నించారు. ఒక్క ఎకె గోయల్ మాత్రమే కాకుండా అనేక మంది విశ్రాంత అధికారులను బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ నగదు తరలింపుకు వాడుకుంటున్నారని, దీనిపై తాము పోరాటం చేస్తుంటామని వారు తెలిపారు.

# ఖర్గే తెలంగాణను చూసి నేర్చుకోవాలి

## నారాయణఖేడ్ రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

**నారాయణఖేడ్, మనూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే నోరును అదుపులో పెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్రంను చూసి నేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని రహీమాన్ ఫంక్షన్ హాల్ నుంచి శివాజీచౌక్, బసవేశ్వర చౌక్, రాజీవ్‌చౌక్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో నారాయణఖేడ్ నియోజకవర్గ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డిలతో పాటు ఎంపీ బీబీపాటిల్, మాజీ ఎమ్మెల్యే న ఎం.విజయపాల్‌రెడ్డిలతోన కలిసి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం రాజీవ్‌చౌక్ వద్ద రోడ్‌షో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పక్కనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రైతులకు మూడు గంటల కరెంటు, తాగునీరు కూడా అందించలేని వారు తెలంగాణలో వచ్చి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. కర్ణాటకలో ఇచ్చిన గ్యారంటీలు సక్రమంగా అమలు చేయడం లేదు తెలంగాణలో ఆరు గ్యారెంటీలను ఇస్తామని చెప్పి తెలంగాణ ప్రజలకు మోసం చేసేందుకు వస్తున్నారని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ నారాయణఖేడ్ నియోజకవర్గానికి పక్కనే కర్ణాటక రాష్ట్రం ఉంది, అక్కడి పథకాలకు ఇక్కడి పథకాలకు నక్కకు నగలోకానికి తేడా ఉందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం మొత్తం ప్రశాంతంగా ఉందని ఎలాంటి గొడవలు, కర్ఫ్యూలు లేవని ఇది తమ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు నిదర్శమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న హయంలో గొడవలు కర్ఫ్యూలు ఉండేవని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా భరోసా సభకు పోటెత్తిన జనం

## జిల్లాలో 12 స్థానాలను కైవసం చేసుకుంటాం

## నకిరేకల్ సభకు హాజరైన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి



శుక్రవారం నకిరేకల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజా భరోసా సభలో పాల్గొన్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** నకిరేకల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజా భరోసా సభకు నకిరేకల్‌లో జనం పోటెత్తారు. నకిరేకల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా ఈ సభకు విచ్చేశారు.బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలన్న కృతనిశ్చయంతో బహిరంగ సభ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కారు. సభాప్రాంగణంలో మాత్రమే కాదు.నకిరేకల్ పురవీధులన్నీ కిటకిటలాడిపోయాయి. ఎక్కడచూసినా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. పాటలు,కోలాట నృత్యాలతో ర్యాలీలు కన్నుల పండువగా సాగాయి.అందరిలో ఒకటే కసి.. కేసీఆర్ దుర్మార్గపు కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి. జనహృదయ నేత వేముల వీరేశం గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించాలి.ముందుగా అనుకున్న షెడ్యూల్ కు రెండు గంటలు ఆలస్యం అయినా ఇనుమడించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి ఆస్టేజ్ పైకి రాగానే కార్యకర్తలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈలలు చప్పట్లతో ఒక్కసారిగా సభ యావత్తూ దద్దరిల్లిపోయింది. జయహో వీరేశం అన్న .. జై కాంగ్రెస్ నినాదాలు మిన్నంట 'పోయాయి. అనంతరం రేవంత్‌రెడ్డి ఉపన్యాసం ఓపికగా విన్నారు. కే సీ ఆర్ ఎలా మోసం చేశాడో ఆయన వివరించారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారెంటీ ల గురించి వివరంగా చెప్పారు.దశాబ్దం క్రితం.. నీళ్ళ, నిధులు, నియామకాల కోసం వందలాది నిరుద్యోగ యువత ప్రాణ త్యాగం చేశారు. కానీ పదేళ్లుగా అధికారంలో ఉంటూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకుండా ఉంచారు . కుటుంబ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారు.దీంతో ప్రస్తుతం వాడ వాడ నా కే సీ ఆర్ పై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఈ సభ తో విషయం స్పష్టంగా వెల్లడి అయింది. గత 4రోజుల క్రితం ఇదే నకిరేకల్‌లో జరిగిన ముఖ్యమంత్రి కే సీ ఆర్ సభకు జనాలు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరించాయి. అయితే కాంగ్రెస్ సభకు మాత్రం సభ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్లు కూడా దక్కనివకుండా చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, చమాల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, చనగాని దయాకర్, పటేల్ రమేష్ రెడ్డి, దైద రవిందర్, కొండేటి మల్లయ్య, చామల శ్రీనివాస్ వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపి టిసిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఎస్ఐఎల్ సబ్‌స్క్రిప్షన్ మోడల్‌లో మారుతి కార్లు డెలివరీ



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** మారుతి అధికృత డీలర్ ఏసర్ మోటార్స్ ఎంఎస్ఐ ఎల్ సబ్‌స్క్రిప్షన్ మోడల్‌లో జీరో డౌన్‌పేమెంట్‌తో మారుతి కార్లను డెలివరీ చేస్తోందని ఏసర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ పిటి చౌదరి తెలిపారు. శుక్రవారం పిటి చౌదరి ఎం/ఎస్ బాలాజీ ట్రాన్స్ మూవర్ ప్రై.లి. మేనేజింగ్ డైరెక్టర్ కుల్దీప్‌సింగ్‌కు మారుతి కార్లను అందిచారు. ఈ కార్యక్రమకంలో మారుతి సౌత్ ఈస్ జోన్ కమర్షిల్ బిజినెస్ హెడ్ అనింద్య దత్తా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సబ్‌స్క్రిప్షన్ సేల్స్ రీజినల్ మేనేజర్ బిక్రమ్ సతాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటి చౌదరీ మాటాల్లడుతూ ఇది ఫైనాన్సింగ్‌లో కొత్త విధాన మని అన్నారు. సబ్‌స్క్రిప్షన్‌లో జిరో పేమెంట్ వుంటుందని విని యోగదారు వివిధ పద్ధతులలో ఎంపిక చేసుకొని నెలవారి చెల్లింపులను జరపడానికి వెసులుబాటు కలిగి వుంటుందని ఆయన వివరించారు. బాలాజీ ట్రాన్స్‌మూవర్ డైరెక్టర్ కులదీప్‌సింగ్ వంటి వినియోగదారులు కొత్త విధానం ఆకర్షణీయంగా వుండటంతో మక్కువచూపుతున్నారు.



కారులో అక్రమంగా తరలిస్తున్న నగదును పట్టుకున్న పోలీసులు

# కందుకూరులో వాహన తనిఖీల్లో పట్టుబడిన రూ 35 లక్షల నగదు

**కందుకూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** వాహన తనిఖీలో భాగంగా శుక్రవారం కందుకూరు మండల పరిధిలో కారులో అక్రమంగా తరలిస్తున్న రూ 35 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం హైదరాబాద్ వైపునుండి కల్వకుర్తివైపు వెళుతున్న కియా కారులో అక్రమంగా డబ్బు తరలిస్తుతున్నట్లు అనుమానించిన ఎల్బినగర్ ఎస్ఒటి పోలీసులు కందుకూరు పోలీసులను అప్రమత్తం చేస్తూ వెంబడించగా డబ్బుతో వెళుతున్న కియా కారు కందుకూరు మండల కేంద్రం సమీపంలో పోలీస్ చెక్‌పోస్టు ఉన్నదని గుర్తించి రోడ్డు మార్గాన్ని మారుస్తూ హైవేనుండి ఫార్మా రోడ్డుపై వెళుతుండగా వెంబడించిన పోలీసులు తిమ్మాయపల్లి గేటు సమీపంలో వాహనాన్ని అపి తనిఖీ చేయగా అందులో రూ 35 లక్షల రూపాయల నగదు ఉన్నట్లు గుర్తించారు. డబ్బుకు సంబంధించి వారివద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అను మానించిన పోలీసులు డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

పంచనామా అనంతరం కేసు నమోదు చేసుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకుని డబ్బు తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు

# వెనక్కి వచ్చిన టిపిసిసి చీఫ్ రేవంత్ హెలికాప్టర్!

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శుక్రవారం ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వాతావరణం అనుకూలించక పోవడంతో కొద్ది దూరం వెళ్లి వెనక్కు వచ్చింది.

నకిరేకల్, తుంగతుర్తి ఆలేరు, కామారెడ్డి, నియోజక వర్గాలలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్ని కల ప్రచారం చేయాల్సి వుంది. అయితే మబ్బులు పట్టి ఆకాశం మేఘావృతం కావడంతో ఆయన హెలికాప్టర్ హైదరాబాద్‌కు వచ్చింది. రోడ్డు మార్గంలో వారు ఎన్నికల ప్రచారం కోసం వెళ్లారు. సాయంత్రం నాలుగు గంటలకు నకిరేకల్, సాయంత్రం ఆరుగంటలకు తుంగతుర్తి, ఎనిమిది గంటలకు ఆలేరులో ఆయన ప్రచారం చేశారు. అద్దెంకి దయాకర్, అయోద్యరెడ్డి ఆయనతో ఉన్నారు.

## గోయల్ ఇంటిలో ఐటి దాడుల వివరాలు బయటపెట్టాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రిటైర్డు ఐఎఎస్ అధికారి ఏకె గోయల్ ఇంట్లో ఐటి దాడులు జరుగుతున్నాయని వాటి వివరాలు పూర్తిగా బయట పెట్టాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన డబ్బులు పెద్ద ఎత్తున గోయల్ ఇంట్లో ఉన్నట్లు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. ఐటి దాడులలో నగదు భారీగా గుర్తించినట్లు తెలిసింది. ఐటి అధికారులు మీడియాను కూడా అనుమతించకపోవడం అనుమానాలకు తావు ఇస్తుందని ఆయన తెలిపారు. ఏలాంటి దాపరికాలు లేకుండా వివరాలు అందివాలని ఆయన కోరారు.

# రాష్ట్రంలో ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వమే అండ

### హోంమంత్రి మహమూద్ అలీ

**చేవెళ్ల, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటూ ముస్లీంలకు ప్రత్యేక రిజర్వేషన్‌లను సిఎం కెసిఆర్ ప్రభుత్తమే కల్పించిందని, ఎన్నికల్లో కారుకు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ళ బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్యని గెలిపించాలి రాష్ట్ర హోంమంత్రి మహముద్ అలీ పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కార్తీక్‌రెడ్డి, చేవెళ్ళ బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్యతో కలిసి మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర హోంమంత్రి మహముద్ అలీ మాట్లాడుతూ కాల రహేతో..దిల్ వాలే హాయే..కాలే యాదయ్య నల్ల గుంటే మనసు మాత్రం వెన్నలాగా ఉందన్నారు. ఎవరు ఎళ్లి అడిగిన కాదు అనకుండా అభివృద్ది చేయడమే తన కర్తవ్యంగా బారిస్తారన్నారు. దేశంలో ఎవరు చేయని పనులను సిఎం కెసిఆర్ చేస్తున్నారని, గాంధీ తరువాత కెసిఆర్ మరో గాంధీలాగా రాష్ట్రంను సాధించడంమే కాకుండా అభివృద్ది చేస్తున్నారన్నారు. మైనార్టీలకు రూ.12000 కోట్లను బడ్జెట్‌ను కేటాయించారన్నారు. తెలంగాణలో స్కూల్, కాలేజీలు, గురుకులాలు, రెసిడెన్షియల్‌లను ఏర్పాటు చేశామన్నారు. అమెరికా చదువుల కోసం రూ.20 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విదేశీ చదువుల కోసం రూ. 3300 కోట్లు బడ్జెట్ పెడితే రూ.490 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందదన్నారు. మస్లీం కోసం షాదీ ముబారక్ కోసం రూ.2300 కొట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మైనార్టీలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ,వైస్ ఎంపిపి శివప్రసాద్, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, విజయభాస్కర్‌రెడ్డి,ఖానాపూర్ ఎంపి టిసి వాసవి నారాయణ,బక్కరెడ్డి రవీందంర్‌రెడ్డి, సర్పంచులు జాంగిర్, నరహరిరెడ్డి, ప్రభా కర్‌రెడ్డి, జంగారెడ్డి, మాణిక్యరెడ్డి, సురేందర్, బీమయ్య, వెంకటేశంగుప్తా, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు క్రిష్ణారెడ్డి,కావడి తిరుపతిరెడ్డి, జూకన్నగారి జైపాల్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎంఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, బ్యాగరి నర్సింలు, మంగళి యాదగిరి, దండు సత్యనారాయణ, గుత్తి మల్లేష్, ఒగ్గ హరిష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సిఎం ఎక్కడ?

## మీ పాలనలో ఎన్నో కుంభకోణాలు

### కెసిఆర్‌కు రెండోసారి లేఖ రాసిన బిజెపి రాష్ట్ర చీఫ్ కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన ముఖ్యమంత్రి ఎప్పుడు? ఎక్కడ? ఎలా? కలవాలోన తెలియక జనం, వారు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు అయోమయానికి గురవుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిఎం కెసిఆర్‌కు మరోసారి బహిరంగ లేఖ రాసారు. ఈ మనస్తత్వం అప్రజాస్వామిక అన్నారు. ప్రజాస్వామ్యం తోకలేని పక్షిలా మారిందని ఎవరు అన్నారోగానీ, దాని తోకల్ని, ఈకల్ని రెక్కల్ని, పీకేసి మీలాంటి నియంతలు వాటిని తమ మకుటాలకు అలకరించుకంటున్నారన్నారు. ఉద్యమనాయకుడిగా చెలామణి అయి 2014లో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఎవరిమాట వినడు అన్నట్లుగా తయారు అయ్యారన్నారు. ఉద్యమకాలంలో అన్ని పార్టీల గడపలు తొక్కిన మీరు అధికారం చేపట్టాక ఆ పార్టీల అస్తిత్వాలను తొక్కేసేలా వ్యవహరిస్తున్న విషయం వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. ఉద్యమంలో ఉన్న రాజకీయ జేఎసిలోని ప్రజాసంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, విద్యావంతులు, మేధావులను ఒక్కొక్కరిగా దూరం పెట్టింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో తన కొంప మునిగేంతవరకు చాలా మంది ఉద్యమకారులకు అర్థం కాలేదన్నారు. మీ ఆలోచన తెలిసిన వారికి ఇదేం కొత్త విషయం కాదన్నారు. మీతో కలిసున్న వారిలోనూ చాలా మందికి ఇప్పుడిప్పుడే మీ మనస్తత్వం పూర్తిగా బోధపడుతుందన్నారు. ప్రలకు అందుబాటులో ఉండాల్సిన జనం అయోమయం పడుతున్నారన్నారు. మిమ్మల్ని కలిశామని మీ పార్టీ ఎమ్మెల్యేలు గానీ మంత్రులుగానీ, ధైర్యంగా చెప్పగలరా? గతంలో ఎందరో మంది పాలకులు అమలు చేసిన ప్రజాదర్బార్ స్థానంలో అత్యద్భుతంగా ప్రగతిభవన్‌ను ఆధునిక నిజాం భవనంగా నిర్మించి, వందిమాగధుల పొగడ్తలతో, ప్రజాభీష్టంతో పనిలేకుండా మీకు నచ్చిన నిర్ణయం తీసుకోవడం మరెవరికైనా సాధ్యమా అంటూ ప్రశ్నించారు. అనవసర ప్రకటనలు చేస్తూ టైంపాస్ చేయడం మీకు అలవాటై పోయిందని, దీనికి తోడు పదేళ్లుగా, అవినీతి, అక్రమాలు, ఆశ్రిత పక్షపాతంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారన్నారు. మీ పాలనలో ఎన్ని కుంభకోణాలు? ఎన్నోన్నో దౌర్జన్యాలు? బంగారు తెలంగాణ పేరుతో మీరు చేస్తున్న పాలన రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వంటి పెద్దలెందరో సచివాలయం, అసెంబ్లీ వంటివి ప్రజలకు సౌలభ్యాన్ని కలిగించేలా నిర్ణయాలు తీసుకోవాలని సంకల్పించారు అన్నారు. కానీ మీ దృష్టిలో దీనికి పూర్తి భిన్నమైన అర్ధ ఉందని తెలంగాణ ప్రజలకు తెలిసేందుకు పదేళ్ల సమయం పట్టిందన్నారు.

మీరేలాగు సచివాలయానికి రారని తెలిసి, అన్ని రకాల ఫైళ్లే ప్రగతి భవన్‌కు రావడమే మీ దృష్టిలో రాజ్యాంగం అన్నారు. ఇలాంటి నియంతృత్వ మనస్తత్వమే, మీ రూపాన్ని యాదాద్రి దేవాలయ రాతిస్తంభాలపై చెక్కించుకునేంత వరకు వెళ్లిందన్నారు. ప్రజాగ్రహానికి లొంగి మీరు వాటిని తొలగించాల్సి వచ్చింది. లేందంటే ఆగమశ్రాస్తపు చిత్రాలు కాకుండా మీ చిత్రాలు ఆలయంలో ఉండే వన్నారు. స్పీకర్ దగ్గర జరిగే బిఏసి సమావేశంలో తప్ప అఃలపక్షం నేతల ముఖాలు కూడా చూడటం మీకు ఇష్టముండదన్నారు. ఎవరికి అపాయింట్ మెంట్ ఇవ్వనంత ఇరుకైన ఆలోచనలతో, పోలీసు వ్యవస్థను అధికార యంత్రాగాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వా మ్యాన్ని అవహేళన చేస్తున్న మీ అప్రజాస్వామిక మనస్తత్వాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ మీ కుటుంబ ఆలోచనలే సర్వస్వంగా వ్యవహరిస్తున్న మీకు మీ పార్టీకి రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్తారంటూ రెండో లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

### పురానాపూల్ రోడ్‌షోలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**మెహిదీపట్నం / కంటోన్మెంట్ నవంబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కార్వాన్ సెగ్మెంట్ బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ మద్దతుగా జియాగూడ పురానాపూల్‌లో నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కోట్లాది నిధులను విడుదల చేసిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నా యన్నారు. కార్వాన్ నియోజక వర్గంలో ఎంఐఎం పార్టీని ఓడించి బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే అధికారంలోకి రానున్నదని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఠాకూర్ అమర్‌సింగ్ మాట్లాడుతూ.... కార్వాన్ నియోజకవర్గంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన కమేళాను ఆధునికరించి మోడల్ కమేలాగా మారుస్తానని హామీ ఇచ్చారు. మూసి సుందరీక రణతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రికి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇండ్లను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న రాజ్‌నాథ్‌సింగ్

**దేశ ప్రయోజనాల కోసం బిజెపి పని చేస్తుంది**

తెలంగాణ రాజకీయాల్లో కారు పార్టీ కేవలం ఒక కుటుంబానికే పరిమితమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని గాయత్రి గార్డెన్‌లో నిర్వహించిన బిజెపి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) దేశ ప్రయోజనల కోసం పనిస్తుందని, దేశానికి ఎనలేని పేరు, కీర్తి ప్రతిష్టలు ఉన్నాయన్నారు. అది కేవలం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమైందన్నారు.

**మేడ్చల్‌లో సైలెంట్ ఓటింగ్**

**కీసర:** మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో సైలెంట్ ఓటింగ్ జరుగనున్నదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో బిజెపి పార్టీ తలపెట్టిన సకల జనుల విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పొడువు తక్కువ కావచ్చు కానీ తనలో అగ్ని ఆవేశం ఎక్కువ అని,ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రజా సేవలోనే నిమగ్నమై ఉంటాడన్నారు.

# అవినీతి కారణంగా అప్పుల పాలైన తెలంగాణ

## కాశ్మీర్‌లో జవాన్లు మరణిస్తే వెళ్లని రాజ్‌నాథ్ బిఆర్ఎస్ ప్రచారానికా?

### సిడబ్ల్యుసి సభ్యురాలు అల్కాలాంబ ఆరోపణ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** అవినీతి భారీ స్థాయిలో జరగడం వల్ల తెలంగాణ అప్పుల పాలైందని సిడబ్ల్యుసి సభ్యురాలు అల్కాలాంబ ఆరోపించారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో వందరోజుల్లోనే ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేశామని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆరు గ్యారెంటీల స్కీమ్‌కు ఓటు వేయాలని కోరారు. కర్ణాటకలో మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు 2500 నెలకు నగుదు పంపిణీ చేస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నామని ఆమె తెలిపారు. బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపి నుంచి తెలంగాణ ప్రజలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఉందని ఆమె తెలిపారు. తెలంగాణలో బిఆర్ఎస్ పాలకులు 36వేల కోట్లు దోపిడిచేసినారు. కరోనా సమయంలో ఢిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగింది.

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, తెలంగాణ ముఖ్యమంత్రి కూతురు కవిత ఈస్కామ్ చేశారని ఆమె ఆరోపించారు. వందకోట్ల లిక్కర్ స్కామ్ జరిగింది. భారత్ జోడో యాత్రతో కర్ణాటకలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు చరమగీతం పాడినారు ప్రస్తుతం ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని ఆమె జోస్యం చెప్పారు. బిజెపి నాయకులు దేశం వదలి ఓట్లు అడిగేందుకు తిరుగుతున్నారు. జమ్ము కాశ్మీర్‌లో ఐదుగురు జవాన్‌లు మరణిస్తే రక్షణ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రచారం చేస్తున్నాడు. తెలంగాణ నిరుద్యో గులకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుంది. బిజెపితో కలిసి రానున్న రోజుల్లో బిఆర్ఎస్, ఎంఐఎం దేశంలో చక్రం తిప్పాలని చూస్తున్నాయి.

# తెలంగాణలో కెసిఆర్ కుటుంబమే బాగుపడింది

### సిడబ్ల్యుసి సభ్యురాలు సుప్రియా శ్రీనటే

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని కాంగ్రెస్ గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు అధికారంలో సమానత్వం వస్తుందని అందరూ బాగుపడుతారని సిడబ్ల్యుసి సభ్యురాలు సుప్రియ శ్రీనటే అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాలు యువతకు వస్తాయని రైతులు బాగుపడుతారని మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని తెలంగాణను సోనియాగాంధీ ఇస్తే సిఎం, మంత్రి పదవులు ఎంపి పదవులు కెసిఆర్ కుటుంబంకు ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో 96శాతం మేనిఫెస్టో అమలు చేసిందని ఆమె తెలిపారు. కానీ కెసిఆర్ నిరుద్యోగ భృతి, రైతురుణమాఫీ, ఉచిత ఎరువులు డబుల్‌బెడ్‌రూమ్ హామిలు నెరవేర్చలేదని ఎద్దేవాచేశారు. దళిత సిఎం హామి ఏమైందని ప్రశ్నించారు. పేదింటి పిల్లలు ప్రైవేట్ స్కూల్‌లోనే చదువుకోవాలా ఇంటర్‌నేషనల్ స్థాయి స్కూల్‌లో చదువు కోవద్దా అని ఆమె ప్రశ్నించారు. బిజెపికి బిఆర్ఎస్ బిటీమ్ అని అన్నారను. అన్నింటికి పార్లమెంట్‌లో బిఆర్ఎస్ బిజెపి కిమద్దతు ఇస్తది. కాంగ్రెస్ గెలిస్తే ప్రజల కష్టాలు తీరుతాయి ఆనందంగా వుంటారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై కాంగ్రెస్ నేతలపై ఐటి, ఇడి దాడులు

## ఆ పార్టీల్లో ఉంటే పవిత్రులు.. ప్రజల పక్షం ఉంటే ద్రోహులా?

### ప్రజలకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ నాయకుల ఇళ్లలో ఐటి, ఇడి దాడులుచేస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశంలోని అత్యున్నత ప్రభుత్వ శాఖలను రాజ్యాంగ వ్యవస్థలను ప్రధానమంత్రి మోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాజకీయ క్రీడలో పావులుగా మార్చినారని రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖను రేవంత్‌రెడ్డి రాస్తు ఆరోపించారు. ఆ రెండు పార్టీలలో చేరిన వాళ్ళు పవిత్రులు ప్రతిపక్షంలో ప్రజల తరుపున కొట్లాడే వాళ్లు ద్రోహులా ?అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్షమే ఉండకూడదు ప్రశ్నించే గొంతులే మిగల కూడ దన్నట్లు వ్యవహారిస్తున్నారు. ఇది బిజెపి, బిఆర్ఎస్ మధ్య కుదిరిన కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ అని రేవంత్ వర్ణించారు. కేవలం కాంగ్రెస్ నాయకులే లక్ష్యం చేసుకొని ఇడి ఐటిదాడులు ఎందుకు జరుగుతున్నాయో ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. వీట వెనుక అదృశ్య హస్తం ఎవరిదో ప్రజలుతెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నేతలను వేదించాలనే ఆదేశాలు ఇడికి ఐటికి ఎక్కడినుంచిఆదేశాలు అందుతున్నాయో మన అందరికి తెలుసు అనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్ళలో మోడిషా ఆదేశాలు లేకుండా ఇడి , ఐటి నంస్థలలో చీమలు కూడా చిటుక్కు మనలేదని గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ గెలుపు అవకాశాలు పెరుగు తున్న కొద్ది అమిత్‌షా, కెసిఆర్ కలిసి ప్రణాళికలు చేసి పియూష్ గోయల్ కెటిఆర్ లతో దానిని అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇడి ఐటి దాడులు కాంగ్రెస్ నాయకుల ఇళ్ళపై పెంచుతున్నారని విమర్శించారు. ప్రతిరోజు సూర్యుడు అస్తమించగానే వీళ్ళ కుట్రలు పథక రచన జరుగుతోంది. కెసిఆర్‌కు వందల కోట్ల విరాళాలు ఇచ్చిన వ్యక్తుల జోలికి వెళ్ళరు. కాళేశ్వరం కుంగి అవినీతి బట్టబయలు అయితే ఆ సంస్థలు కెసిఆర్‌ను ప్రశ్నించవు. కానీ కాంగ్రెస్ పార్టీనాయకులు తుమ్మల, కెఎల్ఆర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తాజాగా వివేక్ వెంకటస్వామి ఇళ్ళపై విరుచుకుపడుతారు. మీ పార్టీలో వివేక్ ఉన్నపుడు పన్ను ఎగవేత కనపడలేదా అని బిజెపిని సూటిగా రేవంత్ ప్రశ్నించారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీల పతనం మొదలైంది. మీ క్షుద్ర రాజకీయాలకు కాలం చెల్లింది. మీ కవ్వింపులు మరింత కసి పెంచుతాయి.నేను బిజెపి బిఆర్ఎస్ పార్టలను హెచ్చరిస్తున్నా మీరు ఇంతకు ఇంత మూల్యం చెల్లించుకుంటారు.పోటీ చేసే అభ్యర్ధుల హక్కులను ఎన్నికల సంఘంకాపాడాలి. వివేక్ వెంకటస్వామి కుటుంబంపై దాడిని కాంగ్రెస్ పార్టీపై జరిగినదాడిగా భావిస్తున్నాం వారికి పార్టీ పూర్తిగా అండవుంటుంది. ఎన్ని ఇబ్బందులు పెట్టినా మరెన్ని దాడులు చేసినా రేపటి ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపును ఎవ్వరు ఆపలేరుఅనిరేవంత్ లేఖను ముగించారు.

# బిజెపిది విభజించి పాలించే తీరు

## ప్రజాసమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి

### ప్రజలపై భారాలు వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఎస్సీల హామీలను నిలుపుకోని బిఆర్ఎస్

### ఖమ్మం రోడ్‌షోలో త్రిపుర మాజీ సిఎం మాణిక్‌సర్కార్

**ఖమ్మం, ప్రభాతవార్త:** బీజేపీకి బీఆర్ఎస్ మిన హాయింపు కాదని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు మాణిక్ సర్కార్ పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణకే కాదు దేశానికి అతిముఖ్యమైనవిగా భావించాలన్నారు. దేశాన్ని విభజించి పాలించే రీతిలో బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. స్వాతంత్ర్య వ్యవస్థను అణచి వేస్తుందని తెలిపారు. అందుకే బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలోనూ ఈ రకంగా ఏకం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ లోనూ ఈ రకంగా ముందుకు వచ్చామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల 9 ఏళ్ల పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు, నిరుద్యోగ సమస్యలు బాగా పెరిగాయని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం సిపిఎం అభ్యర్ధి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ త్రీటౌన్‌లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల రోడ్‌షోకు మాణిక్ సర్కార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఖమ్మం గాంధీచౌక్‌లో ప్రారంభమైన రోడ్‌షో త్రీటౌన్ వ్యాప్తంగా కొనసాగింది. స్థానిక బోస్ బొమ్మ సెంటర్‌లో ఈ రోడ్‌షోను ఉద్దేశించి త్రిపుర మాజీ సీఎం మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని కోరారు. దేశంలో వ్యవసాయదారులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసిన బీజేపీని ఓడించాలనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తెలంగాణలోపై ఇదే నినాదంతో ముందుకు వచ్చామన్నారు. 19 స్థానాల్లో పోటీ చేస్తున్న సిపిఎం ఏదో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాదు, తమ పార్టీ అభ్యర్థులను



శుక్రవారం ఖమ్మం రోడ్‌షోలో పాల్గొన్న త్రిపుర మాజీ సిఎం మాణిక్‌సర్కార్

అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తారని తెలిపారు. 50 ఏళ్లలో పెరిగిన నిరుద్యోగం కంటే బీజేపీ పాలనలో ఈ 9 ఏళ్లలో గణనీయంగా పెరిగిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, ప్రజల్లో కొనుగోలు శక్తి బాగా తగ్గిందన్నారు. దేశాన్ని విభజించి పాలించాలనే యోచనతో ఉన్న బీజేపీ కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. షెడ్యూల్ కులాలకు ఇచ్చాన హామీలను నిలుపుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం అణచివేస్తుందని, మీడియాను కూడా స్వేచ్ఛాయుతంగా పని చేసుకోనివ్వడం లేదని ఆరోపించారు. సిపిఎంలాగా ప్రజా అనుకూలంగా పోరాడే పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఉన్నారో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

**సిపిఎం ప్రజలను నమ్మితే.. ఇతరులు డబ్బులను నమ్ముకున్నారు : పోతినేని**

సిపిఎం ప్రజలను నమ్మితే ఇతర పార్టీలు డబ్బులను నమ్ముకున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. రూ.మూడు, రెండు వేల చొప్పున పంపకాలు మొదలయ్యాయని తెలిపారు. అదంతా కష్టజీవుల సంపదే అన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, మార్కెట్ తరలింపు, ఇతర ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర సిపిఎం అభ్యర్థికి మాత్రమే ఉందని గుర్తు చేశారు. పార్టీలు మారే వాళ్లకు ఓట్లు వెయ్యాలా... మారని వాళ్లకు వేయాలా ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు.

# బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి

### మాజీ ఎంపి విజయశాంతి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), నవంబరు 24, ప్రభాతవార్త:** నెలకు 4 లక్షల రూపాయల జీతం తీసుకొని ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఫామ్ హౌజ్‌కే పరిమితమైన సిఎం కేసిఆర్‌ను, బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని సినీ నటి, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నాయకురాలు విజయ శాంతి తెలిపారు. సికి ంద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్‌కు మద్ధతు తెలుపుతూ శుక్రవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న కుటుంబ పాలనకు స్వస్థి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణను సిఎం కేసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 24 గంటల కరెంట్ ఉండదని, ప్రజా సంక్షేమ పథకాలు అమలు కావని ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ మాజీ




అడ్డగుట్ట రోడ్‌షోలో ప్రసంగిస్తున్న విజయశాంతి

కార్పోరేటర్లు ఆదం విజయ్‌కుమార్, ఆదం ఉమా దేవీ, రత్నకుమారి, విజయలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాస్త్రీ, గంట రాజు సాగర్, శిల్పాచారి తదితరులు పాల్గొన్నారు.




# మానకొండూర్‌లో మళ్లీ ఆ ముగ్గురి మధ్యే పోటీ..

**కరీంనగర్ ప్రతినిధి - ప్రభాతవార్త**

కరీంనగర్ జిల్లాలో మానకొండూర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మనకొండూర్ నియోజకవర్గం ఏర్పడింది. మానకొండూర్ నియోజకవర్గం ఎస్సీకి రిజర్వ్ చేయబడింది. ప్రస్తుతం నియోజకవర్గం ప్రస్తుతం సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, కరీం నగర్ మూడు జిల్లాల పరిధిలో విస్తరించింది. మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలు కరీం నగర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. జిల్లాల పునర్విభజనలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని పలు శాసనసభ స్థానాలు మారిపోయాయి. కమలాపూర్ నియోజకవర్గం 2009లో రద్దుయ్యింది. ఈ నియోజకవర్గంలోని శంకరపట్నం, మానకొండూర్ మండలాలతో పాటు నేరెళ్ల నియోజకవర్గం లోని ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాలతో కొత్తగా 2009లో మానకొండూర్ నియోజకవర్గం ఏర్పడింది. ఈ నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతం. గతంలో నియోజకవర్గంలో ఏడారి గా మారిన గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి, మానకొండూర్ మండలాలలో నేడు సాగునీటితో చెరువులో కుంటలు కలకలాడుతున్నాయి. ప్రాజెక్టుల ద్వారా నియోజక వర్గంలోని మెట్టప్రాంతానికి సాగునీరు అందించడంతో పల్లెలు పచ్చదనంతో కనిపిస్తున్నాయి. మానకొండూరు నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికలు ఇప్పటి వరకు మూడుసార్లు జరిగాయి. మొదటిసారిగా కాంగ్రెస్, వరుసగా రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. నాలుగోసారి జరగ నున్న అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ ఆ ముగ్గురి మధ్యే పోటీ నెలకొననుంది. కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ, బీజేపీ అభ్యర్థి అరేపల్లి మోహన్, బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ల మధ్యే తీవ్రమైన పోటీ ఉండనున్నట్లు స్పష్టం అవుతుంది. నియోజకవర్గంలో ఆరేపల్లి మోహన్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డా.రసమయి బాలకిషన్ మధ్య పోటీ 15 సంవత్సరాలుగా కొనసాగుతుంది. మానకొండూరు నియోజకవర్గం ఆవిర్భావం అయినప్పుడు మొదటిసారిగా కాంరగెస్ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్‌కు 45,304 ఓట్లు రాగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒరుగంటి ఆనంద్‌కు 43,132 ఓట్లు వచ్చాయి. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. అనంతరం జరిగిన 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి

## రసవత్తరంగా నియోజకవర్గంలో ఎన్నికల పోరు

బాలకిషన్‌కు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ అసెంబ్లీ ఎన్నికల అనంతరం మానకొండూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ మారనున్నట్లుసమాచారం. ఈఎన్నికలు ఆ ముగ్గు రికి ఇదే చివరి ఎన్నికలుగా వాళ్ళు భావిస్తూ గెలుపే లక్ష్యంగా పోటీలో నిలబడ్డారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి ఆరేపల్లి మోహన్‌ను గెలిపించగా 2014,2018లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను నియోజకవర్గ ప్రజలు గెలిపించారు.

### డా.కవ్వంపల్లి సత్యనారాయణ - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

డా.కవ్వంపల్లి సత్యనారాయణ హైద్రాబాద్‌లో ప్రముఖ వైద్యులుగా పనిచేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలతో పాటు, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో గత 20 ఏళ్ళుగా పలు సేవలందిస్తున్నారు. మానకొండూర్ ఎస్సీ రిజర్వ్ కావడంతో డా.కవ్వంపల్లి సత్యనారాయణ 2009లో ప్రజారాజ్యం పార్టీ, 2014లో తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2009-2010 సంవత్స రంలో తిమ్మాపూర్ జడ్పీటీసీగా మండల ప్రజలకు సేవలందిం చారు. టీడీపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 లో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికి ఆరేపల్లి మోహన్‌కు అభ్యర్థిగా టిక్కెట్ అధిష్టానం ఇవ్వడంతో అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెష్ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ గెలుపు కోసం డా.కవ్వంపల్లి సత్యనారాయణ తన వంతు కృషి చేసినప్పటికి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌పై మోహన్ ఓటమి పాలయ్యారు. 2018లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందినప్పటి నుండి పార్టీని వీడకుండా ఆనాటి నుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న డా.కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. 20 ఏళ్ళుగా నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ప్రజల మనస్సుల్లో తనదైన శైలిలో స్థానాన్ని డా.కవ్వంపల్లి సంపాదించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు పార్టీని వీడకుండా పార్టీ కోసమే పనిచేసిన డా.కవ్వంపల్లి సేవలను గుర్తించి 2023 అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిగా నియమించారు. నియోజకవర్గ ప్రజల్లో డా.కవ్వంపల్లి సత్యనారాయణ చేస్తున్న ఉచిత వైద్యసేవలు, రెండుసార్లు ఓటమి చెందిన సానుభూతి కూడా ప్రజల్లో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో డా.కవ్వంపల్లి సత్యనారాయణ పల్లెల్లో కార్యకర్తలు, నాయకులతో ఇంటింటా ప్రచారం జోరుగా చేపడుతున్నారు. డా.కవ్వంపల్లికి నియోజక వర్గ ప్రజలకు చేసిన ఉచిత వైద్య సేవలు, సానుభూతి, దీనికి తోడు కాంగ్రెస్ పథకాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజల్లో తీసుకెళ్ళడంతో డా.కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



### మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ - బీజేపీ పార్టీ అభ్యర్థి

మానకొండూర్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ఓటు హక్కు వచ్చినప్పటికి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ గ్రామ సర్పంచ్, జడ్పీటీసీ, జడ్పీచైర్‌పర్సన్, నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా అంచెలంచెలుగా రాజకీయంలో ఎదిగారు. ఆరేపల్లి మోహన్ ఉన్నత చదువులు చదివి న్యాయవాదిగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవలందించేవారు. మానకొండూర్ 2009లో ఎస్సీ రిజర్వేషన్ ఏర్పడడం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్‌కు టిక్కెట్ కేటాయించడంతో ఎన్నికల్లో గెలుపొందారు. ఆరేపల్లి మోహన్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను నియమించింది. కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ళపాటు తనదైన శైలిలో కృషి చేసి ప్రజల మనస్సును దోచుకున్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆరే ఆరేపల్లి మోహన్ పోటీలో నిలిచినప్ప టికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై రెండుసార్లు ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడుసార్లు పోటీలలో నిలిచినప్పటికి వరుసగా రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీపై ఆరేపల్లి మోహన్ ఓటమి చెందడంతో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో ఆరేపల్లి మోహన్ చేరినప్పటికి నుండి పార్టీ కోసం సేవలు అందించారు. 2023 అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు సీటు కేటాయించడంతో అసంతృప్తి చెందిన మోహన్ బీఆర్ఎస్ పార్టీని వీడారు. పార్టీని వీడిన ఆరేపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్ళాలని ఆలోచనతో ఆ పార్టీ పెద్దలతో మంతనాలు చేసినప్పటికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాదనే విషయం తెలుసుకున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలంటే ఖచ్చితంగా పోటీలో ఉండాలని ఉద్దేశ్యంతో బీజేపీ పార్టీలో ఆరేపల్లి మోహన్ చేరి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు, గ్రామాల అభివృద్ధికి చేసిన సేవలే ప్రజలు ఈ ఎన్నికల్లో గెలిపిస్తారని ధీమాతో ఆరేపల్లి ప్రచారం దూసుకుపోతున్నారు.

### రసమయి బాలకిషన్ మానకొండూర్ - బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

గతంలో రసమయి బాలకిషన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు చేపట్టిన ఉద్యమ దశలో తెలంగాణ ఉద్యమం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రసమయి బాలకిషన్ రాజీనామా చేసి ఊరూరా తిరుగుతూ ధూంధాం కార్యక్రమా లు చేపట్టి ప్రజలను చైతన్యపరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడ్డాక రసమయి బాలకిషన్‌ను మానకొండూర్ అసెం బ్లీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించడంతో 2014, 2018 ఎన్నిక ల్లో విజయం సాధించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 9 ఏళ్ళలో నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేశారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గం లో చేసిన అభివృద్ధితో మూడవ సారి నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని మొత్తం 2,18,412 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 1,07,371, స్త్రీలు 1,11,041 ఓటర్లు, ట్రాన్‌జెండర్ 1, మాత్రమే ఉన్నారు. నియోజకవర్గంలో పురుషుల కంటే స్త్రీల ఓట్లే అత్యధికంగా ఉన్నాయి. గతంలో అనేక మార్పులు చోటుచేసుకున్న ఈ నియోజకవర్గం ఈ సారి ఎవరికి అవకాశం ఇస్తారో మరి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల్లో అదృష్టం మరి ఎవరిని వరిస్తుందో డిశంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే.

# భువనగిరి సెగ్మెంట్‌లో త్రిముఖ పోటీ

**భువనగిరి ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మట్టి మనుషులను సైనికులకు తయారు చేసి తెలంగాణను విముక్తి చేసిన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సాధించి దేశ చరిత్రలోనే రికార్డ్ సృష్టించిన నారా యణరెడ్డి ప్రాతినిధ్యం వహించిన భువనగిరి. తొలి దశ, మలిదశ ఉద్యమాలకు కేంద్రబిందువుగా ఉండి, తొలి దశ తెలంగాణఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి నినదించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలుగు దేశం ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఒక వెలుగు వెలిగి అభివృద్ధి ప్రధాతగా మారిన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాతినిధ్యం వహించిన భువనగిరి నియోజకవర్గ దేశవ్యాప్తంగా గుర్తింపు కలిగిన సెగ్మెంట్. జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై జెండా ఎగురవేయడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీపార్టీలు ఢీ అంటే ఢీ అంటూ పోటీపడుతున్నాయి. ఈ మూడు పార్టీల అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారు. పైళ్ల శేఖర్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డిలు గుడాటి రెడ్డి సామాజికవర్గానికి చెందినవారు కాగా, కుంభం అనిల్ కుమార్ రెడ్డి మొదటి సామాజిక వర్గానికి చెందినవారు. ఈ ముగ్గురు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలమైన వ్యక్తులు. నియోజకవర్గంలో గుడాటి సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నది. ఈ వర్గం ఓట్లు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు పంచుకోనున్నారు. కొద్ది శాతం కాంగ్రెస్ అభ్యర్థి పొందే అవకాశముంది. ఎస్సీ, మైనారిటీ, ఎస్టీ, బీసీలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, పథకాలు అందని ఓటర్ల ఓట్లపైన కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది.

బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ పథకాలు ముఖ్యంగా పెన్షన్స్, రైతుబంధు పొందు తున్న వృద్ధులు, దివ్యాంగుల, రైతులు 70 శాతం తమకే వేస్తారని బీఆర్ఎస్ అభ్యర్థి శేఖర్ రెడ్డి ధీమాగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చెరిస్మాపై బీజేపీ అభ్యర్థి ఆధారపడి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఆయన ప్రచారంలో స్థానిక సమస్యలను లేవనెత్తుతూ పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తనను గెలిపిస్తే పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానంటూ, ఎక్కువగా స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని ప్రజల మద్దతును కూడ గట్టుకుంటున్నాడు. యువత, ఉద్యోగులు, మహిళలు తనకే వేస్తారనే భావనతో బీజేపీ అభ్యర్థి ఉన్నాడు. దీంతో భువనగిరిలో రసవత్తరంగా ఈ త్రిముక పోటీ జరుగుతున్నది. అధికార పార్టీ అభ్యర్థి అయిన పైళ్ల శేఖర్ రెడ్డి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై ఘన విజయం సాధించారు. ముచ్చటగా మూడోసారి సైతం విజ

## తెలంగాణ సాయుధ పోరాట గడ్డపై ఉత్కంఠ పోరు

యం సాధించడానికి కుల సంఘాల పావులు కదుపుతూ పదేళ్లుగా నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ఓట్లు అడుగుతూ గ్రామ గ్రామాన ప్రచారాన్ని సాగిస్తున్నారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి జిట్టా బాలకృష్ణరెడ్డిపై విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కుంభం అనిల్ కుమార్‌రెడ్డిపై ఘన విజయాన్ని సాధించారు. ఈ ఎన్నిక ల్లో సైతం పైళ్ల శేఖర్ రెడ్డి, మరోసారి అనిల్ కుమార్ రెడ్డిని ఢీ కొంటారని, పోటీలో ముగ్గురు ఉన్న అసలు పోటీ పైళ్ల, కుంభంలో మధ్యనే ఉంటుందనిపలువురు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. కేసీఆర్‌ను గద్దె దించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని ఓటర్లు నిర్ణయించారు. తాను భువన గిరిలో విజయం సాధిస్తా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది అంటూ ధీమాతో కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో సైతం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిన సోనియా గాంధీని నమ్మి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గెలిచి తీరుతామంటూ కాంగ్రెస్ వర్గీయులు పేర్కొంటున్నారు. 40 ఏళ్లుగా ఎగరని కాంగ్రెస్ జెండా భువనగిరి కోటపై తాను ఎగరవేస్తానని ధీమాతో ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులు గ్రామ గ్రామాన, తండా తండన ప్రచారం చేస్తూ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ భువనగిరిలో గెలవకపోతే భవిష్యత్తులో గెలవడం కష్టమే అంటూ ఆ పార్టీ ముఖ్య నాయకులు పేర్కొంటున్నారు.



ఈ నేపథ్యంలోనే అధికార పార్టీ వ్యతిరేక ఓటును తన వైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓట్లపైనే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టుకున్నారు. గ్రూపు తగాదాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీ, కుంభం గ్రూపు తగాదాలను ఎదుర్కొం టూనే కొంతమంది సహకరించకపోయిన ఓటర్లను నమ్ముకుని నేరుగా ప్రజలను కలుస్తూ ఓట్లు అడుగు తున్నారు. గతంలో చేసిన ప్రచారానికి భిన్నంగా ద్వితీయ శ్రేణి నాయకులపై ఆధారపడకుండా తనదైన శైలిని ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పైళ్ల శేఖర్ రెడ్డికి మద్దతిస్తున్నారని ఆరోపణలు ఆ పార్టీలోని కొన్ని వర్గాలపై ఉంది. వాటిని పసిగడుతూ తన ఓట్లకు గండి పడకుండా ఆయన కుటుంబ సభ్యులు ప్రతి చోట ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రత్యర్థి అభ్యర్థుల నుండి వచ్చే సమస్యల కన్నా సొంత పార్టీ వారు సృష్టించే సమస్యలే ఎక్కువగా ఉన్నాయి. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అనుచరులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంలో కుంభం సక్సెస్ అయ్యారు. విజయం సాధించడానికి ఆయన అన్ని శక్తులను ఉపయోగిస్తున్నాడు. బీజేపీ అభ్యర్థి గూడూరు నారా యణ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల కన్నా వయస్సులో పెద్దవారు. రాజ కీయ అనుభవంలో సీనియర్. ఆయన రాజకీయ ప్రచార శైలి వినూత్నంగా చాప కింద నీరు మాదిరిగా సాగిస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఓట్లు, యువత ఓట్లు, కులాల వారి ఓట్లపై దృష్టి పెట్టి ప్రచారం చేస్తున్నారు. పార్టీ మేనిఫెస్టో కన్నా తన సొంత మేనిఫెస్టోను నియోజకవర్గంపై విడుదల చేశారు. తనను గెలిపిస్తే భువనగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానంటూ ఓటర్లను మెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా చేపట్టారని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తారంటూ బీసీల ఓట్లను కొల్ల కొట్టడానికి ప్రచారంలో ప్రయత్నం




చేస్తున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన బీజేపీ నేడు గ్రామాలలో సైతం సభ్యత్వాలున్న నేపథ్యంలో పార్టీ గ్రామ గ్రామాలలో ప్రచారం చేయడానికి అవకాశం దక్కింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో సమానంగా ప్రచార కార్యక్రమాలను చేపడుతూ దూసుకుపోతున్నారు. ఊహించని విధంగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తు న్నారు. భువనగిరి పట్టణం, భువనగిరి మండలం, బీబీ నగర్, భూదాన్ పోచంపల్లి, వలిగొండ ఈ నాలుగు మండలాల తో ఏర్పడ్డ భువనగిరి నియో జకవర్గం. పైళ్ల శేఖర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి చెందిన వాడైనా రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా విజయం సాధించాడు. కానీ ఆయనకు 70శాతం ఓట్లు పడే మండలం అంటూ లేదు. అన్ని మండలాల్లో కాంగ్రెస్ అధికార పార్టీకి గట్టి పోటీని ఇస్తుంది. వలిగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వలిగొండ మండలం బాసటగా నిలిచి 65 శాతం నుండి 75 శాతం వరకు ఆయనకు ఓట్లు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే కుంభం అడ్డ అయిన వలిగొండ మండలంలో గండి పెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్‌తో రోడ్ షోలు నిర్వహించి ప్రచార కార్య క్రమాలను ఎక్కువగా చేస్తూ ప్రత్యేక దృష్టి పెట్టింది. బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి సొంత మండలం అయిన బిబినగర్ మండలంలోని గూడూరు గ్రామస్తులు స్థానికుడని అభిమానంతో అన్ని పార్టీలకు పడే ఓట్లతో సమానంగా ఆ మండలంలో బీజేపీకి ఓట్లు పడే అవకాశం ఉంది. భువనగిరి నియోజకవర్గంలోని నాలుగు మండలాలల్లో వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్‌తో పోలిస్తే గతంలో కన్నా 5వేలు ఓట్లు ఎక్కువగా వచ్చే అవకాశంఉన్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. భూదాన్ పోచంపల్లి మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా ఉండగా, బీబీనగర్ మండలంలో సైతం పోటా పోటీగా ఉన్నాయి. భువనగిరి మండలంలో కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్‌కు గతంలో కన్నా ఎక్కువ ఓట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. దాదాపు 40 వేల ఓట్లు కలిగిన భువనగిరి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఢీ అంటే ఢీ అంటూ ఉన్నాయి. మాస్ ఓట్లు కాంగ్రెస్ వైపు ఇతర వర్గాల వారు బీఆర్ ఎస్ వైపు కొంత ప్రభావం బీజేపీ చూపనుంది. ఈ ఎన్నికల రణరంగంలో ఎవరు గెలిచినా పదివేల ఓట్ల మెజారిటీతోనే అని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తు న్నాయి. భువనగిరి ఎన్నికల ప్రచారంపై, ఫలితాలపై తెలంగాణ సమాజమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుంది. భువనగిరి నియోజకవర్గంలోని మండలాల వారిగా ఓట్ల వివరాలు భువనగిరి నియోజకవర్గ మొత్తం ఓట్లు 2,16,941 కాగా అందులో పురుషుల ఓట్లు 1,07,618, మహిళల ఓట్లు 1,09,322లు ఉన్నాయి. మండలాల వ్యాప్తంగా చూసుకుంటే భువనగిరి మండలం మొత్తం ఓట్లు 85,085 ఉండగా అందులో మహిళా ఓటర్లు 43,414, పురుషుల ఓట్లు 41,670 ఉన్నాయి. బీబీనగర్ మండలం మొత్తం ఓట్లు 41,268 ఉండగా అందులోమహిళలు 20,645, పురుషులు 20,623, భూదాన్ పోచంపల్లి మొత్తం ఓట్లు 42,851 ఉండగా అందులో మహిళలు 21417, పురుషులు 21,434 ఉన్నారు. వలిగొండ మండలంలో మొత్తం ఓట్లు 47,737ఉండగా అందులో మహిళలు 23,846, పురుషులు 23,891 మంది ఓటర్లు ఉన్నారు. ఓట్లు గతంలో కన్నా ఈ సారి కొత్త ఓటర్లు మొదలయ్యారు.

# ఓటు ఒక చోట..ఓటరు మరో చోట

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండటంతో ఓటర్లు తమ స్వగ్రామాలకు వెళ్లి ఓటు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈనెల 30వ తేదీన పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటించడంతో ఒకరోజులో వెళ్లి ఓటు వేసి తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు వచ్చి ఉపాధి పొందుతున్నారు. వీరిలో చాలా మంది ఓటును తమ స్వగ్రామాల్లోనే ఉంచుకున్నారు. ఎన్నికల సమయంలో అక్కడికి వెళ్లి ఓటు వేసి తిరిగి రావడం పరిపాటిగా మారింది. అయితే కొందరు ఓటు నివాస ప్రాంతం మార్చుకున్నా మార్పు జరగలేదు. తమ ఓటు గతంలో నివాసం ఉన్న ప్రాంతంలోనే ఉండటంతో తప్పనిసరిగా అక్కడికి వెళ్లాల్సి వస్తోంది. దూరప్రాంతాల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ నగరంలో కూడా ఓటరు నివాస ప్రాంతం మార్పు కోసం దరఖాస్తు చేసుకున్నా మార్పు జరగకపోవడంతో సమస్యగా మారింది. కాగా ఎక్కువ మంది ఓటర్లు ఉంటే రవాణా ఖర్చులు చెల్లించేందుకు కొందరు అభ్యర్థులు ముందుకు వచ్చారు. దీనితో పది మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే తమ ప్రాంత అభ్యర్థితోనో, లేక పార్టీ నేతలతోనో సంప్రదింపులు జరుపుతూ పోలింగ్ కేంద్రం వరకు తమను తీసుకువెళ్లే బాధ్యత తీసుకోవాలని కోరుతున్నారు. పోలింగ్ తేదీకి సమీపంలో సెలవు రోజులు లేకపోవడంతో కేవలం ఒక్కరోజులో ఓటు వేసి తిరిగి తాము ఉపాధి పొందుతున్న ప్రాంతాల కు రావాల్సి ఉండటం తో ఇబ్బంది పడుతు న్నారు. దీనివల్ల ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లో కనీసం పది వేల మంది ఓటర్లు తాము నివాస ప్రాంతంలో కాకుండా వేరే ప్రదేశాల్లో ఉంటున్నారు.



# కొల్లాపూర్ రాజకీయాల్లో సంచలనం..


- ఎన్నికల నేపథ్యంలో బర్రెలక్క వెలుగులోకి..
- కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్
- గన్‌మెన్ సెక్యూరిటీ కల్పించాలంటూ హైకోర్టు ఆదేశం

**మహబూబ్‌నగర్/ ప్రభాతవార్త** : బర్రెలక్క...గత కొన్ని రోజులుగా ఈ పేరు వినని తెలియని వాళ్లు తెలంగాణలోనే ఉండరంటే అతిశయోక్తి కాదు. అంతలా ప్రభావితం చేసింది. సోషల్ మీడియాలో ఆమె అంతలా వైరల్ అయ్యింది. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మరికల్ గ్రామానికి బర్రెలక్క అలియాస్ కర్నె శిరీష. ఈమె తల్లి రోజువారీ కూలి. ఆమె తండ్రి కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా శిరీష ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసింది. ఎంత చదివినా, ఉద్యోగాలు రావట్లేదని కుటుంబాన్ని పోషించడానికి బర్రెలను కొనుక్కొని కుటుంబాన్ని పోషించుకుంటున్నది. ఈక్రమంలో 'నాకు ఉద్యోగం రావడం లేదు..నేను నిరుద్యోగురాలిని కుటుంబ పోషణకు మూడు బర్రెలను కొనుక్కున్నా... రోజుకు ఆరు లీటర్ల పాలు ఇస్తున్నాయని" అని వ్యంగంగా చేసిన వీడియో యూట్యూబ్‌లో పోస్ట్ చేసింది. అది సంచలనంగా మారి వైరల్ చేసింది. తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితి ఇలా ఉందంటూ ప్రతిపక్షాలు ఈ అవకాశాన్ని చేజిక్కించుకుని సోషల్ మీడియా మాధ్యమాల్లో మరింత వైరల్ చేశారు. ఆ తరువాత కూడా ఆమె కొన్ని వీడియోలు చేసి యూట్యూబ్‌లో పోస్ట్ చేసింది. తాజాగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో నిరుద్యోగుల తరఫున నేను నామినేషన్ వేశాను అంటూ బరిలో నిలిచింది. అప్పటి నుంచి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కొందరు ఆమెకు మద్దతుగా నిలిచారు. సోషల్ మీడియాలో ఈమె గురించి కొందరు పోస్టింగ్‌లో పెట్టడంతో మరింతగా మద్దతు పెరగడం ప్రారంభమైంది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి, వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగులు వచ్చి ఆమెకు మద్దతు తెలుపుతుండటంతో ఒక్క సారిగా ఫుల్ క్రేజ్ వచ్చింది. ఇదిలా ఉంటే రెండు రోజులుకిందట పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్లలో తనపై, తన తమ్ముడిపై దాడి చేసినట్లు పేర్కొంది. దీంతో ఈ ఘటన మళ్లీ చర్చనీయంగా మారింది. ఛానుళ్లు, వివిధ పత్రికల్లో వార్తలు రాయడంతో మరింత క్రేజ్ పెరిగింది. తనపై దాడి జరిగిన ఘటనను ఆమె మీడియా ముందు చెప్పుకుని కన్నీళ్ల పెట్టుకుంది. ఒక నిరుద్యోగ యువతి ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగంగా ఎన్నికల్లో నామినేషన్ వేయడంతో కొందరు ఆమెపై దాడులు చేసి బెదిరిస్తున్నారంటూ ప్రజాస్వామ్యవాదులు ఆమెకు అండగా ముందుకు వచ్చారు. ఎన్నికల్లో ఖర్చుల కోసం సహకరించేందుకు మరికొందరు ముందుకు వచ్చారు. ప్రస్తుతం ఆమె ఎన్నికల ప్రచారానికి వెళుతుంటే ఆరేడు కార్లు వెంట ఉంటున్నాయి. కొల్లాపూర్‌లో ప్రస్తుతం ఆమె పర్యటనలకు ప్రాధాన్యత పెరిగింది.



### హైకోర్టులో పిటిషన్..

తనను స్వేచ్ఛగా పోటీ చేసుకోనివ్వడం లేదంటూ బర్రెలక్క అలియాస్ శిరీష హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. తనకు ప్రాణహాని ఉందంటూ, తనకు రక్షణ కల్పించాలంటూ కోర్టును కోరింది. నిరుద్యోగిగా ఉన్న తాను యువత కోరడంతో నామినేషన్‌ను దాఖలు చేశానని, కానీ ప్రత్యర్థి పార్టీల తనపై కక్షతో దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ పిటీషన్ శుక్రవారం విచారణకు రావడంతో హోం శాఖ ప్రధాన కార్యదర్శి, చీఫ్ ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేయడంతో 2+2 గన్‌మెన్లతో భద్రత కల్పించనున్నారు. కొల్లాపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి. బీజేపీ నుంచి ఎల్లేని సుధాకర్‌రావు బరిలో ఉన్నారు. నిరుద్యోగిగా ఉండి చిన్నపాటి ఒక వీడియో చేసి వైరల్ కావడంతో రాష్ట్రంలో ఒక సంచలనంగా మారింది బర్రెలక్క. మరి ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో, ఆమెకు ఏ మేరకు మద్దతు తెలుపుతారో వేచి చూడాల్సిందే..





# పదో సీజన్‌కు సిద్ధమైన కబడ్డీ మెగా లీగ్

## డిసెంబరు 2 నుండి ఫిబ్రవరి 21వ వరకూ పోటీలు
## జనవరి 19 నుండి 24 వరకూ హైదరాబాద్ వేదిక
## షెడ్యూల్ విడుదల చేసిన భారత్ కబడ్డీ అసోసియేషన్




**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కబడ్డీ లీగ్ పదో సీజన్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ పదో సీజన్ డిసెంబరు 2వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండున్నర నెలల పాటు ప్రేక్షకులను అలరించనున్న ఈ లీగ్ పోటీలు 2024 ఫిబ్రవరి 21న ముగియనుంది. ఈ సారి పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే 9 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ లీగ్ పోటీలు అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎకెఎఫ్ఐ) ఇప్పుడు పదో సీజన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ మెగా ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ద్వారా గ్లోబల్ లెవల్లో పాపులర్ ఆటగా పదో సీజన్‌కు సిద్ధమవుతోంది. పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఖరారు చేసింది. డిసెంబరు 2 నుండి 7 వరకూ అహ్మదాబాద్‌లోను, 8 నుండి 13 వరకూ బెంగుళూరులోను, 15 నుండి 20 వరకూ పూనేలోను, 22 నుండి 27 వరకూ చెన్నైలోను, డిసెంబరు 29 నుండి 2024 జనవరి 3 వరకూ నోయిడాలోను, 5 నుండి 10 వరకూ ముంబై లోను, 12 నుండి 17 వరకూ జైపూర్‌లోను, 19 నుండి 24 వరకూ హైదరాబాద్‌లోను, 26 నుండి 31 వరకూ పాట్నాలోను, ఫిబ్రవరి 2 నుండి 7 వరకూ ఢిల్లీ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. భారత్‌లో ఐపీఎల్, పీఎస్ఎల్ తర్వాత ఆ స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ పోటీల్లోనూ ఆటగాళ్లపై కోట్ల వర్షం కురుస్తోంది. అయితే ఈ సీజన్లో ప్రైజ్ మనీ ఎంత అనే వివరాలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ మెగా లీగ్ పోటీల్లో విజేతతో పాటు, మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన అన్ని జట్లకూ ప్రైజ్ మనీ ఇవ్వనుంది. ఆటగాళ్లతో పాటు, రిఫరీలకూ కూడా ప్రైజ్ మనీ ఉంటుందని భారత్ కబడ్డీ ఫెడరేషన్ తాజాగా వెల్లడించింది. ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ పద సీజన్‌లో మొత్తం ప్రైజ్ మనీ 8 కోట్ల రూపాయలుగా ఉంది. ఐదో సీజన్ నుండి ప్రతీ సీజన్‌లోనూ మొత్తం ప్రైజ్ మనీని భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఈ విధంగానే ప్రకటిస్తూ వస్తోంది. ఇందులో విన్నర్, రన్నరప్‌త పాటు, ఆరో స్థానం వరకూ నిలిచిన జట్లు, ఆటగాళ్లు, రిఫరీలకు ప్రైజ్ మనీని అందించనుంది. ఈ కబడ్డీ మెగా లీగ్ పోటీల్లో విజేతకు 3 కోట్ల రూపాయలు, రన్నరప్‌కు 1.8 కోట్ల రూపాయలు, మూడు, నాలుగు స్థానాలు వచ్చిన వాటికి ఒక్కొక్కరికి 90 లక్షల రూపాయలు, ఐదు, ఆరు స్థానాలకు సంబంధించి ఒక్కో జట్టుకు 45 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఉంటుంది. ఈ విధంగా మొత్తం 8 కోట్ల రూపాయల ప్రైజ్ మనీలో 7.5 కోట్ల రూపాయలను టాప్ 6 జట్లకు పంచుతారు. ఇక మిగిలిన 50 లక్షల రూపాయలను వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఆటగాళ్లు, రిఫరీలకు అందచేస్తారు. ఇందులో భాగంఒగా మోస్ట్ వాల్యబుల్ ప్లేయర్‌కు 15 లక్షల రూపాయలు, బెస్ట్ రైడర్‌కు 10 లక్షల రూపాయలు, ఏస్ డిఫెండర్‌కు 10 లక్షల రూపాయలు, ఉత్తమ డెబ్యుటెండ్‌కు 8 లక్షల రూపాయలు, బెస్ట్ రిఫరీ మేల్, ఫిమేల్‌కు ఒక్కొక్కరికి 3.5 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీని ఇవ్వాలని భారత్ కబడ్డీ ఫెడరేషన్ నిర్ణయించింది.



# డేవిస్ కప్‌లో వరల్డ్ నంబర్ 1గా జకోవిచ్

## నోరీపై నొవాక్ ఘన విజయం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక డేవిస్ కప్‌లో వరల్డ్ నెంబర్ 1గా నోవాక్ జకోవిచ్ జోరు కొనసాగిస్తున్నాడు. స్పెయిన్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బోరిటన్‌కు చెందిన కామెరూన్ నోరీపై గెలుపొందాడు. ఏకపక్ష పోరులో జకోవిచ్ 6-4, 6-4తో నోరీని చిత్తు చేశాడు. సింగిల్స్‌లో ఈ స్టార్ ప్లేయర్‌కు ఇది వరుసగా 21వ విజయం కావడం విశేషం. దాంతో బోరిటన్‌కు 2-0 ఆధిక్యంతో సెర్బియా జట్టు డేవిస్ కప్ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ మూడేండ్లలో ఆ జట్టుకు ఇది రెండో సెమీస్ కావడం గమనార్హం. మరో విషయం ఏమిటంటే జకోవిచ్‌కు ఈ టోర్నీలో ఇది 44వ విజయం. తద్వారా డేవిస కప్ చరిత్రలో విజయవంతమైన సెర్బియా ఆటగాడిగా జకోవిచ్ గుర్తింపు సాధించాడు. తదుపరి మ్యాచ్‌లో సెర్బియా, జన్నిక్ సిన్నర్ నేతృత్వంలోని ఇటలీతో తలపడనుంది.

దేశం తరపున ఆడటం ఎల్లప్పుడూ కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఈ సందర్భంగా జకోవిచ్ తెలిపాడు. సుదీర్ఘ టోర్నీలో తాము మంచి స్థితిలో ఉన్నామని, తర్వాత ఇటలీతో ఆడనున్నట్లు తెలిపాడు. ఇటలీ జట్టు బలమైనది అయినప్పటికీ తమ గెలుపు కోసం కోర్టులో సర్వశక్తూలూ ఒడ్డుతామని మ్యాచ్ అనంతరం స్పష్టం చేశారు. కాగా మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై 2-1తో ఇటలీ గెలుపొందింది. ఈ వారంలోనే జరిగిన ఏటీపీ ఫైనల్స్‌లో జకోవిచ్, సిన్నర్ ఎదురుపడ్డారు. రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించిన జకోవిచ్ రికార్డు స్థాయిలో 7వ సారి ఛాంపియన్‌గా నిలిచాడు.

## అత్యధిక సిక్సర్లు చేసిన భారత్ వికెట్ కీపర్‌గా ఇషాన్ రికార్డు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టీ20 ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ రికార్డు కెక్కాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరిగిన తొలి టీ20 సిరీస్‌లో భారత జట్టు చిచ్చరపిడుగు ఇషాన్ కిషన్ ప్రత్యర్థి జట్టు బౌలర్లను ఉతికారేస్తూ హాఫ్ సెంచరీలతో రాణించాడు. 208 పరుగుల ఛేదనలో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కేవలం 39 బంతుల్లోనే 5 సిక్సర్లతో 58 రన్స్ చేశాడు. దాంతో గతంలో రిషభ్ పంత్ పేరిట ఉన్న సిక్సర్ల రికార్డు బద్దలు కొట్టినట్లయింది. 2019లో పంత్ వెస్టండీస్‌పై 42 బంతుల్లోనే 4 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. ఇప్పుడు విశాఖలో ఇషాన్ 5 సిక్సర్లు కొట్టి పొట్టి ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత వికెట్ కీపర్‌గా గుర్తింపు సాధించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున దంచికొట్టిన ఇషాన్ రెండేళ్ల క్రితం టీ20ల్లో అరగేట్రం చేశాడు. ఇప్పటి వరకూ 30 టీ20 మ్యాచ్‌ల్లో ఈ లెఫ్ట్ హ్యాండర్ 25.65 సగటుతో 744 పరుగులు కొట్టాడు. అందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# చైనా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ స్టార్ షట్లర్ ప్రణయ్




**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ చైనా మాస్టర్స్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. మెన్స్ సింగిల్ ప్రికార్వర్టర్స్‌లో ఎనిమిదో సీడ్ ప్రణయ్ 21-12, 21-18తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొనాసెన్‌పై ఉత్కర భరితంగా సాగిన గేమ్‌లో విజయం సాధించాడు. 40 నిముషాల మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ 6-1 లీడ్‌తో తొలి గేమ్‌ను మొదలు పెట్టాడు. కానీ వెంటనే తేరుకున్న జొనానెస్ క్రాస్ కోర్టు ర్యాలీలతో 8-6, 14-11తో ముందంజ వేశాడు. ఈ దశలో తన అనుభవాన్ని ఉపయోగించిన ప్రణయ్ లాంగ్ ర్యాలీస్‌తో తన ప్రత్యర్థిని నిలువరించి ఉత్కంఠ మధ్య గేమ్‌ను గెలిచాడు. రెండో గేమ్‌లో ఇద్దరూ 15-15, 18-18 స్కోరుతో సమంగా నిలిచారు. చివర్లో ప్రణయ్ సూపర్ స్మాష్‌లతో విన్నర్‌గా నిలిచాడు. క్వార్టర్స్‌లో ప్రణయ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకాతో తలపడుతున్నాడు. మెన్స్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్‌సీడ్ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి 21-15, 21-16తో జపాన్‌కు చెందిన అకీర కోగా, తైచి సైటోపై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.

# హజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** దేశవాళీ వన్డే టోరీన విజయ్ హజరే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు శుభారంభం చేసింది. జైపూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు సంబంధించి ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న హైదరాబాద్ విజయ్ హజారే ట్రోఫీలో బోణీ చేసింది. మణిపూర్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మణిపూర్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 5 వికెట్లు కోల్పోయి 29.5 ఓవర్లలోనే ఛేదించింది. టార్గెట్ ఛేజింగ్‌లో కెప్టెన్ రాహుల్ సింగ్ 70 పరుగులతోను, చందన్ సహానీ 41 పరుగులతో నిలకడగా ఆడటంతో తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో మణిపూర్‌పై గెలిచింది. టాస్ ఓడిన మణిపూర్ 50 ఓవర్లలో 203 పరుగులకు ఆల్ ఔట్ అయింది. మిటనన కిషంగ్ బామ్ 41 పరుగులు, బికాస్ సింగ్ 41 పరుగులు, ప్రియోజిత్ 38 పరుగులు, జాన్సన్ సింగ్ 35 పరుగులతో రాణించారు. రవితేజ 3 పరుగులు, రణ్‌రెడ్డి, తనయ్ త్యాగరాజన్ చెరో రెండు వికెట్ల తీశారు. తర్వాత హైదరాబాద్ 29.5 ఓవర్లతో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి విజయం సాధించింది. రోహిత్ నాయుడు 27 పరుగులు, రాహుల్ బుద్ధి 26 పరుగులు, రవితేజ 23 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించారు. కాగా మణిపూర్ బౌలర్లలో కిషాన్ సింఘా 3 వికెట్లతో రాణించగా, రేక్స్ రాజ్‌కుమార్‌న, బిశ్వర్జిత్ చెరో వికెట్ తీసుకున్నారు. మరోవైపు ఆంధ్ర జట్టు ఓటమితో టోర్నీని మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుపై హిమాచల్‌ప్రదేశ్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 47.3 ఓవర్లలో 206 పరుగులు చేసి ఆలౌట్ కాగా, హిమాచల్‌ప్రదేశ్ 43.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా వన్డే ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు పక్కనపెట్టిన సెలక్టర్లకు స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ తన ప్రదర్శనతో గట్టి సమాధానం ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీలో హర్యానా తరపున ఆడుతున్న చాహల్ ఉత్తరాఖండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే 6 వికెట్లతో దుమ్ము రేపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఉత్తరాఖండ్ చాహల్ స్పిన్ మాయలో చిక్కుకుని 47.4 ఓవర్లలోనే 207 పరుగులకే కుప్పకూలింది.

# స్టాక్ మార్కెట్, రియాల్టీ..దీర్ఘకాలిక రాబడికి ఏది బెటర్!

**ముంబై, నవంబరు 24:** పెట్టుబడుల విషయంలో స్వల్పకాలంలో రాబడి ఇచ్చే వాటి కంటే దీర్ఘకాలిక పొదుపు మార్గాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి వస్తుంది. కానీ దీర్ఘకాలంలో పెట్టుబడికి ఏ రంగం మంచిదో తెలియక చాలా మంది తికమక పడుతూ ఉంటారు. మార్కెట్ నిపుణులు మాత్రం దీర్ఘకాలిక రాబడి కోసం స్టాక్ మార్కెట్‌తో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడితో మంచి రాబడి పొందవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ రెండు రంగాల్లో ఏదీ మంచిదో తెలుసుకోవడానికి చాలా మంది నిపుణులను ఆశ్రయిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒకేసారి సొమ్ము కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్‌లో భూమి సంబంధించిన వివరాలు తెలుసుకున్నాకే పెట్టుబడి పెట్టాలి. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో చాలా లాభాలు ఉంటాయి. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి అంటే ప్రత్యక్ష ఆస్తికి నమూనా. మన పెట్టుబడి ఎల్లప్పుడూ మనకు కనిపిస్తూనే ఉంటుంది. ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఇలాంటి సందర్భంగా మార్కెట్లో భూముల ధరలు పెరుగుతాయి. తద్వారా పెట్టుబడిపై మంచి రాబడి వస్తుంది. మనం కొంటున్న భూమి మంచి ప్రైమ్ ఏరియాలో ఉంటే దారిలో స్థిర ఆదాయం వస్తుంది. ముఖ్యంగా భూమి అద్దెకివ్వడంతో పాటు అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి భాగస్వామ్య పద్ధతి డెవలప్ చేసుకుంటే మంచిరాబడి వస్తుంది. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి లిక్విడ్ క్యాష్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. మనకు ఏదైనా అవసరం వచ్చి డబ్బు అర్జెంట్‌గా కావాల్సి వస్తే నగదు రూపంలో డబ్బు అందుబాటులో ఉండదు. ఎందుకంటే మనం కొన్న భూమి వేరే వాళ్లకు అమ్మేదాకా డబ్బు చేతికి రాదు. అయితే ప్రైమ్ ఏరియాల్లో భూమిని కొంటే మంచి రాబడి వచ్చినా ప్రభుత్వం ఏదైనా రహదారి విస్తరణకు నామ మాత్రపు ధరకు భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్ ప్రతి పెట్టుబడిదారుడికి అవకాశాలు ఉంటాయి. అయితే నష్టాల విషయంలో అవగాహనతో మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లు అంటే లిక్విడ్ క్యాఫ్‌కు అనువైన పెట్టుబడి ఎంపిక. మనకు సొమ్ము అవసరమైనప్పుడు మన స్టాక్‌లను విక్రయించి నగదు పొందవచ్చు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడితో ఊహించని రీతిలో రాబడి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రియల్ ఎస్టేట్‌తో పోలిస్తే స్టాక్ మార్కెట్లో చాలా చిన్న మొత్తంతో పెట్టుబడి పెట్టవచ్చు.

## ఇన్వెస్టర్లకు సెబి చీఫ్ హెచ్చరిక!

**ముంబై, నవంబరు 24:** ఒకప్పుడు స్టాక్ మార్కెట్లు అనగానే కంపెనీలు, వాటి షేర్లలో పెట్టుబడిఅంటూ ప్రజలు అనుకునే వారు. కానీ ప్రస్తుతం లక్షాధికారి కావాలంటే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ మార్గంగా అనేక మంది నయా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అయితే వాస్తవానికి ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ చేసేవారిలో దాదాపు 90 శాతం మంది నష్టాలను మూటకట్టుకుంటున్నట్లు వెల్లడైంది. దీంతో అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ డబ్బును కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఎందుకు వీటిలో పెట్టుబడి కోసం ఆత్రుత పడుతున్నారో తెలియడంలేదని, ఈ ధోరణిని చూసి తాను ఆశ్చర్యపోవటంతో పాటు అయోమయానికి లోనయ్యాయని మార్కెట్ రెగ్యులేటర్ సెబి చీఫ్ మాధబి పూరి బుచ్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలికపెట్టుబడులు, రాబడులపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని మాధబి అభిప్రాయపడ్డారు. ఈ వ్యూహం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను పెట్టుబడిదారులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఆసియాలోని పురాతన స్టాక్ మార్కెట్ బిఎస్ఇలో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఎ) ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించిన సందర్భంగా బుచ్ ఈ కామెంట్స్ చేశారు. ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న 45.24లక్షల మంది ఇన్వెస్టర్లలో కేవలం 11శాతం మంది మాత్రమే లాభాలను పొందుతున్నట్లు ఇటీవలచేసిన పరిశోధన గణాంకాలు స్పష్టం చేశాయి. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారి సంఖ్య ఏకంగా 500 రెట్లు పెరిగినట్లు రీసెర్చ్ వెల్లడించింది. నష్టాల నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరూ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలవైపు మొగ్గుచూపాలని మాధబిబుచ్ అభ్యర్థించారు. ప్రధానంగా ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో మూడోవంతు మంది 20-30 యేళ్ల వయస్సు మధ్య వారేఉన్నారని వెల్లడైంది. ఒక వ్యాపారి అతని,ఆమె బ్రోకర్ అంతరాయాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఐఆర్ఆర్ఎని డౌన్ లోడ్ చేసుకోవడానికి లింక్‌తోఎస్ఎంఎస్‌ను పొందుతారు. రెండుగంటల లోపు ఓపెన్ పొజిషన్‌లను స్క్వేర్ -ఆఫ్ చేయగలరని బుచ్ వెల్లడించారు.




## ఎయిర్‌టెల్ నుంచి కొత్త ఐపిఒ

**ముంబై, నవంబరు 24:** దేశీయ టెలికం రంగంలో అతి పెద్ద కంపెనీల్లో ఒకటిగా ఎయిర్‌టెల్ ప్రస్తుతం కొనసాగుతోంది. జియోకు ఏ మాత్రం తగ్గకుండా తన సేవలను అందిస్తూ పోటీలో నిలిచిన ఏకైక కంపెనీగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో చాలా కాలం తర్వాత కంపెనీ నుంచి ఒక ఐపిఒ మార్కెట్లోకి రాబోతోందని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కంపెనీ సబ్సిడరీ అయిన భారతీ హెక్సాకామ్ ఐపిఒను తీసుకురావాలని ఎయిర్‌టెల్ యోచిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని ప్రకారం కంపెనీ దాదాపు రూ.20వేల కోట్ల విలువైన ఐపిఒను ఫ్లోచ్ చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, దీని కోసం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నియమించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి భారతీ హెక్సాకామ్ సంస్థను ఏప్రిల్ 20, 1995న స్థాపించడం జరిగింది. ఇందులో ఎయిర్‌టెల్ మెజారిటీ వాటాలను కలిగి ఉండగా, దాదాపు 30శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉంది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్ సర్కిల్‌లో టెలికమ్యూనికేషన్ వ్యాపారాన్ని కలిగి ఉంది. రాజస్థాన్, ఈశాన్య ప్రాంతాలలో అతిపెద్ద మొబైల్ టెలిఫోనీ సేవల ప్రొవైడర్‌గా, రాజస్థాన్‌లో ఫిక్స్‌డ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్ సేవలను కూడా అందిస్తోంది. భారతీ హెక్సాకామ్ మార్చి 2024 నాటికి అన్ని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని ప్రదేశాలను 5జి సేవలతో కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్‌టెల్ 5జి ప్లస్ 4జి కంటే 30 రెట్లు వేగవంతమైన డౌన్‌లోడ్ స్పీడ్‌ని అందిస్తోందని కంపెనీ దాని వార్షిక నివేదికలో పేర్కొంది. 5జి హ్యాండ్‌సెట్ పర్యావరణ వ్యవస్థ సరసమైన ధరల వద్ద వినియోగదారులకు మరిన్ని ఆప్షన్లతో క్రమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.




# వాణిజ్యం

## పెట్రోల్ బంకుల్లో తస్మాత్ జాగ్రత్త!

**ముంబై, నవంబరు 24:** ఇటీవల కాలంలో అందరూ కారును కలిగి ఉండేందుకు ఇష్టపడుతున్నారు. కరోనా అనంతర పరిణామాల్లో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ వినియోగించడానికి పెద్దగా ఇష్టపడడం లేదు. కుటుంబంతో కలిసి సొంత వాహనం కలిగి ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే కారును కలిగి ఉండడమే కాదు, దాని మెయింటెనెన్స్‌కు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే కారును కలిగి ఉన్న వారు ఇస్తారు కూడా. అయితే ఒక్క విషయంలో కాస్త నిర్లిప్తంగా ఉంటారు. అదెప్పుడూ అంటే కారులో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకునేటప్పుడు. ఆ సమయంలోనే ఎక్కువ మోసపోయేందుకు ఆస్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మీ కారులో పెట్రోల్, డీజిల్‌ను నింపడం చాలా సులభమైన పనిలా అనిపించవచ్చు. అయితే బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే అవకాశాలుంటాయి. ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొడుతున్నట్లు చూపిస్తూ తక్కువ లీటర్లు కొట్టి మోసం చేస్తూ ఉంటా రు. అందుకే ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల విభాగం ఓ ట్వీట్ ద్వారా తెలియచేసింది. ఆ ట్వీట్‌లో 'వినియోగదారులారా గమనించండి! పెట్రోల్, డీజిల్‌ను నింపే ముందు ఈ పాయింట్‌లను గుర్తించుకోండి. డిస్పెన్సింగ్ మెషీన్ ధృవీకరణ సర్టిఫికెట్ కనిపించాలి. మీటర్ రీడింగ్ 0.00 ఉండాలి. కస్టమర్‌లు వారు ఎంచుకుంటే డెలివరీ చేయబడిన పరిమాణాన్ని ధృవీకరించడానికి గ్యాస్ పంపు వద్ద ఐదు లీటర్ స్కేల్‌ని ఉపయోగించవచ్చు' అని పేర్కొంది. కస్టమర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా లీగర్ మెట్రాలజీ ఆఫీసర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వినియోగదారుల వ్యవహారాల శాఖ వివరించింది. పెట్రోల్ సాంద్రతలో ఏదైనా వ్యత్యాసం ఉండే, మీరు చాలా డబ్బును కోల్పోవచ్చు. సాంద్రత నేరుగా పెట్రోల్ లేదా డీజిల్ స్వచ్ఛతకు సంబంధించినది కావడం విశేషం. ఇంకా కొన్ని సార్లు ఎంబెడెడ్ చిప్ పంప్‌లోనే చొప్పించబడినందున గ్యాస్ పంపుల నిర్వాహకులు లేదా ప్రాథమిక యజమానులచే స్పష్టమైన మోసం ఉంది. మీటర్ పూర్తి మొత్తాన్ని చూపడంతో, ఈ చిప్ ప్రతిసారీ 3శాతం తక్కువ ఆయిల్‌ను అందిస్తుంది. ఈ విధంగా అంతా బాగానే ఉన్నట్లు అనిపించినా, మీరు రూ.1000 విలువైన పెట్రోల్‌ను అభ్యర్థించినప్పటికీ, మీకు రూ.970 విలువైన పెట్రోల్ మాత్రమే అందుతుంది. అందుకే వినియోగదారులు పెట్రోల్ బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని లేకుంటే మోసపోతారని నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. బోర్డులో జీరో ఇండికేషన్ చూసుకోవడం, అవసరం అయితే కారు దిగి తనిఖీ చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.




## రిజర్వ్ బ్యాంకు 9 టన్నుల బంగారం కొనుగోలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** రిజర్వు బ్యాంకు సెప్టెంబర్ త్రైమాసికంలో తొమ్మిది టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు మొత్తంగా 337 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. దీంతో ఆయా దేశాల వద్ద బంగారం నిల్వలు గత త్రైమాసికంలో భారీగా పెరిగిపోయాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం భారత్ వద్ద అధికారికంగా సెప్టెంబర్ చివరి నాటికి గోల్డ్ నిల్వలు 806.7 టన్నులకు చేరుకున్నాయి. ఈ యేడాది ఇప్పటి వరకు ఇండియా 19.3 టన్నులు కొనుగోలు చేసింది. 2017 నుంచి ఇప్పటి వరకు భారతీయ సెంట్రల్ బ్యాంకు మొత్తంగా 248.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. భారత దేశం మొత్తం విదేశీ నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటిలో కేవలం బంగారం విలువ మాత్రం 43.7 బిలియన్ డాలర్లుగా నిలిచింది. ఎంత కరెన్సీని కలిగి ఉండాలి, ఎంత మొత్తాన్ని కలిగి ఉండాలి అనే విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు అంతర్గత విధానాన్ని కలిగి ఉంటుందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ పేర్కొన్నారు. అమెరికా ట్రెజరీ దిగుబడులు, డాలర్ రేటు తగ్గినప్పుడు బంగారం వైవిధ్యభరితంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా విదేశీ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతల కారణంగా రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలను తన వ్యూహాలకు అనుగుణంగా పెంచుకుంటోందని కూడా నిపుణులు వెల్లడించారు.




## గూగుల్ పే కస్టమర్లకు అలర్ట్

**ముంబై, నవంబరు 24:** డిజిటల్ చెల్లింపులు విస్తృతంగా దేశంలో విస్తరిస్తున్నందున దీనికి సంబంధించిన మోసాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా యుపిఐ చెల్లింపులు ప్రజాధరణను పొందడం తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్ పే దేశంలోని టాప్-5 డిజిటల్ చెల్లింపు యాప్స్‌లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ప్రపంచంలో గూగుల్ చెల్లింపుల వ్యవస్థకు భారత్ అతిపెద్ద వ్యాపారాన్ని కలిగి ఉంది. ఈ క్రమంలో యూజర్ల భద్రత కోసం గూగుల్ ఉత్తమమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోసాలను నివారించే సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది. దీనికోసం పరిశ్రమలోని ఇతర కంపెనీలతో కలిసి చురుకుగా పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వినియోగదారులకు కొన్ని యాప్స్ విషయంలో హెచ్చరికలు జారీచేసింది. గూగుల్ పే యాప్ వినియోగించడానికి అన్ని స్క్రీన్ షేరింగ్ యాప్‌లను మూసివేయాలని తెలిపింది. లావాదేవీ చేసినప్పుడు స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎప్పుడూ ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. స్క్రీన్ షేర్, ఎనీడెస్క్, టీమ్‌వివేర్ వంటి స్కీన్ షేరింగ్ జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. వాస్తవానికి వీటిని ఏదైనా సమస్యను పరిష్కరించేందుకు రిమోట్ యాక్సిస్ ద్వారా ఉపయోగిస్తుంటారు. వీటి ద్వారా ఫోన్, టాబ్లెట్ లేదా కంప్యూటర్లలో దుర్వినియోగం జరగకుండా వినియోగదారులు చూసుకోవాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.